REGISTER No. M. 1118.

చందా సం॥ 1-కి రూ. 24-0-0. విడిప్రతిక 1-కి 0-1-6!

ఆంధ్రపత్రిక

ప్రతిదినము ప్రకటింపఁబడును

Post Box No. 212.

Telephone No. 2544

సంపుటము ౧౭ Vol. 17

చెన్నపట్టణము 1930-వ సం॥ జనవరినెల 13-వ తేది సోమవారము

MADRAS, MONDAY, 13th JANUARY 1930

శ్రీ శుక్లనామ సంవత్సర పుష్యమాస శుద్ధ త్రయోదశి

సంచిక ౨౩౮ No. 238

91_2

చెన్నపురి బజారు ధరలు

1930 సం॥ జనవరి నెల 13-వ తేది సోమవారము

1. ధాన్యములు

విత్తనముబస్తాలు

కురువ తెనాలిది ,, క 45 కలది రు	13 8 0	13 4 0
నెల్లూరిది ,, డిటో 43 ,,	13 8 0	14 0 0
కిల్లి ,, డిటో 46 ,,	16 0 0	17 0 0
రాగులు రా. 164 బస్తా 1-కి ,,	11 0 0	12 0 0
నువ్వులు ,, ,,	19 0 0	20 0 0

2. ధాన్యము పప్పులు

కందులు బస్తా 1-కి క 205 ,,	16 0 0	17 0 0
సెనగలు ,, డిటో ,,	17 0 0	19 0 0
పెసలు ,, డిటో ,,	14 0 0	16 0 0
మినుములు ,, డిటో ,,	17 8 0	18 0 0
ఉలవలు ,, క 195 ,,	8 4 0	8 8 0

3. నూనెవస్తువులు

నువ్వులనూనె బా 1-కి ,,	110 0 0	118 0 0
నెయ్యి మ 1-కి ,,	14 0 0	19 0 0
వేరుసెనగపప్పు బా 1-కి ,,	42 0 0	48-0-0
వేరుసెనగనూనె గానుగ బా 1-కి రు 93	మిషనునూనె 95	
ఆముదము బా 1-కి	101 0 0	104 0 0

4. చిల్లరవస్తువులు

చాయపసుపు బా 1-కి	108 0 0	110 0 0
కూరపసుపు ,,	60 0 0	65 0 0
మిరపకాయలు (గుంటూరువి) బా 1-కి	98 0 0	112 0 0
ధనియాలు ,, బా 1-కి	38 0 0	43 0 0
గుంటూరుపొగాకట్టు నీలిమందు మణుగు 1-కి రు	40	45
బెల్లము బా 1-కి రు	28 0 0	49 0 0
ఆస్కాచక్కెర బస్తా 1-కి ,,	34 0 0	34 4 0
చింతపండు బా 1-కి ,,	28 0 0	38 0 0

5. ఇనుము

పట్టాకం బా 1-కి ,	30 0 0	31 0 0
చదరం ,	28 0 0	31 0 0
రవుండు ,	23 0 0	31 0 0

6. నూలు

నెం 20 బిన్నీ సిలోంబాటి రు	7 13 0
నెం 6 ,, కటాకి ,,	4 9 0
నెం 24 ,, లాకి ,,	5 10 0
నెం 40 ... 10 ... ,,	10 6 0
నెం 20½ ... ,,	7 5 0
నెం 40 ... ,,	9 8 0
నెం 4 బెన్నీ ... ,,	4 8 0
44 ... ,,	5 4 0

7. లోహములు

వెండి 100 తులం 1-కి రు	50 0 0	రు 51-9-0
బంగారు తులం 1-కి ,,	21 13 0	22 0 0
సవరను 1-కి		18 6 9
ఇత్తడి బా 1-కి ,,	247 0 0	249-0-0
రాగి బా 1-కి ,,	328-0-0	330-0-0

8. రంగులు

అలిజరీను ... అలిజరీను ...

పీపా 1-కి గ్రేలు 200 కి రు	47 0 0
,, నీలిరంగు 1 రకం	1 10 0
,, 14 రకం	1 10 6
,, 28 రకం	1 9 0
,, 56 రకం	1 8 6
,, 1 అందరు	1 8 0
రస్సటు ... అగా (టబ్బి-రెడ్డు)	8 4 0
... 3 అ	1 0 0
... 4	1 2 0

మితవాదుల దురవస్థ

“బొంబాయి క్రానికల్” పత్రిక యిట్లు వ్రాయుచున్నది:— సర్ చమనులాలు సెతల్వాడు, సర్ ఫిరోజి సెత్నా గార్లు, తక్కినవారును అతి తేలిన మితవాదులు. కాబట్టి వీరు బ్రిటిషు ప్రభుత్వాధికారుల పలుకులకు అంతగా చలింపరు. కాని, ఇండియా మంత్రి పదవీ కార్యదర్శియగు రస్సెలు ప్రభువు అజాగ్రత్తగా నుడివిన పలుకులవల్ల వీరు కూడ కొద్దిగా చలించినట్లు కాన్పించుచున్నది. కొలదిరోజుల క్రిందటనే మద్రాసు నగరములో వీరును కూడ లేబరు ప్రభుత్వమును అధికముగా పొగడిరి. సర్ చిమనులాలు గారు “లేబరు ప్రభుత్వము క్రింద వ్యవహారములన్నియు బాగు పడుచున్నవి” అని తమ్ము సందర్శించిన యొక పత్రికా ప్రతినిధితో చెప్పిరి. కాని, యీసందర్భమున పత్రికలో ప్రకటింప బడియుండె రస్సెలు ప్రభువు అధినివేశ స్వాతంత్ర్యము వెంటనే సాధ్యపడదనియు, యింకను చాలకాలము వరకు ప్రసాదింపబడదనియు, అజాగ్రత్తగాను, దురాగ్రహముగాను, నుడివెను. కాబట్టి సర్ ఫిరోజి గారిప్పుడు ఇది మనకోరికల నన్నిటిని త్రోసిపుచ్చుచున్నది అని ఆశ్చర్యముతో బలుకుచున్నారు. మరియు ఫిరోజిగారిట్లనుచున్నారు. ఇంగ్లాండుదేశము భారతదేశమునకు అధినివేశ స్వాతంత్ర్యమును చాలకాలమువరకు నొసంగు తలంపునున్నచో మరియీ యుద్దేశమే స్థిరపడినచో రౌండుటేబిలు సమావేశమునవలన నెట్టి ప్రయోజన ముండబోదు.

కాని మితవాదుల హృదయమునందు అంతరంగముల కంటె మెచ్చికోలే యెక్కువ. కాబట్టి సర్ ఫిరోజిగారు రస్సెలు ప్రభుని ప్రకటన క్యాబినెట్టు అనుమతిలేకుండ గావింపబడెనని చెప్పుచున్నారు. మరియు యింక నిట్టి నిరాశపొందకుండుటకుగాను ఫిరోజిగారు భారతదేశము అధినివేశ స్వాతంత్ర్యమునకు తగియున్నదని తాము రౌండుటేబిలు సమావేశములో బ్రిటిషు ప్రభుత్వమును సంతృప్తిపరుపగలమన్నచో కొంత అవకాశముండగలదని నొప్పుకొనెదము అని ప్రభుత్వమువారికి [illegible] తొందరపడుచున్నారు. ఇందువల్ల ప్రభుత్వమువారు మితవాదులకు కృతజ్ఞతలు జూపెదరుగాని, భారతదేశములో అధినివేశ స్వాతంత్ర్యమునకు తగియున్నదని బ్రిటిషు ప్రభుత్వమును సంతృప్తిపరుపగలుగుటకు మితవాదులింక నెంతోకాలము వేచియుండవలెను.

రస్సెలు ప్రభుని ప్రకటన “సమయానుకూలము గాదు” అని ఫిరోజిగారనుటకు కారణమేమో మేము తెలిసికొనలేకున్నాము. రస్సెలు ప్రభువు రౌండుటేబిలు సమావేశమునకు ముందు చేసియుండవలెనని ఫిరోజిగారి యభిప్రాయమని మేము నమ్మజాలము. బ్రిటిషు అభిప్రాయముబట్టి నిజముగా రస్సెలు ప్రభుని ప్రకటన సమయానుకూలము గాదు కాని, ఆత్మగౌరవముగల భారతీయులు రౌండుటేబిలు సమావేశముయొక్క యథార్థమునంతను తెలిసికొనుట మంచిది. ఎందుకనగా, రౌండుటేబిలు సమావేశమున కట్టిమరతు లేకుండ ఆమోదించుటలో కాంగ్రెసేతర పార్టీలన్నియు మితవాదులతో చేతులు కలుపవచ్చును. రస్సెలు ప్రభుని ప్రకటన అధికార ప్రకటనలకు పరస్పర విరుద్ధముగా నున్నదని సర్ చిమనలాలు సెతల్వాడుగారు తలచుచున్నారు. కాని నిజముగా పరస్పరవిరుద్ధమేమియు లేదు. అధికార ప్రకటనలన్నియు గూడ గమ్యస్థానమును మాత్రమే సూచించెనుగాని దానిని తక్షణమేగాని లేక త్వరలోగాని, చేరు విషయమునుగూర్చి కమునమాత్రమైనను మౌనము వహించెను. కాని యిప్పుడు కాంగ్రెసువారు యథార్థమును గుర్తించి రౌండుటేబిలు సమావేశమును నిరాకరించినందుకును, మితవాదులు దాని కట్టిమరతు లేకుండ అంగీకరించినందుకును రస్సెలు ప్రభువు యథార్థమును జెప్పుట కిప్పుడు సాహసింపగలిగెను.

బ్రిటిషు ప్రభుత్వము బలవంతముమీదనే తప్ప నింకేవిధముననుకూడ అధినివేశస్వాతంత్ర్యమును గాని, లేక దానిని బోలిన యింకేవిధమగు స్వాతంత్ర్యమునుగాని, భారతదేశమున కొసగబోదు. అట్టిబలవంతము ప్రస్తుతము కాంగ్రెసునుండి మాత్రమే వచ్చుచున్నది. కాని, యీ బలవంతము సఫలమగుటకు బదులుగా, మితవాదులు, తమకు స్వాతంత్ర్య మొసగుటకు బహిరంగముగా నిరాకరించుచున్న విదేశప్రభుత్వముతో పోరాడుటకంటె తమ స్వాతంత్ర్యముకొరకే పోరాడుచున్న కాంగ్రెసుతోనే ఎక్కువగా పోరాడుచుండుట మహాశ్చర్యముగా నున్నది. సర్ ఫిరోజి సెత్నాగారు, రస్సెలు ప్రభుని ప్రకటనయందు గల స్పష్టమగు హెచ్చరికను గ్రహించి యయినను కాంగ్రెసుతో చేతులుకలుపుటకు బదులుగా, యీలోపల “కాంగ్రెసు స్వాతంత్ర్యమును వాంఛించుటకు దేశములోని వివిధ పార్టీలకు గల యుత్సాహమును చల్లార్చుచున్నదని” పాపము విచారపడుచున్నారు. మితవాదులు, నిజముగా, ఆత్మగౌరవము గల ప్రపంచజాతులవారి దృష్టికి, ఎంత హీనముగా గాన్పించుచున్నారో, మరియు భారతదేశభావి సంతతివారి దృష్టి కెంత హీనముగా గాన్పింతురో, మితవాదు లెన్నటికయినను గ్రహించెదరా?

తిరువాన్కూరు సంస్థాన సహకారసంఘ మహాసభ

జనవరి 10, 11 తేదులయందు క్విలానులో సమావేశము

(10 తేదీ శుక్రవారము సాయంత్రము)

గ్రామసంఘములయందలి కార్యదర్శులను, పంచాయతీదారులను తయారుచేయుటకై మాసంస్థానమువారు పూనుకొనవలెను. ప్రతి సహకారోద్యమ విషయములందు మంచిశిక్షణ మొసంగవలెను. అధికారోద్యోగులైనను అనధికారోద్యోగులైనను సహకారోద్యమాభిరుచి గలవారిచే ఏర్పడినట్టి శిక్షణ మొసంగవలెను. మా సహకారసంఘశాఖయందు సమర్థులైన యుద్యోగులను నియమించి వారికి శిక్షణనొసంగవలెను.

కాని, యీ సహకారోద్యమజ్ఞానమును వెదజల్లుటకు అనధికారులకు ప్రజాభిమానులే యెక్కువ సమర్థులు. ప్రభుత్వమువారు యీపనిని తామే 25 సంవత్సరములనుండి మా మద్రాసు రాజధానిలో నిర్వర్తించుచుండిరి. కాని ఫలితము శూన్యము. ఈ విషయమై కొన్నేండ్లనుండి నేను వచ్చినపుడు స్పష్టముగా నిట్లు వ్రాసితిని—సహకారసంఘముల యొక్క ఉద్దేశము లేమిటో ప్రజలకు తెలియకుండగా వైశ్యబడిసొసైటీలు అనేకములు పనిచేయుచున్నవి. ఆ సొసైటీల కార్యనిర్వాహకులకే యీ విషయములు తెలియవు. ప్రజలకు అంతకన్నను తెలియవు. కాబట్టి సహకారోద్యమ ప్రయోజనములనుగూర్చి విశేషప్రచారము జరుగవలసియున్నది. ఈపనిని నిర్వర్తించుటకు అనధికారులైన ప్రజాప్రముఖులే పూనుకొనవలయును. జిల్లా సమితులవారు యీ పనిని పూనుకొని చేయవలయును. మద్రాసు ప్రొవిన్షియలు కో-ఆపరేటివు యూనియను వారికి యిందునిమిత్తమై మద్రాసు గవర్నమెంటువారు ధనసహాయము చేయవలయును అని సలహానిచ్చిరి. కాని, మద్రాసు మంత్రివర్గమువారు యీ సలహాను పూర్తిగా ఆమోదింపలేకపోయిరి. జిల్లాలలో 5 కోట్లుగల యీ సహకారోద్యమ ప్రచారసమితులను ఉనధికారప్రముఖుల కర్తనము చేయుగల్గిరి.

కాబట్టి యీ సహకారోద్యమ విషయిక ప్రచారప్రబోధములను మీ సంస్థానములోని కేంద్రసంఘమువారు పూనుకొని చేయవలెను. ధనాభావముచే యిట్టిపని పూనుకొని చేయజాలమనియెడి జవాబు అనేక సందర్భములలో వినబడుచున్నది. కాని, యీ ప్రబోధ కార్యమునకై ధనమును వెచ్చింపవలసిన బాధ్యత కేంద్ర సంఘము వారియందు కలదు. ఎందువల్లనగా అట్టి ప్రజాప్రబోధము వల్ల కలిగెడి లాభములను కేంద్ర సంఘములవారే పొందగలరు. ప్రజలకు సహకార సంఘములయందెక్కుడు అభిమానము కల్గినతోడనే బ్యాంకులలో నిలువయున్న ధనమునకు ఋణగ్రహీతలు బయలుదేరెదరు. బ్యాంకుల వడ్డీలాభములు వృద్ధియగును. ధనము తక్కువ వడ్డీలకు బ్యాంకులలో ప్రజలు దాచుకొనగలరు. ప్రజల ఐశ్వర్యము పెంపొందును.

ఋణప్రదాయకేతర సంఘములు

మా సంస్థానములో ఋణప్రదానములకు గాక ఇతర ప్రయోజనమునకై ఏర్పడిన సంఘములు అత్యల్పముగానున్నది. నేతపనివాండ్ల కేంద్ర సహకారసంఘము విశేష ప్రోత్సాహకరముగా పనిచేయుటలేదు. బలరామపురములోని సొసైటీమాత్రము బాగా పనిచేయుచున్నది పనివాండ్ల చేతిపనుల [illegible] స్త్రీపురుషులు పనివాండ్లను [illegible] [illegible] సహకారసంఘములను ఏర్పాటుచేయుటకు మా సంస్థానములో అవకాశములు కలవు. క్విలానులో పాగవార తయారుచేయు పరిశ్రమ కలదు. ఈపనివాండ్లకు తూకమునుబట్టి కూలి నిర్ణయించుటవల్ల కూలిచెల్లింపు గిట్టుచున్నదని తెలిసినది. ఇది సహకారసంఘముల వారు పనివాండ్లకు చేయదగు [illegible] సహాయము. మా సంస్థానములో కొబ్బరినార, తేనె, ఎండుకొబ్బరి మిరియాలు వ్యాపారము ఉత్పత్తి విశేషముగా కలదు. వీని యుత్పత్తివల్ల జీవించువారలకు వేర్వేరు సహకారసంఘములను నెలకొల్పి విశేషసహాయము చేయవలసి యున్నది.

రైల్వేలు, విదేశీయ వర్తక సంఘములవారి కెక్కుడు సహాయ సౌకర్యముల నొసంగి స్వదేశ పరిశ్రమలకు దెబ్బకొట్టు చేయుదురు. కాబట్టి పరిశ్రమలను పెంపొందించుటకై యిటువంటి సంఘములు లేనియెడల దేశము నిస్సారమై ఐశ్వర్యహీనమై ఋణప్రదాయక సంఘములుకూడ అడుగంటిపోవును. కావున ఋణప్రదాయకేతర సంఘములు వృద్ధి బొందవలెను.

గ్రామ జీవితసమస్య

వ్యవసాయవిచారణ విచారణసంఘమువారు గ్రామజీవితసంస్కరణమునకొరకు సలహానిచ్చిరి:—గ్రామప్రజల ఆర్థిక విషయములను వారి సాంఘికవిషయములను అన్యోన్యాశ్రయముగా చేయుగల్గిన పద్ధతియే అవలంబింపవలెనని చెప్పిరి. ఇట్టి సాధనము సహకారసంఘమే కాగలదు.

ఇదిగాక గ్రామములలోని ప్రజలయొక్క దురభ్యాసములు తొలగించుటకై నానావిధముల తొలగించుటకై త్రాగుబోతుతనము తొలగించుటకై ఉత్సాహకర సహకారసంఘములు స్థాపింపబడవలెను. సహకారసంఘముల యందలి సర్వసమత్వభావము వ్యాపించినకొలంది అస్పృశ్యతానివారణమగును. గ్రామవాసుల విద్యాభివృద్ధి సహకారసంఘములద్వారా జరుగవలసియున్నది. వారి చేతిపనులు పెంపొందును. మితవ్యయము అలవడును. కాబట్టి గ్రామపునర్నిర్మాణము సహకారోద్యమమువల్ల జరుగవలెను.

కార్మిక సంఘములలో చేరిన జనులు 15 లక్షలును, ఫ్యాక్టరీలలో పనిచేయువారు కాని, గ్రామములలో వ్యవసాయముచే జీవించు జనులు అసంఖ్యాకులై యున్నారు. కార్మికసంఘ ప్రాధాన్యమును కొండంతగా భావించువారు గ్రామవాసులసంగతి తలపెట్టుటలేదు. మహాత్మా గాంధిగారి రాట్నము ఫ్యాక్టరీ పనివాండ్లకు అక్కరలేదు. కాని, అది నిజముగా ఉపయోగింపగలవారు గ్రామములలో కలరు. సహకారోద్యమము వల్లనే నానావిధ గ్రామవాసులు బాగుపడగలరు.

[illegible] ప్రవాసము [illegible] జరుగునని భావింపరాదు. [illegible] విద్యనేర్చిన యువకులు ఇంగ్లీషుగువుతీయని పట్టణవాసులై నిర్వ్యాపారులై యున్నారు. వీరికి గ్రామములలో వ్యవసాయ జీవనమువలన లేమగింపు కలిగినది. ఇట్టి విద్యావంతులైన యువకుల హృదయములందు గ్రామాభిమానము తిరిగి కలుగవలెను. వీరు గ్రామములలోనికిపోయి గ్రామజీవితమును మంచిదశలోనికి తీసికొనిరావలసియున్నది.

గ్రామములలోని రైతాంగము లేవలేకపోయి యున్నది. వ్యవసాయముకూడ నిరుత్సాహకరమైన దశలోనికి వారివల్ల వచ్చినది.

ప్రతి కుటుంబములోను సంపాదించువారు స్వల్పసంఖ్యాకులును నిర్వ్యాపారముగా ఇంటకూర్చుండి తినువారు అధిక సంఖ్యాకులుగాను ప్రబలియున్నారు. కాబట్టి గ్రామవాసుల జీవితము నానాటికి హీనమై కష్టభాజనమగుచున్నది. ఆస్తిపరులు కుటుంబ వాటాభాగములవల్ల భిన్నశకలములై అల్పములై అనర్థములగుచున్నవి. కనుక, నవయువకులు యీ గ్రామవాసములకు తిరిగి చేరవలయును. కాని, యీ గ్రామములలోని జీవితమునకు నూతనకళ రావలయునన్నచో, యీ విద్యాధికులగు యువకులు గ్రామములలో వ్యవసాయమును నూతనపద్ధతితో నడిపించవలెనన్నచో సహకార పరపతిపద్ధతులు విరివిగా అనులులోనికి రావలయును.

జాతీయనిర్మాణము

మనము యీ సహకారోద్యమము వల్ల శృంఖలాబద్ధమైన జాతికి స్వాతంత్ర్యమును ప్రశాంతముగా చేకూర్చుచున్నారు. నిర్దయులైన వడ్డీవ్యాపారులు మహాజనులు రైతులను నిరుపేదలను జేయుచుండిరి. కాని సహకార సంఘములవల్ల నిరుపద్రవముగా తిరుగుబాటు లేకుండా బీద రైతునకు స్వాతంత్ర్యము కలుగుచున్నది. దేశసంపద యంతయును ప్రజాసమష్టిగా సమభవింప వలయునని యెడి విధానము అనులులోనికి రావలయునన్నను సహకారోద్యమమువల్లనే అది సాధింపబడును. ధనాధికుల నిరంకుశత్వము సహకారసంఘమువల్ల తొలగును.

[illegible] ప్రభుత్వమువారివల్ల కొనసాగింపబడజాలదు. ఇది కేవలము ప్రజాహితకరమైన ప్రజాధికారయుతమైన యాంత్రము. ప్రభుత్వమును శాసనమునకేది సహకార మెట్లు సాగగలదు? ఐర్లాండులో ప్రజలు సంపూర్ణ స్వాతంత్ర్యమును సహకారోద్యమవ్యాప్తివల్లనే ప్రతిష్ఠింపగల్గిరి. కాబట్టి ప్రజాశక్తిని విజృంభింపజేయుగల దివ్యాస్త్రము యీసహకారోద్యమమే. ఇదియే జాతీయనిర్మాణ సాధనము—స్వాతంత్ర్యసంసిద్ధి సోపానము.

అన్నపూర్ణాదేవి పాఠశాల

గాంధిపేట - ఏలూరు

ఈ పై నామముతో పాఠశాల స్థాపించి, నేటివరకు విద్య, సంగీతము, కోలాటము, చిత్రలేఖనము, నూలువడుకుట, మొదలగునవి నేర్పబడుచు 70 మంది బాలికలుగలిగి ఆయా పాఠముల ననుసరించి తగు యుపాధ్యాయులతో ప్రకాశించుచుండెను. ఈ పాఠశాలాభివృద్ధివిషయమై శ్రీ అన్నపూర్ణాదేవి తల్లిగారు పుత్రి కోరుటయు నెంచుకొని, ఉపాధ్యాయుల వేతనములకొఱకును, పాఠశాలాఖర్చులకును గావలసియున్న ద్రవ్యముకొఱకు పలువిధముల కృషిచేయుచుండిరి. వీరి ద్రవ్యమంతయు దేశమాతయుకు తమ పుత్రిక విద్యాభివృద్ధికొఱకును, ధర్మముకొరకును విచ్చించియుండిరి. 1921 వ. సంII వ బెజవాడలో జరిగిన మహిళాసమావేశమున మాగంటి అన్నపూర్ణాదేవిగారు ఖద్దరు వస్త్రధారిణియై ఆంగ్లమున ధారాళముగ ప్రసంగించి, తన యాభరణములన్నియు పరమేశ్వర స్వరూపుడగు మహాత్మునికిచ్చినవట లోకవిదితమే. తదుపరి 1927 సంIIలో అన్నపూర్ణాదేవిగారి కాలము ముగిసినపిదప మహాత్ముడు తమ ప్రశంసావాక్యములందు అన్నపూర్ణాదేవికి స్థానికముగ స్మరణచిహ్నము నేర్పరుచుట విధాయకమనుట నిర్వివాదము అని నుడువుట వర్ణనాతీతము. ఇట్టివని తమ గోల్పోయినందుకు వారి బంధువర్గమునకేగాక భారతదేశమంతకును గొప్ప అరిష్టము సంభవించెననుటకు వారి దేశసేవ పరాయణతయే యుదాహరణము. ప్రస్తుతమువరకు వీరి పేరిట జనసీజనులచే పోషింపబడుచున్న విద్యాలయ మిరకుగా నుండుటచేతను ఏలూరుపట్టణమునందె పేరొకస్థలమును 4 వేలకుపైగా అప్పుచేసి లోగడ కొనియుండిరి. నేటివరకును అట్టి ఋణమునకు వడ్డీ పెరుగుచునే యుండెను. ఇప్పుడా స్థలమును విక్రయించినయెడల 6 వేలకుపైగా గొనుటకు సంసిద్ధులైయుండిరి. అయినను యీ పాఠశాలను వృద్ధిచేయుటయే వీరి మాతాపితల సంకల్పము గాన తిరిగి స్థలమును విక్రయించవలెనని ఎంతమాత్రము వారికి యుద్దేశ్యములేదు మరియును యీ మాతనస్థలమందు పాఠశాలాభవన మేర్పరచి నిలువేదబాలికలకు భోజనవసతులుకూడా యేర్పాటు చేయ సిద్ధులైయుండ అన్నపూర్ణాదేవి జననియగు పిచ్చెమ్మగారు స్వపంథుగ్రామములకు విచ్చేయుచుండిరి. 26-12-29 తేదీన మII రాII రాజశ్రీ శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామ ప్రసాద్ బహద్దరు జమీందారువారు తమ పట్టాభిషేకోత్సవ సమయమున అన్నపూర్ణాదేవిగారి పాఠశాలకు వెయ్యిన్నూట పదహార్లు విరాళమొసంగి, మిగుల అభిమానము గనుబరచిరి. కావున యీయుంచి మన కమ్మసోదరులందరును తమ తమ శక్తికొలది ద్రవ్యపూర్వకముగాగాని, ధాన్యపూర్వకముగాగాని తగు సాయముచేసిన, పాఠశాలనిమిత్తమై కొన్న మాతనస్థలమును ఋణవిముక్తికొఱకై మరల విక్రయించకుండా నిలుపునని యీ గతించిన ఆంధ్రమాతయొక్క నామము చిరస్థాయిగా నిలుచుట కవకాశము కలుగునవియు వినయపూర్వకముగా ప్రార్థించుచున్నాను.

ముళ్ళపూడి సుబ్బారావు చౌదరి.

కోహిదమాన్‌లో అశాంతి ప్రబలుట

పదిహేనుగురు చనిపోయిరి

పెషావరు, జన 9:—కోహిదమానులో ప్రభుత్వము వారి సైన్యమునకును, ఖాన్ మొహమ్మద్ (నిజాకోవాసి) యొక్క సైన్యమునకును సంఘర్షణ తటసించెను. పదిహేనుగురు చనిపోయిరి. ఇపుడు సైన్యములు జబల్ సిరాజులో విడిసియున్నవి. ఇతర సేనాసమూహములును వచ్చుటకై పరుగునపోవుచున్నవి. మజారీషరీఫ్‌కు వార్తలు నిరంతరాయముగా వెళ్లుచున్నవి. కాఫిర్‌స్తాన్ దేశస్థులు లసేతులు నిర్బంధింపబడిరి

రాజుగారి దర్బారు

ఇటీవల అమీర్ నాదిర్ షా గారొక యష్టాగోష్ఠి దర్బారును జరిపిరి. అసభకు అమాన్మదాజీ, జాజీ, మంగల్, ఖాండహార్, వజీర్, మాలికులు వచ్చిరి. జర్మనీ, రష్యా, ఫ్రాంసు దేశములనుండి ప్రతినిధులు కాబూలునకు వచ్చియున్నారు. అమానుల్లారాజాగారు మరల అఫ్ఘనిస్థానమునకు రావలయునని కొంతమంది కోరుచున్నట్లు నాకు తెలియుచున్నది" అని నాదిర్‌షాగారు మాలికుల కెరంగించిరి. అందులకు మాలికులెల్లరును చాల యాగ్రహమును వెల్లడించిరి అమానుల్లాగారు మరల నెన్నటికిని అఫ్ఘనిస్థానమునకు రాకూడదని వారు స్పష్టముగా జెలిపిరి. తన సోదరులలో నొకరిని నే రాష్ట్రమునకు ప్రతినిధిగా నెన్నుకొనకోరెదరో తెలుపుడని వారలను మరల నాదిర్షాగా రడిగిరి. దక్షిణరాష్ట్రమువారు షామొహమ్మద్ ఖాన్‌గారిని, పశ్చిమరాష్ట్రమువారు మహమ్మద్ హాషీంఖాన్‌గారిని ఎన్నుకొనిరి.

(అ. ప్రె.)

కలకత్తా రాజద్రోహపుకేసు

సత్యభూషణగుప్తా మున్నగువారిపక్షమున చటర్జీగారు వాదించుట

కలకత్తా, జనవరి 9:—నిరశన వ్రతము బూనినవారిపట్ల సానుభూతిని దెలుపుటకు 4-8-1929 తేదిని సత్యభూషణ గుప్తా మున్నగువారు ఊరేగింపులో నుపన్యసించినందులకు వారిపైని బడిన రాజద్రోహపు కేసులో ముద్దాయిల పక్షమున మృగుఘ్యంజయ భట్టర్జీగారు వాదించిరి.

దేశభక్తియు, స్వాతంత్ర్యాభిమానమును ఎన్నటికిని మహాపరాధములు కాజాలవు. అట్టివారో యీ యువకులను కారాగృహములో నుంచుట చాల యక్రమము. వీరేదో మహాపరాధమును గావించినట్లు చాల పటాటోపముతో నిరవారణను సాగించుచున్నారు. ఇది ప్రజల ద్రవ్యమును నిష్కారణముగా దుర్వ్యయమును చేయుటయే యగుచున్నది" అని చటర్జీగారు నుడివిరి. (ఫ్రీ ప్రె)

రాంగాలి బాంబుకేసు

ముద్దాయీ నేరము నొప్పుకొనుట

లాహోరు, జన 9:— కే. పీ భట్టాచార్జీ, పి. రాయ్ అనువారిపైని ప్రేలుడు వస్తువుల చట్టము 4-బి సెక్షనుక్రింద కేసుచేయబడెను. భట్టాచారి తన నేరము నొప్పుకొనుచు రాశివదివద్ద తాను బాంబును చేసితిననియు, తాను పాలీమువారిన టకు గొంపోయితిననియు వాఙ్మూలము నిచ్చెను.

"నీవు లాహోరున కేలవచ్చితి"వనగా నాతడేమియు చెప్పలేకపోయెను. రాయ్ తాను నిర్దోషిననియు, కాంగ్రెసు మహాసభకొరకు లాహోరు వచ్చితిననియు చెప్పెను. (అ. ప్రె.)

బ్రాంచి పోస్టుమాస్టర్లకు విన్నపము

మన రాజధానిలోని తపాలా నౌకరులు తమ జీతముల వృద్ధికొరకు "మద్రాసు ప్రెసిడెన్సీ పోస్టుమెన్సు యూనియన్" అను పేరుతో ఒక సంఘము నేర్పరుచుకొని పనిచేయుచుండుటయు, పూర్వముకంటె ఇటీవల కొంతవృద్ధి అగుటయు, ఇంకను వృద్ధియగు ప్రయత్నములు జరుగుచుండుటయు మీకు విశదమయ్యేయుండును. గొప్పవేతనములు బొందువారలే వేతనాభివృద్ధికై ప్రయత్నించుచుండ, మన బ్రాంచి పోస్టుమాస్టరు సోదరులు "జీతము గొర్రెతోక బెత్తెడు సేవకు గాడిదమోపు" అనుసామెతను సార్థకపరచు తమ స్వల్పవేతనములతో, తృప్తిచెంది నిద్రావస్థలోనే యుండుట శోచనీయము. మనకు లభించు స్వల్పవేతనములు కాగితములు, లక్కముద్రలు మొదలగు ఖర్చులకే చాలకుండుటయు, ఏయాండోళనయు నిర్వహించుకుండుట ఆశ్చర్యము. అడుగనిది అమ్మయైనను పెట్టదుగదా. మనమున్నిని స్థానికముగానుండి జాలికొంది వేతనాభివృద్ధికొఱకై సాయపడుటకై తగినమును ప్రయత్నించినచో, తగిన ఫలమును బడయగలమని నమ్మకము.

ది 30-10-29 తారీఖున పైయూనియను బ్రాంచిని చీరాలలో స్థాపించుటకై మద్రాసు నుండి విచ్చేసినట్టియు, మన రాజధానిలోని తపాలా ఉద్యోగస్థుల వేతనాభివృద్ధికొరకు ప్రయత్నములు సల్పుచున్నట్టి సహాయకార్యదర్శి శ్రీయుత యస్. వరదరాజులు నాయుడుగారితో సంప్రతించి మన విషయమై కూడ ప్రయత్నించవలసినదిగా కోరియున్నందులకు "మీరుకూడ పైయూనియనులో సభ్యులుగా చేరి తీర్మానములను బంపినచో ప్రయత్నించెద" మని సెలవిచ్చిరి. కావున మీరు ఇట్టి తరుణమును వృథాపరక సభ్యులుగాచేరి నెల 1 కి రు. 0-4-0 ల చందాల నొసగి మీటింగులకు హాజరగుచు మా యుద్యమమునకు తోడ్పడెదరని ప్రార్థించుచున్నాను.

తిమ్మసముద్రం. టి. వి. వీరరాఘవయ్య, బి. పి. యం.

కాంగ్రెసు శాసనసభ్యులు వెంటనే రాజీనామాల నిండు

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ కార్యదర్శి ప్రకటన

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ ప్రధాన కార్యదర్శి డా॥ సుబ్రహ్మణ్యంగారిట్లు వ్రాయుచున్నారు.

లాహోరు కాంగ్రెసువారు కాంగ్రెసు ఆదర్శమును సంపూర్ణ స్వాతంత్ర్యమని నిర్వచించి

"సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానమును సాగించుటకు మొదటి మెట్టుగాను, కాంగ్రెసు విధానము, ఆదర్శము మార్చినందుల కనుగుణ్యముగ నుండుటకుగాను రాష్ట్రకేంద్ర శాసన సభలను బహిష్కరింపవలయునని ప్రకటించుచు, ఇకపై ప్రత్యక్షముగగాని పరోక్షముగగాని ఈశాసనసభలతో సంబంధము కలిగించుకొనరాదనియు, ప్రస్తుతము శాసనసభలందు సభ్యులుగా నున్నవారు తక్షణమే రాజీనామా నిచ్చివేయవలెననియు కాంగ్రెసు వాదులను కోరుచున్నారు." అని తీర్మానించి యున్నది.

పై తీర్మానానుసారము కాంగ్రెసుయొక్క జమాన్యమున గత శాసనసభల ఎన్నికలలో పోటీచేసి శాసన సభ్యులైనవారెల్లరు, రాష్ట్రకేంద్ర శాసనసభ్యులు, స్టేటు కౌన్సిలు సభ్యులు వెంటనే రాజీనామా లిచ్చుట వారి విధ్యుక్త ధర్మమైయున్నది. ఇప్పటికే శ్రీయుతులు టంగుటూరు ప్రకాశం పంతులు, వి. వి. జోగయ్య పంతులు, సి. దొరస్వామయ్యంగారు, బి. పెరుమాళ్ల నాయుడు, వేమవరపు రామదాసు పంతులు, డా. యు. రామారావు, కాశీశ్వరరావు కరంత్, కోటిరెడ్డి, సామి వెంకటాచలం శెట్టి, మోతే నారాయణరావుగార్లు రాజీనామా లిచ్చి మిగతవారికి మార్గదర్శకులై నందులకు వారి నెంతయు నభినందించుచున్నారు

మిగిలినవారును వీరి ననుసరింతురుగాక యని కోరుచున్నాను. కొంతమంది శాసన సభ్యులు, 19 వ తేదీ జరుగనున్న తమ పార్టీ సమావేశము వాటివరకు వేచియుండి, ఆనాడు సంగతి సందర్భములు చర్చించి, రాజీనామాలిచ్చుట మంచిదని యోచించుచున్నట్లు పత్రికలవల్ల తెలియుచున్నది. ఏనాడు కాంగ్రెసు మహాసభ పైతీర్మానమును చేసినదో నాడే కౌన్సిలు కాంగ్రెసు పక్షము మంతరించినది. నాడే కాంగ్రెసు వాదులకు శాసనసభ్యత్వ మూడిపోయినది. రాజీనామాలిచ్చుట కేవలము నామమాత్ర కర్మకాండయే. కావున పార్టీ సమావేశమునకు అంతవరకు వేచియుండి మంచి చెడ్డలు చర్చించుటకును, అవసరముగాని అవకాశముగాని యెంతమాత్రము లేదనుట స్పష్టము. శ్రీ ప్రకాశం పంతులుగారు ఈ నెల 8 వ తేదీని గావించిన ప్రకటనము బట్టి, ఉభయగోదావరీ కృష్ణా జిల్లాల ఆర్థిక విచారణ సంఘము నందలి కాంగ్రెసు శాసనసభ్యులు ప్రకాశం పంతులు గారితో సంప్రతించి వారి సలహాసమ్మతులపై రిపోర్టు తయారగువరకు రాజీనామాల నివ్వకుండుటకు యోచించుచున్నట్లు తెలియుచున్నది. కాంగ్రెసు ఆజ్ఞల శిరసావహింతుమని వాగ్దత్తము లొసఁగిన, కాంగ్రెసుశాసనసభ్యు లిట్లు గావించుట, కాంగ్రెసు నుల్లంఘించుటయే గాక వోటర్లకు గావించిన ప్రతిజ్ఞలకును భంగకరములని మనవి చేయుచున్నాను. కావున ఇప్పటి కింకను రాజీనామాల నంపని శాసనసభ్యులెల్లరును వెంటనే రాజీనామాల నివ్వవలసినదని కోరుచున్నాను.

మరియు కాంగ్రెసు వాదులను శాసనసభల కెన్నుకొనిన ఆయా జిల్లాల ఎన్నికవర్గములవారు, వెంటనే తమతమ ప్రతినిధులచే రాజీనామాల పెట్టించు భారము తమపై నున్నదని గుర్తింపవలెనని హెచ్చరించుచున్నాను.

"మద్రాసు మెయిలు" పత్రికా విలేఖరితో శ్రీ ప్రకాశం పంతులుగారు నుడివినట్లు లాహోరు కాంగ్రెసువారు, ఆదర్శమును సంపూర్ణ స్వాతంత్ర్యముగా మార్చుట తాత్త్వికసిద్ధాంత రూపక మెంతమాత్రమునుకాదు. ఫిబ్రవరినెల 14 వ తేదీని కూడనున్న అ. భా. కాంగ్రెసు కార్యనిర్వాహకసభలో మహాత్ముడు శాసనోల్లంఘనమును సాధ్యమైనంత త్వరలో ప్రారంభించి ఈసంవత్సరాంతములోగా సంపూర్ణస్వాతంత్ర్యసిద్ధి బడయుటకనువగు కార్యక్రమమును ప్రవేశపెట్టనున్నాడు. అట్టి యెడ మీ త్యాగశక్తిసామర్థ్యములగూర్చి విన్నపించి ప్రజానీకపు శతంబువ గాభోలం పలు ఆవాహలకు పాత్రులైయున్న శ్రీ ప్రకాశంపంతులుగారిలాంటిధీరులకు, దేశనాయకులకు, తగు ప్రోత్సాహమును, ఒత్తిడిని కలిగించి, వారి అమూల్య త్యాగసాహసములు స్వాతంత్ర్యసిద్ధికై వినియోగింప జేయుభారమును మీమీద వేయుచున్నది. గాన మున్ముందు ఇంకను రాజీనామాల నివ్వని వారిచే వెంటనే రాజీనామాల నిప్పించుటకు సర్వవిధముల యత్నములు చేయవలసినదని ఆంధ్రమహాజనమునకు విన్నవించుకొనుచున్నాను.

బ్రం- సుబ్రహ్మణ్యం.

ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు సంఘ సాధారణసభ

ఈ నెల 21 తేదీ మధ్యాహ్నం 2 గంటలకు యీ క్రింది విషయముల నాలోచించుటకుగాను పైసంఘము కాకినాడ పురమందిరమున సమావేశమగును గాన తాము తప్పక దయచేయ ప్రార్థితులు.

కార్యక్రమము

(1) లాహోరు కాంగ్రెసు తీర్మానములు.

(2) అఖిలభారత కాంగ్రెసు సంఘములో ఖాళీలను పూర్తిచేయుట.

(3) కాంగ్రెసుసభ్యులను చేర్చుట.

(4) కాంగ్రెసుసభ్యులు సంఘమునకు యివ్వవలసిన ఆదాయభాగములను నిర్ణయించుట.

(5) శ్రీయుత బులుసు సాంబమూర్తిగారికి స్వాగతము.

(6) 26 తేదీని సంపూర్ణస్వాతంత్ర్యోత్సవములను జరుపుటయేర్పాట్లు.

(7) మండలి, తాలూకా, రాజకీయ సభలను జరుపుటయేర్పాట్లు.

(8) కార్యాలయము విషయము.

(9) వివిధశాఖల నిర్మాణము.

(10) కార్యదర్శి ప్రవేశపెట్టు యితరవిషయములు.

కాంగ్రెసుపై తిరుగుబాటు

"వసుమతి" పత్రిక యిట్లువ్రాయుచున్నది:—కాంగ్రెసు తనపై తిరుగుబాటును సహింపజాలదు. ఈ తిరుగబాటు అణచివేయబడవలెను. ఇట్లు తిరుగబడినవారు కాంగ్రెసునకు అపకీర్తిని దెచ్చిపెట్టకుండ అణచివేయబడవలెను. వారు కాంగ్రెసు ఆదేశమును శిరసావహించునట్లుగా ప్రజాభిప్రాయబలము యావత్తు వారిపై ప్రయోగింపబడవలెను. వారు తిరిగి యెన్నికలకు నిలువబడుచో, వారికి వోట్ల నొసగవలదని నియోజకవర్గముల కుత్తరువు గావించుట కాంగ్రెసుయొక్క విధియగును.

సంపూర్ణ స్వాతంత్ర్యోత్సవము

26-1-30 తేదిని దేశ మెల్లెడల జరుపవలెను.

లాహోరునందు ఈనెల 2 వ తేదిని సమావేశమైన అఖిల భారతకాంగ్రెసుకార్యనిర్వాహకవర్గమువారు ఈ క్రిందితీర్మానము గావించియున్నారు:—

సంపూర్ణ స్వాతంత్ర్య సందేశమును భారతదేశమందలి మారుమూలగ్రామములకు ప్రచారము చేయుట కనువుగా ఈ కమిటీవారు 26-1-30 తేదిని స్వాతంత్ర్యోత్సవదినముగా నేర్పాటుచేయుచున్నారు. ఆనాడు కార్యనిర్వాహకసభవారు త్వరలో ప్రచురింపబోవు ప్రకటనమును బహిరంగసభలయందు ఆయా రాష్ట్ర దేశభాషలలో చదివి సభాసదులకు వినిపించి ఆప్రకటనమునకు సమ్మతించినవారిని చేతుల నెత్తి తమ సమ్మతి నెరుకపరుప గోరవలయును.

పై తీర్మానానుసారముగ, 26-1-30 తేదీన యావద్భారత దేశమందును ఉత్సవములు గావించుటకు తగు. ఏర్పాట్లు గావింపవలసినదనియు, త్వరలో కార్యనిర్వాహకవర్గము ప్రకటనము ప్రచురింపబడుననియు, కాంగ్రెసు అధ్యక్షులగు జవహర్ లాల్ నెహ్రూగారు ప్రకటించుచున్నారు.

కావున ఆంధ్రరాష్ట్రమందలి ప్రతి పట్టణ, గ్రామ, పల్లెలందును ముందుగనే బహిరంగసభలు గావించి, కాంగ్రెసు తీర్మానముల వివరించి స్వాతంత్ర్యోత్సవమును ప్రతిచోట విరివిగా సాగ్గొని జయప్రదముగ జరుపుటకు వారిలో ఉత్సాహము పురికొల్పవలయునని ఆంధ్రమహాజనమును కోరుచున్నాను.

మరియు, ఇప్పటినుండియే కాంగ్రెసువాదులు, యావదాంధ్రరాష్ట్రమునందును, స్వాతంత్ర్యోత్సవదినమును జయప్రదముగా జరుపుటకు తగు ఏర్పాట్లు గావింపవలయుననియు కోరుచున్నాను.

ఆరేండ్లుగా సంపూర్ణస్వాతంత్ర్యాదర్శము నామోదించుచున్న ఆంధ్రరాష్ట్ర ముచితరీతిన స్వాతంత్ర్యోత్సవము నిర్వహించునట్లు చూచుట ప్రతి ఆంధ్రునకు పరమకర్తవ్యమని విన్నవించుకొనుచున్నాను.

బ్రం॥ సుబ్రహ్మణ్యం,
ఆంధ్రరాష్ట్ర సంఘప్రధానకార్యదర్శి.

అహమ్మదాబాదు జాతీయ విద్యాపీఠము

పట్టప్రదానసభలో శ్రీ గాంధిమహాత్ముని ఉపన్యాసము

అహమదాబాదు జాతీయ విద్యాపీఠము తొమ్మిదవపట్ట ప్రదానసభ గాంధిమహాత్ముని అధ్యక్షతను జరిగినది.

శాసనోల్లంఘన మెపుడు ప్రారంభింపబడవలసినదియు నే నింకను నిర్ధారణచేయకున్నను నిరంతరమును దానినిగూర్చియే యోచించుచున్నానుగాన మీ రందులకు సంసిద్ధులుగానే యుండవలెను. లాహోరు కాంగ్రెసు మహాసభలో శాసమోదింపబడిన తీర్మానము ననుసరించి మన మీవత్సరమున కొంతపనిని చేయవలసియున్నది. నేను అధినివేశస్వాతంత్ర్యమునే ఆమోదించుచుండినను, దీనికిని సంపూర్ణస్వాతంత్ర్యమునకును ప్రతిద్వంద్వము కలిగింపబడుటవలనను, ఇండియామంత్రి వేదను, సహాయమంత్రి రస్సెలు ప్రభువు, రాజప్రతినిధి ఇర్విను ప్రభువుగార్లు అధినివేశప్రతిపత్తికి తెలిపిన నిర్వచనము ప్రస్తుతము కెనడా, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా దేశము లనుభవించుచున్న అధినివేశస్వాతంత్ర్యమునకు భిన్నముగా నుండుటవలనను మనము శీఘ్రముగ బడయవలసినది సంపూర్ణస్వాతంత్ర్యమే యని నేను ప్రకటించియుంటిని. అధినివేశస్వాతంత్ర్య మనగా మనకు బుద్ధిపుట్టినపుడు బ్రిటిషువారితో గల సంబంధమును పూర్తిగా తొలగించుటకుగూడ మనము హక్కు కలిగియుండుటయే అని నేను భావించితిని. కాని అవిధమైన అధినివేశస్వాతంత్ర్యము యెన్నటికో గాని భారతదేశమునకు లభింపదని యిప్పుడు స్పష్టపరుపబడెను. దీని భావమేమి? మీకు సంకెలలబాధ తప్పదుగాని యిపుడున్న యినుపసంకెలలను తీసివేసి స్వర్ణిత కాంచన శృంఖలలను మీ రక్తములకు తొడిగెదము" అనుటయే గాని మరేమియును లేదు. ఇనుపసంకెలలో క్షేమమని నేను తలచెదను. ఏలనగా వారి కాఠిన్యము మనయందు స్వేచ్ఛాభిలాషను ప్రకోపింపజేయుచుండును. అహింసాసత్యములకు భంగముకలుగకుండ సంపూర్ణస్వాతంత్ర్యమును బడయుటకు చాలకాలము పట్టవలసియుండినను గూడ నేను వేచియుండుటకు తగినంతసాహసము నాకు కలదు. కాని, అహింసాసత్యములకు తప్పకుండ మనము శీఘ్రముగనే సంపూర్ణస్వాతంత్ర్యము ను బడయగలిగినచో దాని నతిశీఘ్రముగా బడయవలెననియే నేను కోరెదను. మీరు రక్తపాతమును సహించెదరా? లేక శాంతిసత్యములకు సహించెదరా? అని నన్నడిగినచో శాంతిసత్యముకంటె రక్తపాతమునే సహించెదనని నేను తెలిపెదనుగాని మనదేశమున కలిగిన గత తొమ్మిదివత్సరముల అనుభవమునుబట్టి యితరదేశము లేరీతిగా స్వాతంత్ర్యమును బడసియుండినను మన దేశము అహింసా సత్యములవలననే స్వాతంత్ర్యమును బడయగలదని నేను నమ్ముచున్నాను. కావున మీరు అహింసాసత్యనియమములను పాటించుటకు చేసిన ప్రమాణము నుల్లంఘింపకుండనే దేశసేవకు సంసిద్ధులు కావలెను. వార్తాపత్రికలలో ప్రకటింపబడురీతిగా పాలకులు నన్నును, యితరనాయకులను అరెస్టు చేయుటయును అందువలన దేశమునందు స్వాతంత్ర్యాగ్ని ప్రజ్వరిల్లుటయునుగూడ తటస్థించునెడల మీరు వెనుదిరుగకుండ నా స్వాతంత్ర్య మహానలమునందు దుముక గోరెదను. ఈ విద్యాపీఠముయొక్క ఆశయములను మీరు సరిగా నెరవేర్చిననే యిందు కొరకు వ్యయపరుపబడుచున్న ధనము సార్థకమగును. మీరు పవిత్రులును సత్యనిరతులునునై అధికోత్సాహముతో నిర్మాణవిధానమును కొనసాగింపవలెను. పాలకులు మరల కఠినవిధానము నవలంబించుటవలన దేశీయులలో కొంతమంది ఉద్రేకమువలన వివేకమును గోల్పోయి దౌర్జన్యమునకు గడంగునెడల ప్రజామధ్యమున మరల శాంతిని నెలకొల్పుటకు సర్వశక్తులను వినియోగించుటలో అవసరమైనచో ఆత్మార్పణము చేయుటకు కూడ సిద్ధపడవలసిన బాధ్యత మీయందే కలదు. ఈ విద్యాపీఠము విద్యార్థులవలన చాల ఘనకార్యములు జరుగగలవని నే నాశించుచున్నాను. ఈ విషయమున నెట్టి సంశయమును గూడ నుండగూడదు. భారతదేశ స్వాతంత్ర్య సమరమున మీరు చేసిన ఘనసేవ భావి చరిత్రకారుల స్వర్ణాక్షరములతో చిత్రింప దగినదిగా నుండవలెను. స్వరాజ్య సంపాదనమునకు అహింసా సత్యములతో కూడిన దొక్కటే సాధనమను దివ్యమంత్రమును మీరే ప్రజల కుపదేశింప వర్తులు. స్వరాజ్యసమరము చాల చేరువ యగుచున్నది గాన నందు పాల్గొనుటకు తగిన బల ధైర్యాదులను సర్వేశ్వరుడు మీ కొసంగుగాక!" అని మహాత్ముడు నుడివెను.

ఈనెల 11 వ తేది శనివారము నాడు ఉదయమున విద్యాపీఠమునందే యీ మహాసభ జరిగినది. చాలమంది స్త్రీలును పురుషులును గూడ వచ్చిరి. ఈ విద్యాపీఠమునకు భూరితర విరాళము నొసగిన రంగూను నగరవాస్తవ్యులగు డాక్టరు పరంజీవన దాసు మెహతాగారుగూడ సభకు వచ్చిరి. వారికి అస్వస్థతగా నుండుటచే వారిని కుర్చీలో కూర్చుండబెట్టి సభకు తీసికొని వచ్చిరి.

వార్షిక నివేదిక

మొదట ప్రార్థనజరిగినది. పిమ్మట రిజిస్ట్రారు నివేదికను చదివెను. "గతవత్సరాంతమున కళాశాలలో 86 మంది విద్యార్థులును ఉన్నతపాఠశాలలో 68 మందియు నుండిరి. పఠనీయగ్రంథములలో కొన్ని మార్పులు జరుపబడెను. గ్రామముల ఆర్థికస్థితిని తెలిసికొనుటకు విద్యార్థులలో కొందరిని గ్రామములకు పంపిరి. గ్రంథాలయమున 21000 గ్రంథము లున్నవి. వీనిలో 3100 అముద్రితములు. సాలుకు వ్యయము 68000. సాలుకు జీతములు మున్నగువానివలన ఆదాయము 900. సర్దారు వల్లభాయి పటేలు, ఆచార్య కేల్కరుగార్లు విజ్ఞప్తిని ప్రకటించినపిమ్మట చందాలు మున్నగువానివలన 20000 రూపాయిలు లభించినవి. ఇప్పటికి ఈ విద్యాపీఠమున 389 మంది పట్టముల ను బడసిరి. వారిలో 12 గురికి యీసంవత్సరము పట్టములీయబడును. వగిర్దాసు అమనాలకుర్తెగారు లక్షరూపాయలొసంగినందున గ్రామములలో పనిచేయగోరువారిని తరిబీతు చేయుటకొక పాఠశాల యేర్పరుపబడెను. కనీసము 5 సంవత్సరములకు తక్కువ లేకుండ సేవచేయుటకు సమ్మతించి వాగ్దానముచేసిన 10 మంది విద్యార్థులిప్పుడు చేర్పుకొనబడిరి. వారిచట 1-2 సంవత్సరములు నేర్చుకొనినపిమ్మట వారి నెచటికి పంపించిన నచటికి వెళ్లుటకు వారొప్పుకొనిరి. వీరికందరికిని స్కాలరుషిప్పు లియ్యబడెను. ఆ మొత్తము వారి వ్యయములకు సరిపోవును. నేతచేయుట, మాలుపరుకుట, వడ్రము, భారతఆర్థికములు, భూగోళము, పూర్ణరగణితము, గ్రామపారిశుధ్యము మైజను ప్రథమచికిత్స ప్రారంభవైద్యము మున్నగువానినిగూడ వారికి నేర్పుచున్నారు. సర్దారు వల్లభాయి పటేలుగారి అధ్యక్షతక్రింద నేర్పడిన యొకసంఘమువారిసహాయముతో నీవిద్యార్థులు ప్రస్తుతము మాతారుతాలూకాలో ఆర్థికవిచారణ సలుపుచున్నారు. వీరు విద్యాభ్యాసము చేయుచునే ధనార్జనచేయుటకు తగినయొకవిధానముగూడ నిపుడు సిద్ధపరుపబడెను. అయిదుగురు విద్యార్థులిప్పు డీటులనే చేయుచున్నారు." అని రిజిస్ట్రారు నుడివెను.

పిమ్మట మహాత్ముడు విద్యార్థులకు పట్టముల నొసగెను.

పండిత నగేంద్రసేనుగారు

కాశీ విద్యాపీఠమునకు చేరిన పండిత నగేంద్ర సేనుగారు పిమ్మట నుపన్యసించిరి. "స్వాతంత్ర్యముకొరకు పరితపించుచున్న భారత దేశము వంటి దేశములలో జాతీయ విద్య అత్యావశ్యకము. ఈ విద్య నభ్యసించుటవలన దేశసేవ చేయగలశక్తి కలుగును. మీరు మీ కాలమునంతను దేశసేవకే వినియోగింపవలెను." అని సేనుగారు నుడివిరి.

పిమ్మట పైన వివరింపబడిన రీతిని మహాత్ము డుపన్యసించెను. (ఆ. ప్రె.)

భారతదేశ వైమానికుడగు మనమోహన సింగుగారి విమానమును నదుపువానిచేయి విరిగినది. మనమోహన సింగు గారు ప్యారిసుకు బయలుదేరిరి.

జాబులు

బందరు హిందూకాలేజి అందు హైస్కూలు పూర్వవిద్యార్థిసంఘము

ఈ సంఘమువారి పూర్వ బందరు హిందూకాలేజి అందు హైస్కూలు జయంత్యుత్సవము 18-1-30 వ తేదిన జరుపబడును. మ. రా. శ్రీ ... కృష్ణమూర్తిపంతులుగారు బి. ఏ., బి. యల్. అడ్వొకేటు, అగ్రాసనాధిపతిగా నుండుటకు అంగీకరించిరి. పూర్వవిద్యార్థు లందరు దయచేయగలందులకు కోరుచున్నాము.

వై. శ్రీరాములు,
కార్యదర్శి.

తెనాలి కొవ్వూరు తాలూకాల గ్రామపంచాయతీల సమావేశము

పయి రెండు తాలూకాల గ్రామ పంచాయతీల ప్రథమ సమావేశము 19-1-30 తేది మధ్యాహ్నము తెనాలి గ్రామములో బోర్డుబాలికా పాఠశాలయందు శ్రీ కాజేపల్లిగూడెము తాలూకాబోర్డు ప్రెసిడెంటు ... గారి అధిపత్యమున జరుగును. ఏతత్సమావేశమునకు పంచాయతీదారులు అభిమానులు వచ్చి సమావేశమును దిగ్విజయముగా జరుపగోరుచున్నాము.

కొవ్వూరిపాడు, 10-1-30. చెంగల్వ ఉమామహేశ్వరరావు, పంచాయతీ ప్రెసిడెంటు.

ఆంధ్రదేశ రైల్వే ప్రయాణీకుల సంఘము

వివాహకట్నము

కాకినాడ వాస్తవ్యులైన వారణాసి పల్లయ్యగారు సంఘము చేయుచున్న సేవకు సంతోషించుచున్నానని తెలుపుచూ శ్రీ బంగారు సత్యనారాయణగారి కుమారుని వివాహకాలమున దయచేసిన పదిహేను రూప్యములు మనియార్డరుద్వారా పంపినారు. సంఘము దక్షిణమును జూచి విరాళమిచ్చిన శ్రీ బంగారు సత్యనారాయణగారికిని శ్రీపల్లయ్యగారికిని ఈసంఘమువారి కెంతయు కృతజ్ఞులు.

సూర్యదేవర సంజీవరాయణం,
బెజవాడ. కార్యదర్శి.

జ్ఞానోదయం

ఈ మధ్యను బ్రహ్మశ్రీ బ్రహ్మానంద బాలయోగిగారును, వారి శిష్యులు మౌనస్వామి ప్రభృతులును, గుంటూరు జిల్లా తెనాలితాలూకా కనపర్రుగ్రామములో స్థాపింపనున్న "కైవల్యాశ్రమ" నిమిత్తమై కాకినాడ, పర్లాపురం, రాజోలు, తెనాలి తాలూకాలలో అనేకోపన్యాసములు జరుపుచుండిరి. సదరు ఉపన్యాసములలో కొన్నిటియందు నేనును, నా స్నేహితులు కొందరును పాల్గొనుభాగ్యము లభించినది. జాతి, మత భేదములు లేక ఎల్లరకు యోగ, వేద, జ్ఞానములు బోధించు యీ "కైవల్యాశ్రమ" మును స్థాపింపబూనిన శ్రీ బాలయోగిగారికి మేమెంతయు కృతజ్ఞులము. ఈ యున్నతోద్యమమందు సోదరులెల్లరు పాల్గొని వీరికి తగు ప్రోత్సాహమొసంగి విరివిగా నుపన్యాసములు జరిపింపుకొనుచు ఈ ఇహపర సాధనోద్యమమును కొనసాగించుకొనెదరుగాక.

మున్న సుబ్బారావు, కాకినాడ.

ఆంధ్ర విశ్వవిద్యాలయము

ఇంటరుమీడియేటు పరీక్ష

ఆంధ్ర విశ్వవిద్యాలయము వారు 1931 సం॥ ఇంటరుమీడియేటు పరీక్ష రెండవభాగమునకు పఠనీయ గ్రంథముగా "ప్రమదావనము" పెట్టినటుల గెజెట్టులో ప్రచురించియున్నారు. కాని దానిని విశ్వవిద్యాలయ క్యాలెండరులో పఠనీయగ్రంథముగా వేయలేదు. అందుచే రాజమండ్రికాలేజీలలో దానిని చెప్పుట మానివేసినారు. కాని గుంటూరు, కాకినాడ మొ॥ కాలేజీలలో చెప్పుచున్నారు. కావున ఆగ్రంథము పఠనీయ గ్రంథముగా నున్నదో లేదో తెలుపవలసినదని విశ్వవిద్యాలయాధికారులను కోరుచున్నాము.

రాజమండ్రి. గుండపునేడి జానకిరామయ్య,
రాజమండ్రి.

శ్రీబోర్డు హిందూబాలికా పాఠశాల-ఏడిద

ఏడిద, జనవరి 6:— తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకాలోని ముఖ్యగ్రామములలో ఏడిద గ్రామము ద్వితీయస్థానము నాక్రమించుచున్నది. ఈసుప్రసిద్ధ గ్రామములో బాలబాలికలకు, రెండు ప్రత్యేక బడులున్నవి. ప్రస్తుతవిషయమునకు సంబంధించిన బాలికాపాఠశాలా ప్రధానోపాధ్యాయులు, ఈపాఠశాల యొక్క వార్షికోత్సవము ఈనెల 4 వ తేదీ సాయంత్రము 4 గంటలకు జరుపబడెను. మ. రా. రా. శ్రీ నృసింహదేవర సత్యనారాయణ, ఆలమూరు కో ఆపరేటివ్ యూనియను ప్రెసిడెంటు రామచంద్రపురం తాలూకాబోర్డు మెంబరుగారు అగ్రాసనాధిపత్యము వహించిరి. ఈయన కార్యాంతరముచే, కొలంబోకు ఏగవలసియుండుటచేత వ్యవధి ఆవాడు లేకుండినను, స్త్రీవిద్యయందుండెడి అభిమానముచేతను, గాంధిమహాత్ముని యందుండెడి అధికభక్తిచేతను ఈ పదవికి అంగీకరించిరి. పురమునందలి ప్రముఖోద్యోగులు ల్యాండు లార్డులు, బ్యాంకర్లును, శ్రీ యేడిద వెంకటరావుగారు, ఈ. సత్యనారాయణగారు, వాద్రేవు వెంకటరావుగారు, పెండ్యాల వెంకటరావుగారు, ఈ సూర్యనారాయణగారు, ముసునూరి సాంబమూర్తిగారు మొదలగు పలువురు విద్యాధికులును సభ నలంకరించిరి. బాలికల దైవప్రార్థనతో సభ ప్రారంభమాయెను. ఈ పాఠశాల బాలికలచే "కుచేల" అను నాటకము కర్ణనేత్రానందముగా ప్రదర్శింపబడెను. కుచేలపాత్రము పెండ్యాల జానకీబాయి అను పంద్రెండేండ్ల వయసుగల బాలిక ధరించి నిజ మృదుమధురస్వరమును మేళవించి జనానందముగ పాడినది. మైనూరు వరహాలమ్మ అను పదేండ్లబాల శ్రీకృష్ణపాత్రధరించి, సభ్యులను తన సుమధురకోకిలస్వరముచే ఆనందతరంగడోలికల దేలించినది. నారదుడు, వామాక్షి, మొదలగు తదితర పాత్రములును సమర్థులగు బాలికామణులచేతనే ధరింపఁబడినవి.

సభాధ్యక్షులైన శ్రీ సత్యనారాయణగారిచే శ్రీగాంధి మహాత్ముని పటము ఈపాఠశాల భవనమునందు స్థాపింపబడెను. అధ్యక్షులు, కుచేల పాత్రధారిణియైన జానకీబాయికి ప్రథమ బహుమానమును, కృష్ణపాత్రధారి వరహాలమ్మకు ద్వితీయబహుమానమును హృదయపూర్వకముగా నొసంగిరి.

అనంతరము, విద్యావిశారదులు శ్రీ పాణంగిపల్లి వీరభద్రరావుగారు స్త్రీవిద్య దాని ఆవశ్యకత-పూర్వపు విద్యావతుల ఔన్నత్యస్థితి-దానికారణములగూర్చి విపులముగానుపన్యసించిరి. ప్రధానోపాధ్యాయులు శ్రీదంటి అనంతగారు కూడ ఈవిషయమునుగూర్చియే గంభీరోపన్యాస మిచ్చిరి.

పాఠశాలలో విద్యబడయు సుమారు 200 బాలికలకును అద్దములు పెద్దసైజు రవివర్మ పటములు, లెస్సు, పెట్టెలు ఉత్తమ గ్రంథరాజములు మొదలైనవి కానుకగానొసంగబడెను. సభాధ్యక్షుల యొక్కయు శ్రీ ఆలపాటి నారాయణమూర్తిగారి యొక్కయు ఉపన్యాసములతోడను జయజయధ్వానములతోడను పురజనుల ఆహ్లాదముతోడను ముగిసెను.

(పురవాసి)

శ్రీశైలయాత్ర

పెద్దచెరువు సత్రము

శ్రీశైల మాంధ్రదేశమునందు పురాతనమైన సుప్రసిద్ధ క్షేత్రము. శ్రీశైలయాత్రను జేయుటకు ప్రజలు అరణ్యముల మధ్యను ప్రయాణము చేయవలసిన విధము యాత్రను చేసిన వారలకు విదితము. అరణ్యమధ్యమునందు యాత్రికులు అన్నము నీరు లేకను చాల శ్రమపడుచుందురు. అట్టి శ్రమను కొంతవరకును నివారించుటకు శ్రీశైలమునకు దక్షిణద్వారమార్గమునందున్న పెద్దచెరువు దగ్గరను బ్రహ్మశ్రీ గాడేపల్లి అప్పయ్యశాస్త్రి గారును వారితోబుట్టువు సీతమ్మగారును అన్నసత్రము పెట్టి యాత్రికులకు సకలోపచారములను చేయుచున్నారు. పదిమైళ్లు నడచి 12 గంటలకు యాత్రికులు పెద్దచెరువు చేరునప్పటికి అలసి పోవుదురు. వారికి పట్టెడన్నమును చెంబెడు నీళ్లను ఇచ్చెడి వారు నిజముగను పుణ్యాత్ములు. ఆకలిచే మలమలమాడుచు వచ్చినవారు శ్రీమంతులైనను అరణ్యమధ్యమునను చేయగల దేదియును గనపడదు. అట్టిస్థితిలోను అన్నదానము చేయువారి సత్క్రియన్నములకు ధర్మపరాయణులైన పుణ్యాత్ములు యథాశక్తిని సహాయముచేసి అన్నదానపుణ్యమును గట్టుకొనుట పరమార్థము. సహాయము చేయదలచిన ధర్మాత్ములు క్రిందిచిరునామాకు వారి సహాయమును పంపుటకు వేడుచున్నాము.

గాడేపల్లి - అప్పయ్యశాస్త్రి,
ఆత్మకూరుపోస్టు, కర్నూలుజిల్లా.

ధర్మవరం జామియా జుమ్మామశీదుల పునరుద్ధారణ మహమ్మదీయమహాజన సభాసమావేశము

అనంతపురంజిల్లా

ఈ యూరిలో సుమారు 3000 వేల జనులు మహమ్మదీయులు గలరు. అనేకులు ప్రతిదినం క్రమముగా నమాజుచేయుచున్నారు సుమారు 150 సంవత్సరముల్ క్రిందట కట్టబడిన మశీదువుండెను. ఇయ్యది తింకా శిథిలమైనదముగా యుండెను దీనిని విశాలము గావించుటకు మహమ్మదీయసభవారనేకసారులు ప్రయత్నించిరి గాని గొప్పగా వ్యయమగుటచే తమశక్తిచే భరించను వీలులేక భిన్నులుండిరి

ఇంతలో అల్లాకటాక్షమువల్ల ధర్మవరం తాలూకుబోర్డునకు జనాబ్ హాజీ మొమిన్ పకోర్ధీన్ సాహెబు బహద్దూరుగారు అధ్యక్షులుగా యెన్నుకొనబడినందున ధర్మవరం మకాముచేసి నమాజుకొరకు విచ్చేసి శిథిలమైయుండిన మశీదును దిలకించి యెంతవ్యయమైనను తామేభరించి పునరుద్ధారణగావించెదమని వాగ్దానముచేయుటయేగాక వెంటనే తన గృహకృత్యము లనేకములున్నను విడిచి ధర్మవరమునందే కాపురంనిలచి మశీదు పీకించి కట్టడము ప్రారంభించిరి 8 మాసములలో సుమారు 8000 వేల రూప్యములు వ్యయముకాబడి మశీదు తయారుచేయించినారు నిండా ఆమోఘముగను సౌకర్యముగను యున్నది

నిన్నటిదినం అనగా 10-1-30 తేదీన నూతన మశీదునందు ప్రవేశము గావింపబడెను. మహమ్మదీయ మహాజనసభవారు సమావేశమైరి. భగవంతుని ప్రార్థనకు శుక్రవారనమాజు నమాజు కాబడినది. తరుపరి యీ గొప్పమైన యిట్టి భగవంతుని కార్యమును తాము శుద్ధమనిలచి కష్టమున కోర్చి కట్టడమును కట్టించి యిచ్చిన జనాబ్ హాజీ మొమిన్ పకోర్ధీన్ సాహెబు బహద్దూరుగారికి పుష్పమాలాంకృతులను గావించి (షరై) అను బిరుదును యొసంగబడెను. మరియు ఈ మహాపురుషుడు ప్రథమమునుండియు నిరాడంబరముగానుండి సత్కార్యములన్నియు చేయుచున్నందులకును వీరికిని యండగాయుండి తగు ప్రోత్సాహమొసంగుచుండు కుమారరత్నద్వయం జనాబ్ వైసు ప్రసిడెంటు మొమిన్ పీరుసాహెబు అబ్దుల్ ఖాదరుసాహెబు బహద్దూరుగార్లకును చిరకాలాయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధియు సాధుజనసేవయొనర్చుచుండునట్లును భగవంతుడు యొసంగుగాక యని మహాజనసభవారేకగ్రీవముగా మరల అల్లాను ప్రార్థించిరి.

ఇంకను మశీదుపైము నారాలు ముందుభాగం వరండా వృజా కట్టడములు కావలసియున్నవి. వీటినికూడా జనాబ్ హాజీ మొమిన్ పకోర్ధీన్ సాహెబు బహద్దూరుగారే పూర్తిచేయింతురుగాకయని నమ్మి కోరడమైనది.

మహమ్మదీయ మహాసంఘము.

మదరాసు కార్మిక సంఘ సభలో శ్రీమతి శివరావు, డా॥ అనిబిసెంటు, బి. శివరావు గారు ఉపన్యసించుట. (ఎ. ఎస్. పి.)

మదరాసు వ్యవసాయాభివృద్ధి సహకారసంఘము

అధ్యక్షత వహించిన ... శాస్త్రిగారు మధ్య కూర్చొనియున్నారు. మంత్రి సేతురత్నం అయ్యరుగారు, ఆర్. జి. గ్రీవు, కృష్ణ, ... రామమూర్తిగారు మున్నగువారు ఇందు గలరు. (ప్రె. ఫో. స.)

మహారా రా॥శ్రీ నూతక్కి రామశేషయ్య చౌదరి, బి.ఎ. బి.ఎల్. గారు (తాలూకాబోర్డు ప్రెసిడెంటు) లోకలుబోర్డులు మ్యునిసిపాలిటీల తరఫున ఆంధ్రవిశ్వవిద్యాలయమునకు సెనేటు మెంబరుగ ఎన్నుకోబడినందుకుగాను వారిగౌరవార్థము బెజవాడ తాలూకాబోర్డు వైస్‌ప్రెసిడెంటు మహారా రా॥శ్రీ ... సూర్యనారాయణరావుగారు గావించిన అల్పాహారవిందు సందర్భమున బెజవాడలో తీయబడిన ఛాయాపటము. (ఫోటో పి. యస్. మూర్తి)

శ్రీ రాజమహేంద్రవర స్త్రీ సమాజము

1929 సం॥ కార్యనివేదిక

స్త్రీల సర్వతోముఖాభివృద్ధికొరకును, కుట్లు, అల్లికలు, పూలఅల్లిక మొదలగు పరిశ్రమలు నేర్పుటకును, ఈ సమాజము స్త్రీలయుపయోగార్థము 1918 సం॥ నెలకొల్పబడినది. ... స్త్రీలు ప్రతిదినము సమావేశమగుచుందురు.

ఇప్పుడు మిషన్ కుట్లు, లేసులల్లుట ఎంబ్రాయిడరీ పని, రాట్నముపై నూలువడకుట మొదలగు పరిశ్రమలును, హిందీ ఇంగ్లీషు భాషలు సమర్థులగు పండితులచే నేర్పించుచుండుట జరుగుచున్నది. ప్రతి సోమవారమును ... ధర్మసభలును, దివ్యజ్ఞానసమాజము వారి సభలును జరుగును. ప్రతి శుక్రవారము ప్రార్థనయు సంగీతకాలక్షేపమును జరుగును. గత సంవత్సరము ... ఆరోగ్యవారోత్సవ సందర్భమున మా సమాజమున సభలును, ప్రదర్శనములును జయప్రదముగ జరిగినవి. నాటకములందలి ... భాగము ... ప్రదర్శించి ... ఉత్సాహమును చూపిరి. ... సంబంధమున మా సమాజాధ్యక్షురాలగు ... గారును, ఉపాధ్యక్షురాలగు ... కామేశ్వరమ్మగారును చేసిన పని ఎంతయు శ్లాఘనీయము.

శ్రీమతి ... గారు సమాజమందు ఉపన్యసించి ... స్థాపించిరి. 16 సభ్యురాండ్రుగ చేరిరి. గత సం॥ సమాజముతరపున ... పరీక్షలకు కొందరు బాలికలు పంపబడిరి. వారిలో ... ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణురాలైనది. ఈ సం॥ హిందీపరీక్షలకు కొంతమందిని పంప దలచియున్నాము.

సమాజమునందు ప్రస్తుతము 80 మంది సభ్యురాండ్రుకలరు. శ్రీమతి ... గారు అధ్యక్షురాలుగను, శ్రీమతి కామేశ్వరమ్మగారు ఉపాధ్యక్షురాలుగను, శ్రీమతి ... గారు కార్యదర్శినిగను, శ్రీమతి లక్ష్మీనరసమ్మగారు కోశాధ్యక్షురాలుగను ఎన్నుకొనబడిరి. సమాజమునకు, కాంగ్రెసు, గృహలక్ష్మి, తెలుగు, స్త్రీధర్మ, దివ్యజ్ఞానదీపిక, శాంతి, భారతి, మొదలగు పత్రికలు ఉచితముగ వచ్చుచున్నవి. తూర్పుగోదావరిజిల్లాబోర్డు వారు 300 రూపాయలను, రాజమండ్రి పురపాలక సంఘమువారు 100 రూపాయలను ప్రతి సం॥ము ఇచ్చి సహాయము చేయుటకు వాగ్దానముచేసి, ఈ సం॥మునకు సమర్థముగా ఇచ్చి ప్రోత్సాహము నొసంగిరి. ఈ విషయమున మా కెంతయు తోడ్పడిన శ్రీ రావుబహదూర్ ... గోవిందరావు నాయుడుగారికి మేము కృతజ్ఞులమై యున్నాము.

మరియు, సమాజ ప్రారంభమునుండి వారి తెలుగుపత్రికను పంపించుచు సమాజసంబంధమైన ప్రకటనల ... ఉచితముగా ... వేయించియున్నారు. మా సమాజమునకు సహాయము చేయుచున్న శ్రీయుత ... అప్పారావు నాయుడుగారికిని, పైన పేర్కొనబడిన పత్రికలను యుచితముగ పంపించుచున్న పత్రికాధిపతులకును మా సమాజముతరపున కృతజ్ఞతాపూర్వక వందనము లర్పించుచున్నాము. మన పట్టణమున ... శ్రీయుత శ్రీ రాజగోపాలాచార్యులుగారు వారి ... చిహ్నముగా ఈ సమాజమునకు ... కుర్చీలు ... నొసంగినందులకు వారికికూడ మేమెంతయు కృతజ్ఞులము.

ఇంతవరకు ఈ సమాజము ... అద్దె ... ఇంటిలోనున్నది. స్త్రీలు అధికముగా వచ్చినప్పుడు చోటుచాలుటలేదు. ఇంకను కొన్ని శాఖలను నెలకొల్పవలెనన్న స్థలము చాలకయున్నది. ... సొంత భవనము కట్టవలెనని ఆలోచించుచున్నాము. ... పెద్ద ప్రదేశముండవలెను. ... సమాజముతరపున ... ఒక విశాల భవనము కట్టవలెనని ప్రయత్నించుచున్నాము. కావున ... పౌరులును ... యున్నతము ... ప్రోత్సహింప ప్రార్థితులు. పత్రికాధిపతులు గ్రంథకర్తలును తమతమ పత్రికలను, గ్రంథములను పంపి సహాయము చేయవేడుచున్నాము.

... బెజ... రాయ బి. ఏ. బి. యల్. గారి ... వారి ... స్త్రీ ... సాదిని గా పనిచేయుచున్నారు. ... చేయబడి ... కాలమునుసట్లు హిందూబాలికలందు ... గొప్ప గొప్ప స్త్రీ ... మనల్ల ... పద్ధతి ...

...టసుబ్బమ్మ,
కార్యదర్శిని, శ్రీ ... మహేంద్రవరము.

వృత్తాంతలేఖలు

చిత్తూరు దత్తమండలము

అసెంబ్లి సభ్యత్వము

శ్రీ టి. యన్. రామకృష్ణారెడ్డిగారు అభ్యర్థులుగా నుందురు

(స్వకీయవిలేఖరి)

తిరుపతి, జనవరి 10 — చిత్తూరు దత్తమండలము నుండి శ్రీమాన్ సి. దొరైస్వామయ్యంగారు బి. ఏ. బి. యల్. (చిత్తూరు) వారు లాహోరునందు కాంగ్రెస్ తీర్మానము ననుసరించి తమ సభ్యత్వమును వదలుకొనినందున ఏర్పడిన ఖాళీ స్థానమునకు మదనపల్లె తాలూకాలోని అభ్యర్థులు శ్రీయుతులు టి. యన్. రామకృష్ణారెడ్డి బి. ఏ. బి. ఎల్. గారు అభ్యర్థులుగా నుందురని యూహగా తెలియుచున్నది.

కైకలూరు తాలూకా

(స్వకీయవిలేఖరి)

ఇరిగేషను కాల్వలు

ఇరిగేషను కాల్వలు 1-3-30 తేదిని మూయబడి 15-5-30 తేదిని తెరువబడునని తెలియుచున్నది.

రెవిన్యూ మెంబరు రాక

మదరాసు గవర్నమెంటు రెవిన్యూ మెంబరుగారగు [illegible] వారు [illegible] నెలలో ఈ తాలూకాకు విచ్చేయుదురని తెలియుచున్నది.

ఈడేపల్లి పంచాయతి

ఈ పంచాయతీ మెంబర్ల ఎన్నికలు 11-1-30 తేదిని [illegible] గ్రామములో గల 21-1-30 తేదిని ఈడేపల్లి గ్రామములోనే జరిపెదరని తెలియుచున్నది. మొదట నీ పంచాయతీకొరకు 13-5-29 తేది ఎన్నికలు రద్దుచేయబడినవియు, మరల ఎన్నికలు చేయబడవనియు 18-5-29 తేది ఎన్నికలయందు [illegible] వారి [illegible] దాఖలు [illegible] పంచాయతీ ప్రెసిడెంటుగా [illegible] రావుగారు [illegible] మెంబరుగాను [illegible] తెలియుచున్నది.

కొకనాడ

(స్వకీయవిలేఖరి)

[illegible] గారికి సన్మానములు

కాకినాడ, జన 10 — [illegible] గారు యీ జిల్లాకు [illegible] 5, 6 తేదీలలో విచ్చేయుదురనియు, [illegible] విశాఖపట్టణం [illegible] కార్యక్రమము చేయబడుననియు తెలియుచున్నది. [illegible] అతివైభవముగా [illegible] జరుపబడుచున్నవి. కాకినాడ మ్యునిసిపాలిటీవారు సన్మానపత్రమిచ్చుట కంగీకరించి రు 200 సన్మానమునిమిత్తము వ్యయపరచుటకు అంగీకరించినారు. [illegible] సన్మానసంఘము యేర్పాటు చేయుటకుగాను ఒక బహిరంగసభ జరుపబడును.

ఈ నెల 8 వ తేదిని [illegible] [illegible] గారికి స్వాగతపత్రమిచ్చుటకు [illegible] నిరాకరించిరనియు, జిల్లాబోర్డువారు [illegible] తెలియుచున్నది.

[illegible] గారికి ప్రశాంతము, గవర్నరుగారి సన్మానపత్రమునకు [illegible] 1 గంటకు సభ జేరుచున్నది. కాంగ్రెసువా[illegible] [illegible] పట్టణవాసులు [illegible] గారు [illegible] శ్రీ [illegible] గారి ప్రతిపాదనము మీద గవర్నరుగారికి స్వాగతము [illegible] సంఖ్యాబలముచే తీర్మానింపబడెను. [illegible] సన్మానపత్రము [illegible] తీర్మానింపబడెను.

చావలి రామసోమయాజులుగారు

రాజీనామా యిచ్చిరి

కాకినాడ, జనవరి 10 — మద్రాసు శాసనసభా సభ్యత్వమునకు [illegible] మద్రాసు గవర్నరుగారికి శ్రీ చావలి రామసోమయాజులు బి. ఏ. బి. ఎల్. గారు (కాకినాడ పట్టణ ప్రతినిధి) తమ రాజీనామాను పంపిరి. ఆయన అభిప్రాయములను బహిరంగపరచుటకుగాని, వ్రాతమూలమున ప్రకటించుటకుగాని యిష్టపడరేదు.

(స్వకీయవిలేఖరి)

రాజమహేంద్రవరములో

బహిరంగసభలు

15 16 జనేవరి 1930

మొదటిసభ 15—1—1930 సాయంకాలము 5½ గంటలకు

రెండవసభ 16—1—1930 [illegible] మందిర ముందు సాయంకాలము 5½ గంటలకు

విషయము — పూర్ణస్వరాజ్యము — శాంతియుతము.

ఉపన్యాసకులు — 1. [illegible] సత్యనారాయణగారు, 2. శాస్త్రుల సుబ్రహ్మణ్యముగారు, 3 గాడేపల్లి సూర్యనారాయణమూర్తిగారు, 4 ఇతరులు

సభలకెల్లరు విచ్చేయ ప్రార్థితులు

[illegible] సూర్యప్రకాశరావు,

కార్యదర్శి, పట్టణకాంగ్రెసు సంఘము

లాహోరు కాంగ్రెసు

రాజమహేంద్రవరములో బహిరంగసభ

(స్వకీయవిలేఖరి)

రాజమహేంద్రవరము, జనవరి 9— రాజమహేంద్రవర పట్టణ కాంగ్రెసు సంఘమువారి యాజమాన్యమున ది 7-1-30 తారీఖున శ్రీ [illegible] బహిరంగసభ జరిగెను. ఈ సభకు ము.రా.రా. [illegible] సత్యనారాయణగారు అగ్రాసనాధిపత్యము వహించిరి. సభాప్రారంభమున శ్రీయుత బి. విశ్వనాథ [illegible] గారు మాట్లాడి లాహోరు కాంగ్రెసు తీర్మానములతో తాము ఏకీభవించలేకున్నామనియు, [illegible] కులధర్మమనియు, శాసనసభా బహిష్కారము వలన [illegible] నష్టము వాటిల్లుననియు తెల్పిరి. పిమ్మట శ్రీయుత [illegible] వెంకట్రామయ్యగారు మాట్లాడిరి. సంపూర్ణ స్వాతంత్ర్యమే కాంగ్రెసు ఆదేశమనియు, సంపూర్ణ స్వాతంత్ర్యముకొరకై మహాత్ముడు [illegible] శాంతి సమరము ప్రారంభింపనున్నాడనియు, అనుకూలముగలవారు స్వాతంత్ర్య సంపాదనలో [illegible] పాటుపడుట న్యాయమనియు, అనుకూలపడనివారు మహాత్మునికి [illegible] కలుగకుండుట న్యాయమనియు నుడివిరి. శాసనసభల బహిష్కరించుట అవసరమనిరి. కాంగ్రెసువారందరు రాజీనామాలనిచ్చి, [illegible] శాసనసభలకు నిలుచుట అక్రమమనిరి. రామన్న శాంతిసమరమునకు [illegible] ప్రకటించిరి. [illegible] డాక్టరు సుబ్రహ్మణ్యముగారు ఉపన్యసించిరి. లాహోరు కాంగ్రెసులో శ్రీ వాలంటీరులు చేసిన సేవను కొనియాడిరి. శాసనసభలను బహిష్కరించుట న్యాయమని, మహాత్ముని నాయకత్వముక్రింద స్వరాజ్యప్రాప్తికై పాటుపడుటకు సిద్ధముగనుండవలెనని, పూర్ణస్వరాజ్యమునకై సర్వము సమర్పింప సిద్ధముగనుండవలెనని, అంత వందనములతో సభ ముగిసెను.

[illegible] బ్యాంకింగు విచారణసంఘము

రాజమహేంద్రవరము, జనవరి 9:— [illegible] బ్యాంకింగు విచారణసంఘము వారు నిన్న రాజమహేంద్రవరము విచ్చేసిరి. నిన్న ఉదయము 11 గంటలకు మ్యునిసిపలాఫీసులో విచారణ ప్రారంభమయ్యెను. శ్రీయుత బి. విశ్వనాథ [illegible] గారి సాక్ష్యమును నిన్న పరిశీలించిరి.

మ.రా.రా. [illegible] గోవిందరావు నాయుడుగారి కిమ్మత్తు [illegible] విడుదల చేయబడెను. ఈ సందర్భమున మునిసిపల్ హైస్కూలు ఉపాధ్యాయులు నిన్న మునిసిపల్ మిడిల్ స్కూలులో టీపార్టీ నిచ్చిరి. నాయుడుగారిని స్తుతించుచు మునిసిపల్ చైర్మను శ్రీ [illegible] రావు బి. ఏ. యల్. టి గారు మాట్లాడిరి.

గుడివాడ

(స్వకీయవిలేఖరి)

ఉద్యోగమార్పు

గుడివాడ కోర్టు ముస్సబుకారగు శ్రీయుత [illegible] గాయిరావు బి. ఏ. బి. యల్. గారు సత్తెనపల్లి తాలూకాకు బదిలీ చేయబడుటచే వారిస్థానే శ్రీయుత యం. వెంకట్రామయ్య బి. ఏ. బి. యల్. గారు నియమింపబడిరి. వీరు [illegible] లోని సబ్ కోర్టు ముస్సబుగా నుండిరి.

ధనుర్మాస సీతోత్సవములు

మా పట్టణములోని వర్తక సంఘమువారు, యీ యుత్సవములను ధనుర్మాసారంభమునుండియు వైభవముగ జరుపుచున్నారు. ఒక కూడలి ప్రదేశమున విశాలమగు పందిరివేసి, దానియందు సీతారాముల విగ్రహముల నుంచి, ప్రాతస్సాయంకాలములందు సహస్రనామార్చనాదిపూజలను, రాత్రులందు హరికథాకాలక్షేపములను ఏర్పాటుచేసిరి. హరికథలు బహుసంఖ్యాకులగు శ్రోతలను ఆకర్షించుచున్నవి. శ్రీయుతు [illegible] జగపతిరావు చౌదరి, మెరుగుమాల వెంకటకృష్ణయ్య [illegible] గార్లు స్వచ్ఛందసేవకులుగా చేర్పడి మిగుల శ్రద్ధాభక్తులతో సీతోత్సవములను నిర్వహించుచున్నారు.

ఇండియను బ్యాంకి

మా పట్టణమున యీ బ్యాంకియొక్క శాఖ నూతనముగ స్థాపింపబడినది. శ్రీయుత [illegible] నారాయణగారు ఏజెంటుగా పనిచేయుచున్నారు. సంపూర్ణముగ దేశీయులచే నిర్వహింపబడుచున్న యీసంస్థను తాలూకా వాస్తవ్యులెల్లరును ప్రోత్సహించి బ్యాంకిలవలన లభించెడు లాభములను బడయుదురని నమ్మెదము.

అహింసాప్రచారము

[illegible] గ్రామమున గ్రామదేవత జాతర సందర్భమున కోళ్లను మేకలను బలియిచ్చుటకు ఏర్పాట్లు జరుగుచుండగ ఆగ్రామమున నప్పటనున్న శ్రీ [illegible] గారు గ్రామస్థులకు జీవకారుణ్యములను గూర్చి బోధించిన పిమ్మట జీవహింసను మాని, దేవతకు పండ్లను సమర్పించి దానిని సమాప్తినొందించిరి. ఈ విధముగ నహింసకు మార్గదర్శులైన యీ గ్రామవాస్తవ్యులను అభినందించుచున్నాము.

గౌండ్ల [illegible] నంఘము

ఈసంఘము కొలది కాలము క్రిందట స్థాపింపబడి, సాంఘికుల శ్రేయోభివృద్ధులను సర్వవిధములను, ప్రశంసనీయముగ కృషిసలుపుచున్నది. విద్యాభివృద్ధి, ఆత్మగౌరవపరిరక్షణ, మద్యపాననిషేధము, వీని ప్రచార ప్రణాళికయందలి ముఖ్యాంశములు. మద్యపాననిషేధ సందర్భమున [illegible] ప్రచారముగావించుచు మంచి జయమును పొందగల్గిరి. సాంఘికులకు ప్రత్యేకముగ నొక [illegible] నడుపబడుచున్నది. ఈ సంఘనిర్మాణమునకు, శ్రీయుత [illegible] రామచంద్రుడుగారు విశేషముగ శ్రమచేసిరి. ఈసంఘమునకు శ్రీయుతులు [illegible] అప్పలస్వామి [illegible], [illegible] సత్యనారాయణుడు, [illegible] అప్పలస్వామిగారలు వరుసగ అధ్యక్షులును, ఉపాధ్యక్షులును, కార్యదర్శులుగా పనిచేయుచున్నారు. ఇతరపట్టణములలోగల సాంఘికులు నిట్టి సంఘముల నెలకొల్పి పాటుపడవలెనని కార్యదర్శి కోరుచున్నారు.

పండిత [illegible] శాస్త్రి స్మారకనిధి

[illegible], మా పట్టణములోని శ్రీ కృష్ణా నాట్యమండలివారు, యీనెల 18 వ తేదీ శనివారము రాత్రి [illegible] హాలులో 'రామదాసు' నాటకమును ప్రదర్శింపదలచినారు. సుప్రసిద్ధనటులు రంగము నలంకరింతురు. శ్రీ శాస్త్రిగారు బహుభాషాకోవిదులు [illegible] హిందీభాషావ్యాపకసంఘమున ఆంధ్రలోకమునకు వీరు గావించిన సేవ అపారము. చిరస్మరణీయము. పట్టణ గ్రామవాస్తవ్యులు అసంఖ్యాకులుగ ప్రదర్శనమునకు విచ్చేసి శ్రీ శాస్త్రిగారియెడల గౌరవభావమును, హిందీభాషయెడల యభిమానమును వ్యక్తపరచ ప్రార్థితులు.

తణుకు, [illegible] తాలూకాల గ్రామపంచాయతీ సంఘ ప్రథమ సమావేశము

ది 19-1-1930 సంవత్సరం ఆదివారం మధ్యాహ్నము 12 గంటలకు [illegible] బాలికాపాఠశాలాభవనమున [illegible] తాలూకా గ్రామపంచాయతీ సంఘ ప్రథమ సమావేశము [illegible] తాలూకాబోర్డు అధ్యక్షులున్ను పంచాయతీల గౌరవనిర్మాతలునగు మ-రా-రా-శ్రీ [illegible] రాజాగారి యధ్యక్షతను జరుపబడును.

[illegible] సత్యనారాయణశాస్త్రి,

కార్యదర్శి.

సుభాష్‌చంద్రబోసుపై కేసు

ప్రభుత్వన్యాయవాది వాదములను ముగించుట

కలకత్తా, జనవరి 11:— ఆ జకీయనిర్బంధితులయెడల సానుభూతి ఉత్సవము సలిపినందులకు సుభాష్ ప్రభృతులపై కేసు యీరోజు విచారణకు వచ్చెను. పబ్లిక్ ప్రాసిక్యూటరగు యస్. యస్. జెన్కిగారు ప్రభుత్వపక్షమున వాదములను ముగించుచు యిట్లుచెప్పెను. "భారతదేశములో బ్రిటిష్‌ప్రభుత్వమును అంతముచేయు సంపూర్ణ స్వాతంత్ర్యసిద్ధాంతమును ప్రచారముచేయుట తీవ్రమగు రాజద్రోహమగును. ప్రభుత్వముయెడల ద్వేషమును పురికొల్పునదికూడనగును. విదేశపరిపాలనమును తొలగద్రోయుటవలన రాజకీయనిర్బంధితుల కష్టములు నివారణయగునని ప్రజలకు తెలుపుటచే నిట్టి ఊరేగింపులుత్సవము లు జరుపబడుచున్నవి. సాధారణసమయములయందుకూడ ఈ ప్రచారము ఉపద్రవకారణమగుచున్నది. రాజకీయ వాతావరణము యిప్పటివలె క్లిష్టముగా నున్నప్పుడును, భారత జాతీయ సభావేదికనుండి సుభాష్‌బోసు సంపూర్ణస్వాతంత్ర్యమును కోరిన యీసమయములయందును యీప్రచారము మరింత ఉపద్రవకరముగున్నది." (శ్రీ ప్రెస్)

కిరణచంద్రదాసు ప్రభృతులపై కేసు

కేసును ఇంకొకకోర్టుకు

బదిలీచేయవలెనని దరఖాస్తు

లాహోరు, జనవరి 10:— కిరణచంద్రదాసు ప్రభృతులపై కేసు ఈరోజు విచారణకువచ్చెను. కేసును యింకొక మేజిస్ట్రేటు కోర్టుకు బదిలీ చేయుటకు హైకోర్టువారిని కోరుటకుగాను ప్రతివాది ప్లీడరు వ్యవధికోరెను. అందుపైని మేజిస్ట్రేటు కేసును 22 తారీఖునకు వాయిదా వేసెను. (శ్రీ ప్రెస్)

నోటీసు

రాజమండ్రి కాపురస్థుడు ముక్కవిల్లి సూర్యనారాయణ తెలియజేయునదేమనగా:—

నా పినతండ్రిగారయిన లేటు ముక్కవిల్లి సుబ్బారాయుడు గారి భార్య పార్వతమ్మగారు 7-12-1929 తేదిని ఆకస్మాత్తుగా కాలంచేసిరి. ఆమెభర్త సుబ్బారాయుడుగారికి నేనున్ను నా సోదరుడు జగన్నాథమున్ను సన్నిహితవారసుల మైయున్నాము. మాకంటె దగ్గరవారసులు గాని సమానవారసులుగాని యెవరున్నూ లేరు. పార్వతమ్మగారికి విశేషముగా వడ్డీ వ్యాపారం వృద్ధిపొందినదై ఆమె పోయినతరుణములో ఆమెతాలూకు ప్రామిసరీనోట్లువగైరా దస్తావేజులున్ను యితరమైన విశేష చరాస్తిన్ని పరారిఅయినది. ఆమెకు నేనున్ను నా సహోదరుడున్ను ముఖ్యవారసులము అవుటవల్ల సదరు ఆస్తి యావత్తు మాదే అయియున్నది. ఆమెకు ఋణస్థులవల్ల రావలసిన బాకీలు వసూలుచేసుకొనుటకు మాకుమాత్రమే అధికారము వున్నది. కాబట్టి యిందుమూలముగా తెలియజేయునదేమనగా ఆమెదగ్గర బదులుపుచ్చుకొన్నవారు సదరు ఋణములుతాలూకుసొమ్ములు మాకు యిచ్చివేసి మావల్ల రసీదులుపొందవలెను. సదరుసొమ్ములు యితరులకు యెవరికి యిచ్చినను మమ్మును బౌండుచేయనేరవు. ఇతరులు సదరుఋణములు డిస్చార్జిచేయలేరు.

శాసనసభా బహిష్కారము

మదరాసు కాంగ్రెసుసభ్యులు

వేరొక పక్షమా?

మదరాసు, జన 12:— మదరాసునందు కాంగ్రెసు సభ్యులు శాసనసభను బహిష్కరించుటయా ప్రవేశించుటయా యను విషయము శనివారము ఉదయము శ్రీ ఎస్. యస్. సత్యమూర్తిగారి గృహమున జరిగిన కాంగ్రెసు శాసనసభ్యుల సమావేశమున చాల దీర్ఘముగ చర్చజరిగెను. చిన్నపట్టణపు సభ్యుల గు సామి వెంకటాచలశెట్టి గోవిందరాజ మొదలియారుగారును ఖలీపుల్లాసాహెబు గారును, సి. ఎన్. ముత్తురంగ మొదలియారు, సి. వెంకటరంగం నాయుడుగారు మొదలగు కొలదిమంది దక్షిణ జిల్లాలసభ్యులును మాత్రమే ఈ సభ కహాజరైరి. తెలుగుజిల్లాలసభ్యు లెవ్వరు నీ సభకు వచ్చియుండలేదు.

మొదటినుండి తుదివరకును వాదోపవాదములు చాల గలాభాగా మాగ నడుపబడెను. కాని అసలు జరిగిన వాదులబట్టి చూడగా కాంగ్రెసు తీర్మానము లనుసరించుటకు సంసిద్ధులైనను సదరు తీర్మానానుసారముగ కాంగ్రెసు సభ్యులు శాసనసభ్యత్వములకు రాజీనామాలనిచ్చుటకు లేరని మెజారిటీ సభ్యులైనవారందరు నభిప్రాయపడిరి.

రాజీనామాలనిచ్చిన తరువాత తిరిగి ఎన్నికలకు నిలువబడరా? నిలబడనిచో పలు కాంగ్రెసు స్వరాజ్యపక్ష సభ్యులస్థానములు కాంగ్రెసువారికి దక్కకుండ యితర పక్షములకు చేరునుకదా? అను విషయములపై మాత్రము దీర్ఘముగ చర్చ జరిగెను. అన్నింటికన్న వారిలో సభ్యులు, స్వరాజ్యపక్ష సభ్యులపై కాంగ్రెసువారు రాజీనామా శాసనసభా ప్రవేశ పక్షము చేర్చకున్న, ఎన్నికలయందు పోటీ చేయుట యనుచితమని వారభిప్రాయము ప్రకటించిరి. కొలదిమంది మాత్రము, ఎన్నికలయందు తిరిగి పోటీ చేయరాదనియు అట్టుల పోటీచేయుట కాంగ్రెసు ప్రతిష్ఠకును, క్రమశిక్షణకును భంగకరమని చెప్పిరి. అయినను, సభ్యులందరును, ఈవిషయమై నిర్ణయించుటకు గాను కాంగ్రెసుపక్ష నాయకులగు టి.సి. శ్రీనివాస అయ్యంగారు 19 వ తేదీ మరొక సమావేశము చేర్పరుచుటచే, అంతవరకును ఈ విషయమై ముందుగా తీర్మానించుట మంచిదిగాదని భావించి, నిర్ణయము నంతవరకును నిలిపియుంచి, సభ్యులు వెడలిపోయిరి.

శ్రీమాన్ ఎస్. శ్రీనివాసయ్యంగారి ప్రకటన

కాంగ్రెసులో నొక భాగముగనో లేక కాంగ్రెసుతో సంబంధము లేకుండనో వేరొక శాసనసభాపక్షము నేర్పరచిరి యనియో లేక యేర్పరుపబడుచుండెననియో హైద్రాబాదు అసోసియేటెడ్ ప్రెసు పత్రికలో ప్రకటింపబడినది గాని యిదియంతయు మాత్రము నిజముకాదు. శాసనసభ్యులందరును వెంటనే రాజీనామాలనియ్యవలెనని నే నివరకే పత్రికలద్వారా ప్రకటించి యున్నాను. దీనినికూడ సత్యమూర్తిగారింట జరిగిన సభకు నేను స్పష్టముగానే చెప్పియున్నాను. శాసనసభలలో ప్రవేశింపవలెననియు సంపూర్ణస్వరాజ్యమును ప్రకటింపవలెనని నేనభిప్రాయపడుచుండినను చిన్నతరిలో శాసనసభలలో సభ్యులుగానున్నవారిలో సంపూర్ణస్వాతంత్ర్యమునే కోరుచున్నట్టి పక్షమేదియును లేకపోవుటవలననే గాంధీమహాత్ముడు ప్రతిపాదించిన శాసనసభాబహిష్కరణ తీర్మానమును నే సమర్థింపవలసివచ్చినది. నేను లాహోరునుండి వచ్చినవెంటనే యీ విషయమును తెలిపియుంటిని." అని శ్రీనివాసయ్యంగారు వ్రాసిరి.

సర్ చమన్లాలు సెతల్వాదుగారు

లాహోరు కాంగ్రెసుసభనుగూర్చి ఎంగుయిండియాలో ప్రకటింపబడిన గాంధీజీ వ్యాసమును నేను చదివితిని. శాసనో ల్లంఘనము, పన్నునిరాకరణము మున్నగునవి ప్రారంభింపబడిన చో అహింసాసిద్ధాంతము కడుకష్టముగనే దుర్లభ్యముగా పరిణమించుట నిశ్చయము. కావున కాంగ్రెసువారు కల్పించిన యీ విషమస్థితిలో యితరపక్షములవా రందరును కృతనిశ్చయులై నిలువవలసియున్నది. సంపూర్ణస్వాతంత్ర్యవిధానము నాకోరంచిన కాంగ్రెసువారిలో పెనకైన బలము శాసనసభల ఎన్నికలపై ఎట్టిదైనను నిలువనేరదు లిబరలుపక్షమువారికి వారు

పోటీగా నిలువవలెను. ఏలననగా యిప్పుడు అధినివేశ-సంపూర్ణ స్వాతంత్ర్యములే ప్రతిస్పర్థులుగా నేర్పడినవి. కేల్కరు జమ్నాదాసు మెహతాగార్ల వంటి చేరినవారు సంపూర్ణ స్వాతంత్ర్య వాదమును పూర్తిగా వదలినగాని వారి కెట్టిసహాయమును చేయకూడదు. ఇతరరాష్ట్రములలో లిబరలుపక్షమువా రందరు ను యీ విషయమున శ్రద్ధబూనవలెను. ఋణములనుగూర్చి గాంధీజీ చేసిన ప్రకటనవలన భారతదేశ పరపతికిని వాణిజ్యవ్యాపార పరిశ్రమాదులకును గూడ చాల నష్టము కలుగగలదు. ఇతర దేశములవారు తమధనమును మన దేశమునందు వినియోగింపకపోవుటయే గాక మన దేశీయులుగూడ తమ ధనమును యితర దేశములలోనే వినియోగించుటకూడ తటస్థింపగలదు. ఏలనన మనదేశమున గొప్ప సంక్షోభము కలుగ గలదని వారందరును భయపడుట సహజము" అని సెతల్వాదుగారు ప్రకటించిరి.

రెస్పాన్సివ్ పక్షమువారు

ఈ నెల 10 వ తేదీ ఉదయమున బొంబాయిలో కేల్కరుగారి బసలో యీపక్షమువారి యిష్టాగోష్ఠిసభ జరిగినది. ఈ నెల 18 వ తేదిని ఢిల్లీలో సభ జరుపువరకును నేదియుండవలె నని వీరు నిశ్చయించిరి. ఈపక్షమును వ్యాపింపజేయుటకు జరుపవలసిన విధానమును గూర్చి కేల్కరుగారికిని జయకరుగారికిని ప్రబలముగ నభిప్రాయభేదము లేర్పడినది. కేల్కరుగారు 10 వ తేదీ ఉదయమునకు బొంబాయివచ్చి మరల ఆరాత్రియే పూనాకువెళ్లిరి. 15 వ తేదిని పూనానుండి ఢిల్లీకి వెళ్ళెదరు.

జమ్నాదాసు

మెహతాగారి రాజీనామా

బొంబాయి రాష్ట్రీయసంఘమువారి

ఆమోదనము

బొంబాయి, జనవరి 11:— భారతశాసనసభా సభ్యత్వమునకు రాజీనామా నిచ్చినందులకు బొంబాయి రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘమువారు మెహతాగారిని అభినందించిరి. మరల శాసనసభకు అభ్యర్థిగా నుండకుండ వారిని ప్రార్థించిరి. తాను యింకా నిర్ధారణ చేసికొనలేదనియు, కమిటీవారి కోర్కెలను విచారించెదనని మెహతాగారు చెప్పిరి. తాను మరల ఎన్నికకు నిలిచెయెడల రాష్ట్రీయకాంగ్రెస్ అధ్యక్షతకు రాజీనామానిచ్చెదనని వారు చెప్పిరి జమ్నాదాసు మెహతాగారు శాసనసభకు మరల ఎన్నికకు నిలిచెదరనియు, రాష్ట్రీయకాంగ్రెస్ అధ్యక్షపదవికి రాజీనామా నిచ్చెదరనియు శ్రీ ప్రెస్‌వారికి నమ్మకముగా తెలియుచున్నది. (శ్రీ ప్రెస్.)

జమ్నాదాసు మెహతాగారి యభిప్రాయము

ఈ రోజు జరిగిన ఆపదర రాష్ట్రీయశాసనసభలో జమ్నాదాసు మెహతాగారు తమ యభిప్రాయమును వ్యక్తపరచిరి. శాసనసభా బహిష్కరణమువలన నిరంకుశాధికార వర్గమునకు బలము కలుగుననియు మనలో పార్టీలు వృద్ధియగుననియు వారు తలచిరి. ఈ యభిప్రాయము గలిగిన తాను సభాధ్యక్షుడుగా నుండుట బాగుండదు. గాన యింకొకని అధ్యక్షునిగా నెన్నుకొనవలసినదని వారు కోరిరి. కాంగ్రెసువారితో పూర్తిగ ఏకీభవించిన అధ్యక్షుడుండుట మంచిదని వారభిప్రాయపడిరి. మెహతాగారి ప్రకటన యైనతర్వాత కాంగ్రెస్ కార్యక్రమమును గూర్చి చాల తీర్మానములను సభవారు విచారించిరి. కొంత గల్లంతుజరిగిన తరువాత ఈవిషయములను విచారించుటకు ఒక ప్రత్యేక ఉపసంఘమును యేర్పాటు గావించిరి. కాంగ్రెస్ సభ్యులు శాసనసభలకు మరల ఎన్నికకు నిలువరాదని యీ తీర్మానము సభవారు తీర్మానించిరి. బొంబాయి కార్పొరేషను సభ్యులు రాజీనామా నివ్వవలెనను సూచన నిరాకరింపబడెను (అ. ప్రెస్.)

చెన్నపురి కార్పొరేషను

వినోదములపై పన్నును తగ్గింపవలెనని చర్చ

గత శుక్రవారము సాయంత్రము చెన్నపురి కార్పొరేషను సభవారు ఏ. రామస్వామి మొదలియారుగారి అధ్యక్షత ను సమావేశమై నాటక, సినిమా ప్రదర్శనాది వినోదములపై పన్నును తగ్గించుటనుగూర్చియు, పుదుపేటయందు క్షయరోగులకు వసతుల నేర్పరుచుటనుగూర్చియు చర్చ గావించిరి.

సానుభూతితీర్మానము

"ఒకప్పుడు కార్పొరేషనుసభ్యులుగా నుండి, నగరమునకు మిక్కిలి సేవ లొనరించిన దివాన్ బహద్దూర్ పల్లా గురుస్వామిశెట్టి, గాలిస్వామినాయనుగార్ల మరణములకై విచారము, వారి కుటుంబములకు సభవారి సానుభూతి వందనములు" నొక తీర్మాన మామోదింపబడెను. అధ్యక్షులు ఉభయులయొక్క సేవలను ప్రశంసించుచు మాట్లాడిరి.

పెరిబెర్సియరీయొద్ద వంతెన

పెరిబెర్సియరీయొద్ద రైలుమార్గముపైగా వంతెనను నిర్మించుటకును, అందులకై ట్రాముల విషయమై తగిన మార్పులు గావించి, ట్రామ్వేకంపెనీవారు కూవమునదియొక్క ఉత్తర భాగమునకు సర్దుకొను ఏర్పాటునుగూర్చి, కార్పొరేషను వారి యభిప్రాయమును ప్రభుత్వమువారు తెలిసికొనగోరిరి.

కార్పొరేషను యింజనీయరుగారు యీ ఏర్పాటు వలన కూవమునది ఉత్తరశాఖను కట్టివేసినచో వర్షము అధికముగ నుండు సమయములలో చింతాద్రిపేటకు వరదలవలన అపాయము సంభవింపవచ్చుననెడి కారణముచే యిట్టి నిదివర కొకమారిట్టి సూచన ఆక్షేపింపబడెననియు, తాత్కాలికముగ కట్టలువేసినచో ఇందుల కంగీకరింపవచ్చునేగాని లేనిపక్షమున వరదలురాకుండ కట్టలు కొట్టివేయుటయో ఏదియో గావింపవలసియుండునని యింజనీయరు చెప్పిరి.

శ్రీ సత్యమూర్తిగారు:—మాట్లాడుచు 'ఈ విషయము చాలా ప్రధానమైనదనియు, కేవలము కూవము కాలువపై కట్టలు వేయుటవలన ఇయ్యది పరిష్కారమగునది కాదనియు, ఇప్పుడో మరొకప్పుడో వంతెనను నిర్మింపవలసియే యున్నదనియు ఈ ఏర్పాటువలన పట్టణవాసులకేమైన నష్టము వాటిల్లునాయను విషయమును విచారింపనిదే అనవసరముగ నీ మార్పుల కంగీకరింప రాదనియు, ముందీవిషయము వర్క్సు కమిటీవారిచే విచారింపబడవలసి యున్నదనియు పల్కిరి.

ఆర్. డాన్ గారు మాట్లాడుచు ప్రభుత్వమువారు సూచించిన విధానమందు పట్టణమునకేలాటి నష్టము లేదని పల్కిరి.

శ్రీ సామి వెంకటాచలం శెట్టిగారు మాట్లాడుచు కూవమునది కార్పొరేషనువారికి చెందినది కాదనియు, అందుచే నీ విషయములో కార్పొరేషనువారెట్టి బాధ్యతను గైకొనరాదనియు, ఈ ఏర్పాటువలన చింతాద్రిపేటకు వరదల అపాయము కలుగవచ్చునను యింజనీయరుగారి యభిప్రాయము నంపుచు ప్రభుత్వమువారి సూచన నంగీకరింపవచ్చుననియు పల్కిరి.

శ్రీ బి. చక్రయ్య శెట్టిగారు మాట్లాడుచు ఈ ఏర్పాటు వలన ఏమి యుపద్రవము కలుగునో తెలియదనియు, అందుచే నీ విషయమును ముందు వర్క్సు కమిటీవారి విచారణ కంపవలెనను ఉపపాదనను గావించిరి. శ్రీ టి. ఆర్. కోదండరామ మొదలియారుగారు ఉపపాదనను బలపరచిరి.

ఏ జె. వసెలుగారి సూచనపై ప్రభుత్వ ప్రధాన ఇంజనీయరు, యమ్.ఎస్.యమ్. రైల్వే యింజనీయరు, ట్రామ్వేకంపెనీ యింజనీయరుగారు మువ్వురును వర్క్సు కమిటీతో కలసి ఆలోచించుట కంగీకరింపబడెను.

"అదనపు నీటి సరఫరాకై కార్పొరేషనువారికి చెల్లించిన రు 275 లు తిరిగి తమకు రావలెనని కోరుచు డి. ఆర్. షాగారు కార్పొరేషనువారిపై తెచ్చిన దావావిషయములో కార్పొరేషను న్యాయవాదికి తెలియజేసి ప్రతివాదమును కోర్టులో రుజువుచేయవలసినట్లు వారి యభిప్రాయమునుచో సభవారు సమావేశమగుటకు లోపలనే అట్లు గావించుట కనుమతించుచు నొక తీర్మాన మామోదింపబడెను.

వినోదములపై పన్ను

నాటకములు సినిమాలు మొదలయిన వినోదములపై పన్ను విధించుటలో అరుఅణాల టిక్కెట్లపైమాత్రము పన్ను వసూలుచేయకుండ గావించిన తీర్మానమునకు అడిటుశాఖవారు ఆక్షేపణ తెల్పిరి. వెనుకటి కార్పొరేషను న్యాయవాదిగారు పన్నును తొలగించుటకు ప్రభుత్వమువారి యనుమతిని బడయవలెననిరి. కాని ప్రస్తుతము న్యాయవాది అడిటుశాఖకు సమాధానము వ్రాసిరి. ఈ సమాధానమును సభవారంగీకరింపదగునని కమిషనరుగారు సూచించిరి.

శ్రీ సత్యమూర్తిగారు మాట్లాడుచు ప్రభుత్వమువారి యనుమతిని బడసిన చాలా చిక్కులు తప్పిపోవుననియు కడపటి తరగతి టిక్కెట్లపై పన్ను విధింపబడరాదనియు అందుచే ప్రభుత్వమువారి యనుమతిని బడయవలెనని ఉపపాదనగావించిరి.

శ్రీ టి. యస్. రామస్వామి అయ్యరుగారు ఉపపాదనను బలపరచుచు వినోదములపై పన్ను విధించుటవలన పురవాసులు చాలా అసంతృప్తి జెందియున్నారనియు, కార్పొరేషనువారెట్టివైన హానిలేకుండ ధనమును వినోదసంగతులకై వెచ్చించుటయే ముఖ్యముగా నెంచుచున్నారనెడి భావము ప్రజలలో ప్రబలుచున్నదనియు పల్కిరి.

శ్రీ. కె. శ్రీరాములు నాయుడుగారు మాట్లాడుచు పన్ను వలన రు 43,000 లు ఆదాయము కలుగుచున్నదనియు ఖర్చు రు 6,000 లు మాత్రమేయగుచున్నదనియు పల్కిరి.

పిదప కొంత చర్చ జరిగిన పిదప సత్యమూర్తిగారి ఉపపాదన ఆమోదింపబడెను.

మద్రాసు సెనేటు సభ్యత్వము

మదరాసు సెనేటునకు కార్పొరేషను తరఫున దివాన్ బహద్దూర్ జి. నారాయణసామిశెట్టి, పి. టి. కుమారస్వామిశెట్టిగార్లు పోవగా వి. జి. వాసుదేవ పిళ్ళై, షాఫీమహమ్మదుగార్లు ఎన్నుకొనబడినట్లు ప్రకటింపబడెను. ప్రథములకు 21 వోట్లు, రెండవ వారికి 20 వోట్లు.

పుదుపేటయందు క్షయరోగులకు వసతులు

"పుదుపేటయందలి 'పరిశోధనాగార' భవనములందు క్షయరోగులు నివసించుట కేర్పాటులుగావించుటవలన పుదుపేటలో నివసించు ప్రజల యారోగ్యమునకు చాల ప్రమాదకరమగావున వెంటనే అట్టి ప్రయత్నము విరమింపవలసినది" గా శ్రీ కె. వెంకటస్వామినాయుడుగారు తీర్మానము ప్రతిపాదించుచు పుదుపేటయందు జనసమ్మర్దము హెచ్చుగావున క్షయరోగుల నచట నివసింపజేసినచో ప్రజలందరకును ఈ జాడ్య మంటుకొనవచ్చుననియు, అదియును గాక సమీపమందే కార్పొరేషనువారి పశువులడిపో కూడ నున్నందున చాలా అపాయకరమనియు పల్కిరి.

బి. చక్రయ్యశెట్టిగారు ఉపపాదనను బలపరచుచు పరిశోధనాగారమునకై యుద్దేశింపబడిన మీ క్షయరోగనిలయము మాగా మార్చబడరాదని పల్కిరి.

శ్రీ టి.ఎస్. రామస్వామయ్యరుగారు ఉపపాదన నాక్షేపించుచు అట్టి వైద్యశాలను నెలకొల్పుటవలన ప్రజల యారోగ్యమునకేమియు భంగము వాటిల్లదనియు, పట్టణము నన్ని ప్రాంతములవారిని ఉపయోగకరము చేయవలెనన్నదనియు పల్కిరి.

శ్రీ సత్యమూర్తిగారును తీర్మానమును బలపరచుచు, కార్పొరేషను న్యాయవాది ఈ విషయములో తమ విధిని నిర్వర్తింపలేదని పల్కిరి. పిదప తీర్మాన మామోదింపబడెను.

మదరాసు ఎలెక్ట్రిక్ సప్లయి కార్పొరేషను, ట్రామ్వే కంపెనీలవారు ఏర్పరుపబోయెడి సలహా సంఘమునకు కార్పొరేషనువారు తమ సభ్యు నొకని నెన్నుకొనుటకుగాను ఏజంటు వ్రాసిన ఉత్తరము సభవారిచే పిదప చర్చింపబడెను.

కార్పొరేషనువారొక సభ్యుని ప్రతినిధిగా అంపవలసినదిగా పి. రంగనాధం చెట్టిగారు ఉపపాదించిరి. శ్రీ సత్యమూర్తిగారు దీనివిషయమై చర్చను నిలిపి యుంచవలెనని యుపపాదన గావించుచు ఈ సలహాసంఘమునకెట్టి అధికారములు విధులను దెలిసికొను టావశ్యకమనియు, ఈ యుపాయముచే ప్రతికూల పక్షమువారిని సలహాలో చేసికొనుటకు కంపెనీలవారు ప్రయత్నించుచున్నారనియు, ట్రాముల ఎలెక్ట్రిక్ కంపెనీలుకై ప్రత్యేకం కంపెనీలవంటివి గావనియు, కార్పొరేషనువారు తమ ప్రతినిధి నంపవలసిన పని లేదనియు, పల్కిరి.

సత్యమూర్తిగారి యుపపాదన ఆమోదింపబడెను.

"నగరమందలి 30 డివిజనులకును పంచియిచ్చిన రు 8000, రు 228 లు నిలువ మొత్తములను డివిజనులలోని కాలిబాటలు వర్క్సుకుగాను వినియోగింపవలసినదిగా కమిషనరుగారి కధికారమొసంగుటకు శ్రీ గద్దె రంగయ్యనాయుడుగారు ఉపపాదన గావించిరి.

కొంత చర్చ జరిగినపిదప శ్రీ సామి వెంకటాచలంశెట్టిగారీ విషయమును పన్ను అప్పీలు విచారణాసంఘమువారి విచారణ కంపబడవలెనని యుపపాదించిరి.

శ్రీ సత్యమూర్తిగారు సవరణను బలపరచిరి. 24 రు ప్రతికూలురు 11 రు అనుకూలురతో సవరణ త్రోసివేయబడెను. శ్రీ రంగయ్యనాయుడుగారి తీర్మాన మామోదింపబడెను.

అంతటు సభ ముగిసెను.

డాక్టరు బ్రహ్మానందుషీల్డుగారు వ్యవసాయపశు, ఖండిత్రుల ఆరోగ్యసంఘము, అధినివేశ వైద్యపరిశోధన సంఘమునకు అధ్యక్షులుగ నియమింపబడిరి.

స్థాపితము 1895

పురాతనమునుండి ఒకేధరగల వజ్రములభవనము

మావజ్రములు అమ్మకము చేయుచున్న భూచీచే కప్పబడుచున్నది అంగీకారములేని పరకు మరల పుచ్చుకొని, మరియొకటివ్వబడును లేదా పైకము వాపసియ్యబడును మీ కొనుగోలుకు మాపూచీ జామీనుగా నుండును మీరు మాతో తపాలుద్వారా నిర్భయముగా వ్యాపారము నడపవచ్చును

మా వెండిసామానులు అప్పటమైన వెండిచే తయారుచేయబడుచున్నవి మంచితూకమువందు, సొమ్ముచెక్కు-వలెం లేక, నవీనరకములతో తయారుచేయబడుచున్నవి మేము 25 సంగరములనుండి నిష్కపటముగా చేయుచున్న సేవను మీరు వినియోగించుకొనుడు కూడినంత శీఘ్రముగానే తప్పక దీని నుపయోగించుకొనుడు

సురాజ్‌మల్ లల్లూభాయి అండ్ కో., సీమకెంపులమువవర్తకులు, నగలవర్తకులు, బంగారు, వెండిసామానులు తయారీకొనర్చునట్టివారు,
313, ఎస్ప్లనేడ్, మద్రాసు.

జనరల్ మోటార్సు లిమిటెడ్‌వారు

మౌంటురోడ్డునందు స్పెన్సర్

హొటలుకు ఎదుటనున్న

మోటార్సు సెర్విసెస్

లిమిటెడ్‌వారిని

అనుమతిబొందిన

చెవ్రొలెట్ అండు ఓల్డ్సు

మొబైలు డైరెక్టు డీలర్లుగా

ఈ దిగువ జిల్లాలకు నియమించియున్నారు:—

నెల్లూరు, అనంతపూరు, కడప,


చిత్తూరు, ఉత్తరార్కాడు, దక్షిణార్కాడు,

సేలం, చెంగల్పట్టు, పుదుచ్చేరి,

చెన్నపురి సిటీ.

ప్రకటన

రేపటిదినము సంక్రాంతిపండుగ యగుటచే, ఆంధ్రపత్రిక వెలువడదు. సంపాదకుడు.



కాంగ్రెసు తీర్మాన సాఫల్యము

కాంగ్రెసు తీర్మానానుసారముగ, అరువది ఆర్గురు కాంగ్రెసుసభ్యులు వివిధశాసనసభలలోని సభ్యత్వములకు రాజీనామా నిచ్చినటుల తెలియుచున్నది. వంగదేశ మీవిషయమున ముందడుగువైచుట సహజమే. ఇంతవరకు వంగదేశ శాసనసభ్యులు ఇరువది యెనిమిదిమంది రాజీనామా నిచ్చి, తమరాష్ట్రపు గౌరవమును నిలిపిరి. ఆంధ్రదేశముగూడ నీమార్గము నవలంబించి ఇతరరాష్ట్రములకు మార్గము జూపునని నమ్మెదము. ఆంధ్రదేశమునుండి భారతశాసనసభకును, స్టేటుకౌన్సిలు సభకును ఎన్నికొనబడిన కాంగ్రెసుసభ్యు లందరును రాజీనామా నిచ్చిరి. మదరాసు శాసనసభలోని సభ్యులు కొందరింకను వెనుకాడుచున్నారు. వీరుగూడ త్వరలో తమధర్మమును నిర్వహించెదరని నమ్మవచ్చును. అసహాయోద్యమము ప్రారంభమయినదాదిగ, ఆంధ్రదేశము కాంగ్రెసుసందేశములను నిర్వహించుటలో పేరెన్నిక గాంచెను. శాసనసభలను వెనుక బహిష్కరించినపుడు, కాంగ్రెసుసభ్యులు అభ్యర్థులుగ నిలువరయిరి. వోటరులలో అల్పసంఖ్యాకులుమాత్రమే వోటు జేసియుండిరి. పిమ్మట శాసనసభలలో ప్రవేశించుటకు కాంగ్రెసు సమ్మతించినపిమ్మట కాంగ్రెసుసభ్యులపైననే వోటరులు అధికాభిమానము జూపిరి. కద్దరు ధారణమునందేమి, కద్దరు ఉత్పత్తియందేమి, కద్దరునిధికి ధన మొసగుటయందేమి, మద్యపాననిషేధప్రచారమునందేమి, ఆంధ్రదేశము పేరెన్నిక గాంచియుండెను.

ఇప్పటికిని సన్నని కద్దరును తయారుచేయు విషయమున, ఆంధ్రదేశ మగ్రస్థానము వహించియున్నది. సంపూర్ణస్వాతంత్ర్యలక్ష్యమును దేశము ఎదుట నుంచి, దానిని మదరాసు కాంగ్రెసు సభచే నంగీకరింప జేయుటకు, ఆంధ్రదేశమే విశేషముగ పాటుబడి యుండెను. లాహోరు కాంగ్రెసు సభాదేశములను నిర్వర్తించుటలో గూడ, ఆంధ్రులు ముందముగువై చెదరని నమ్ముటకవకాశము గలదు. గాంధిమహాత్ముడు మరల కార్యరంగమున ప్రవేశించిన ఈసమయమున వారికి ఆంధ్రులు శక్తివంచన లేక తోడ్పడెదరని నమ్మవచ్చును. మహాత్మునిపట్ల ఆంధ్రులకు గాఢమగు భక్తి గలదు. మహాత్ముడుగూడ ఈసంగతి నెరుగును. లాహోరు కాంగ్రెసుసభతీర్మానములు, ఇంగ్లండునందేమి, ఇతర నాగరిక దేశములందేమి అపూర్వసంచలనము గలిగించెను. సుప్రసిద్ధగ్రంథకర్తలును విమర్శకులు నగు ఎ. జి. గార్డినరుగారు "డెయిలీ న్యూసు" పత్రికకు లాహోరు కాంగ్రెసును గూర్చి ఈ తీరున వ్రాసిరి. "లాహోరుకాంగ్రెసు సభ ఏకాశయవిజయమును సూచించుచున్నది. అట్టి యాశయ మేది యనిన, గాంధియే. భారత సమస్యపై గాంధియే అధిష్ఠించియున్నాడని, లాహోరుకాంగ్రెసు సభ సందియమున కెట్టి తావు లేకుండ నిరూపించెను."

మహాత్ముని విజయమును గార్డినరుగారు గుర్తించుటజూడ, దూరదృష్టి గలవారెల్లరకును ఈ సంగతి నిజమని దోపకమానదు.

భారతీయులు గూడ మహాత్ముని విజయమును గుర్తించి, వారి నాయకత్వము ననుసరించి, వారి మార్గమున కెట్టి యభ్యంతరముల గల్పింపకుండుట యవసరము. ప్రస్తుత విషమస్థితిలో బహునాయకత్వమునకు తావుండజాలదు. భిన్నమార్గముల కవకాశ ముండజాలదు. లేబరు మంత్రి యగు రస్సెలు ప్రభువుగూడ విరుద్ధముగ ముచ్చటించి యుండుటబట్టి అన్యసహాయాపేక్షను విసనాడి, భారతీయులు స్వశక్తి మూలమున శాంతిమార్గముల ద్వారా స్వాతంత్ర్యసిద్ధి గాంచుట యవసరమని గ్రహింపవచ్చును. ఇట్టిమార్గములలో దేశమును నడుపుటకు మహాత్మునకన్నను శ్రేష్ఠు లింకొక రుండజాలరు. అట్టితరి వారినాయకత్వమున కడ్డుగలిగించుట దూరదృష్టిగాని వివేకముగాని యనిపించుకొనునా? మహాత్మునకు చేతనయిన సహాయము నలుపవచ్చును. లేనియెడల వైదొలగి యుండవచ్చును. అంతియగాని, మూడవమార్గమునకు ఎడములేదు. కాంగ్రెసును ప్రతిఘటించుటకు గాని, కాంగ్రెసు అధ్యక్షుని, గాంధిమహాత్ముని ధిక్కరించుటకుగాని యిది సమయముగాదు. ఇందుకు బూనుకొనుట సులభమే. కాని, దీనివలన దేశమునకు కలిగెడి నష్టము అమితము. ప్రజాశయప్రతిపక్షులకు కలిగెడి లాభ మపరిమితము. ఈసమయమున లాయడు జార్జిప్రభృతులు ఇంగ్లండులో చెలరేగుచున్నారు. డెయిలీ మెయిలు పత్రికకొక వ్యాసమును వ్రాయుచు వీరు ఇండియా మంత్రిగారిని, బాల్డువినుగారిని, ఇర్విన్ప్రభువుగారిని ఇచ్చవచ్చినటుల దూరి, ప్రస్తుత దుస్థితికి వారే కారకులని సూచించిరని వార్తలు దెలుపుచున్నవి.

మార్నింగుపోస్టు పత్రిక వీరు వా రనుభేదము లేక హిందూదేశముపట్ల సానుభూతి జూపెడివారెల్లరను నిరసించుచున్నది. రస్సెలు ప్రభువునుమాత్రము కొనియాడుచున్నది. మితవాదులను గూడ ఈపత్రిక నిందించుచున్నది. వీరుగూడ మదరాసులో గూడి అందరాని కోర్కెల గోరినందులకు దూషించుచున్నది. నిర్బంధప్రయోగమునకు అధికారులను పురికొల్పుచున్నది. వింటరుటనుగారు తక్షణ నిర్బంధ ప్రయోగమును బలపరచుచున్నారు. కాని నిర్బంధప్రయోగము, స్వాతంత్ర్యవాంఛ నెన్నటికిని అణచివేయ జాలదని తెలిసిన విషయమే. ప్రజలు గాంధిమహాత్ముని యండ జేయుట కింతకన్నను అనుకూలసమయ ముండజాలదు. ఈ వారపు యంగుఇండియా పత్రికలో వ్రాయుచు మహాత్ముడు కాంగ్రెసుపట్ల ప్రజలు నిర్వహింపవలసిన ధర్మమును చక్కగ తెలిపెను, వ్యాససంగ్రహము నిదివరకు ప్రచురించి యుంటిమి. శాంతపద్ధతుల గూర్చి మహాత్ముడు మరింత పట్టుదల జూపుచున్నాడు. శాంతిసాధనములను విడనాడవల దని మహాత్ముడు మరల ఎచ్చరించెను. శాసనసభలబహిష్కారమును గూర్చి వ్రాయుచు, వీనియందు నమ్మకము గలవారు శాసనసభలకు బోయి పాటుబడవచ్చుననియు, కాంగ్రెసు సభ్యులు మాత్రము వీనియందు ప్రవేశించి వీని గౌరవమును పెంపుజేయవల దనియు మహాత్ముడు విన్నవించుచున్నాడు.

దురదృష్టవశమున శాసనసభలను స్తంభింపజేయుటకై వానిలో ప్రవేశించిన కాంగ్రెసుసభ్యులు కొందరు, వీనిమోహమున దగుల్కొని వీని సేనమయమునందయినను విసనాడగూడదని తెలుపుట మిగుల శోచనీయము. దీనినిబట్టి శాసనసభలు వ్యాపింపజేసిన వ్యామోహమెంత బలవత్తరమయినదో, గ్రహింపవచ్చును. రిస్పాంసివు సహకారపక్షనాయకు లగు డాక్టరు మూంజీగారు జనవరి 18 వ తేదిని ఒక సమావేశమును గూర్చి, నూతనకౌన్సిలుపక్షము నేర్పరచి, ఇంతకుపూర్వము కాంగ్రెసుపక్షము చూపిన నిరోధమును కొనసాగింప నిశ్చయించినటుల, వార్తలు దెలుపుచున్నవి. కాంగ్రెసు ద్వారానే గమ్యస్థానము జేర వీలుగలదని, డాక్టరు మూంజీగా రంగీకరించుచున్నారు. కాంగ్రెసు తీర్మానములను త్యజీకరింపవలదనియు, వీరు గోరుచున్నారు. డాక్టరు మూంజీగారు కాంగ్రెసుపక్షమువారు గాకుండుటచే, వీ రిటుల ప్రకటించుట వింతగాదు. కాని సంపూర్ణస్వాతంత్ర్యవాదులును, కాంగ్రెసు పక్షప్రముఖులు నగు సత్యమూర్తిప్రభృతులు కౌన్సిలుపక్షము నేర్పరుప యత్నించుట, అసభ్యముగ దోపకమానదు. కాంగ్రెసు పేరిట శాసనసభలకు వెడలుచో, కొంతవరకయినను నిరోధమును సాగించుటకు వీలగును. అందుకుమారుగ శాసనసభ్యత్వములకు రాజీనామా నిచ్చి, కాంగ్రెసుసభ్యులు మరల ఎన్నికలకు నిలుచుటవలన, కాంగ్రెసుగౌరవమునకును ఆత్మగౌరవమునకునుగూడ తీరని భంగము కలిగించినవా రయ్యెదరు. శ్రీమాన్ శ్రీనివాసయ్యంగారుగూడ సత్యమూర్తిప్రభృతుల వైఖరిని సమర్థింప జాలకున్నారు. కాంగ్రెసు అభిమాను లెవరును వీరి వైఖరి నామోదింపరని నమ్మెదము.

వ్రతము చెడినను ఫలము దక్కదనునటుల, శాసన సభలలో ప్రవేశించు సంపూర్ణ స్వాతంత్ర్యవాదులను మితవాదు లెదుర్కొని, యోడింపవలయుననియు, కేల్కారుగారి మొరలనుగాని, జమ్నాదాసు మెహతాగారి మొరలనుగాని ఆలకింపగూడదనియు, అధినివేశ స్వాతంత్ర్యమా సంపూర్ణస్వాతంత్ర్యమాయను సారాంశముపై మితవాదులు ఎన్నికలలో పోరాడవలయు ననియు, సెతల్వాడుగారు ఎచ్చరించిరి. కౌన్సిలులలో ప్రవేశింపదలచువా రయినను, సమానవేదికపై గూడెదరనునాశ కవకాశము

గనుపించదు. అందుచే శాసనసభలను బహిష్కరించి, కాంగ్రెసు సందేశమును నిర్వర్తించుటయే యుత్తమ ధర్మమని, పరిస్థితులు తేటపరచుచున్నవి. సాంఘిక వివాదములగూర్చి గాంధి మహాత్ముడు చాటిన ప్రతిక్రియ అమూల్యమయినది. సంపూర్ణస్వాతంత్ర్యము గోరువారెల్లరును, దేశారాధనకు సంబంధించినంతవరకు, హిందువులమని గాని, మహమ్మదీయులమని గాని, సిక్కులమని గాని భావింపక, భారతీయులమని మాత్రమే భావింపవలయునన్నియు ఎవరిమతమును వారనుష్ఠించుటకై దీక్ష బూనుట కిట్టిభావము ప్రతిబంధకము గాదనియు, దేశభక్తికిని నిజమగు మతానుష్ఠానమునకును ఎన్నడును సంఘర్షణము కలుగదనియు, మహాత్ముడు ఎచ్చరించుచున్నాడు. గార్డినరుగారు గుర్తించిన మహాత్మునివిజయమునకు అనుకూల ఘట్టము. గాన, దేశాభీష్టసిద్ధి త్వరలో చేకూరుటకు, కాంగ్రెసు సభ్యులెల్లరును కాంగ్రెసు ఉత్తరువును శ్రద్ధతో నిర్వహించుటకన్నను ఫలప్రదమగు మార్గమింకొకటుండజాలదు.

విదేశవస్త్రబహిష్కారసంఘము

1929 సంవత్సరము మార్చినెల మొదలు డిసెంబరు నెలవరకు, విదేశవస్త్రబహిష్కార సంఘమువారు సలిపిన కృషి మిగుల ప్రోత్సాహకరముగ గనుపించును. నూతన సంవత్సరమున గూడ ఈకార్యము జయప్రదముగ నిర్వహింపబడుచో, సత్వరస్వాతంత్ర్యసిద్ధి కిది యనుకూలింపగలదు. విదేశవస్త్రబహిష్కారము ఎంతత్వరలో జరిగిన, భావికార్యక్రమ మంత చురుకుగ కొనసాగగలదు. బహిష్కారసంఘ ప్రచారమువలన, విశేషప్రబోధము గలిగెను. ఏడు రాష్ట్రములలో పర్యటనము సలుపబడెను. జమ్నాలాల్ బజాజ్, దౌలతురాముగార్లు సింధు, పంజాబు, సరిహద్దు రాష్ట్రములలోను, మాలవ్యాగారు సింధురాష్ట్రమునందును, దేశపాండే, దౌలతురాముగార్లు కర్నాటరాష్ట్రమునందును, పర్యటనముసలిపి ప్రబోధము గావించిరి. ముఖ్యపట్టణములలో విదేశవస్త్రవర్తకులతో సభ్యులు సంప్రతించిరి. ఇందువలన అనుకూలఫలము గలిగెను. జిల్లా కాంగ్రెసుసంఘములు తమ రిపోర్టులను, బహిష్కార సంఘమునకు త్వరితముగ నంపకుండుట శోచనీయము. స్థానికస్వపరిపాలనసంఘములు కొన్ని కద్దరుపై పన్ను విధింపకుండుటకును, తమ అక్కరల నిమిత్తము కద్దరునే వాడుటకును, విదేశవస్త్రములపై విధించెడిపన్నును వృద్ధిజేయుటకును సమ్మతించెను. ఏబది యొక్క మ్యునిసిపలు సంఘములును, మూడు జిల్లాబోర్డులును విదేశవస్త్రబహిష్కారమునకు తోడ్పడి యుండుట సంతోషకారణమగుచున్నది. అన్నిరకముల విదేశవస్త్రములలోను 1929 సంవత్సరమున దిగుమతులు 4¼ కోట్లు తగ్గెను. పూర్వపు అయిదు సంవత్సరములలోను, సగటుమీద 6 కోట్ల రూపాయల దిగుమతులు తగ్గెనని తెలియుచున్నది. గత అరు మాసములలో 2¾ కోట్ల రూపాయల వస్త్రముల దిగుమతులు తగ్గెను. ఇది యంతయు విదేశవస్త్ర బహిష్కార సంఘ ప్రచారమునకు ఫలితమని సంఘమువారెంచుటలేదు. ఇతరకారణములు గూడ గలవని వారంగీకరించెదరు. కాని, లాంకుషైరువర్తకుల విలాపము జూచిన బహిష్కారోద్యమము గూడ చాలవరకు తోడ్పడెనని చెప్పవచ్చును. విదేశవస్త్ర బహిష్కారముతోబాటు కద్దరు విక్రయము గూడ విస్తరించెను. నూటికి 50 వంతున అభివృద్ధి గనుపించెను. దాదాపు అరకోటి రూపాయిలవిక్రయ మధికముగ జరిగెను. మార్చి మొదలు సెప్టెంబరు వరకు అన్నిమాసములలోను కద్దరు విక్రయము విస్తరించెను. నూటికి 66 వంతున పెరుగుదల కనుపించెను. కద్దరు ఉత్పత్తిగూడ నూటికి 66 వంతున పెరిగెను. సరియగు కృషి జరుగుచో కద్దరు విక్రయమును ఉత్పత్తియు పెరుగగలదనియు, విదేశవస్త్రబహిష్కారము సుసాధ్య మగు ననియు, నమ్ముటకవకాశము గలదు. విదేశవస్త్రబహిష్కార సంఘము వారు 1930 సంవత్సరమున ఎక్కువ పట్టుదలతో కృషి సలిపి, మహాత్ముని సంకల్ప సిద్ధికి తోడ్పడెదరుగాక యని కోరెదము. నిర్మాణకార్యక్రమావశ్యకతను మహాత్ముడు అనవరతము చాటుచున్నాడు. శాంతిసహితశాసన ల్లంఘనమునకిది యత్యంతావసరమని కోరుచున్నాడు. విదేశవస్త్రబహిష్కారసంఘమువారీ సంవత్సరము ద్విగుణీకృత శక్తితో పాటుబడి, దేశస్వేచ్ఛకు చేయూత నొసగెదరని విశ్వసించెదము.

క్రిమినలు కోర్టులు

1928 సంవత్సరపు క్రిమినలు కోర్టులరిపోర్టు ప్రకారము, క్రిమినలు కోర్టులలో దాఖలయిన కేసుల సంఖ్యచాలవరకు పెరిగెను. పీనలు కోడ్డు క్రింద పరిష్కారము గావలసిన కేసుల సంఖ్య 96893 నుండి 97761 కి పెరిగెను. 203 సెక్షను క్రింద నిరాకరింపబడిన కేసుల సంఖ్య కొలదిగ దగ్గెను. శిక్షవిధింపబడిన కేసుల సంఖ్య దగ్గుటచే, నిరర్థకపు కేసులు దాఖలుపరచున్నవని, హైకోర్టువారును, ప్రభుత్వమువారును గూడ భావించుచున్నారు. పంచాయతి కోర్టులసంఖ్య పెరిగెను. బెంచికోర్టుల సంఖ్యయు పెరిగెను. డిప్యూటీ మేజిస్ట్రేటు, జాయింటు మేజిస్ట్రేటు కోర్టులలో, కేసులు ఫయిసలగుటకు చాలకాలము పట్టుచున్నదని, ప్రభుత్వమువారు భావించుచున్నారు. దెబ్బల శిక్షల సంఖ్య విస్తరించుట శోచనీయము. వీని నసలే దీసివేయవలయు నని కోరుచుండ, ఇట్టి శిక్షల నధికముగ విధించు చుండుట విచిత్రము. జ్యూరీపద్ధతి బాగుగ కొనసాగుచున్నదని, రిపోర్టు దెలుపుచున్నది. జ్యూరీపద్ధతిని ఇతర కేసులకుగూడ విస్తరింపజేసి, న్యాయస్థానములుపట్ల ప్రజలలో విశ్వాసము బుట్టించుట యవసరము. మధుర సెషన్సు జడ్జిగారు మాత్రము జ్యూరీపద్ధతి నెత్తివేయవలయు ననియు, ప్రజ లిందుకు అనుకూలురుగ లేరనియు, రిపోర్టుజేసిరని, తెలియుచున్నది. కాని, వీరి యభిప్రాయము ప్రజాభిప్రాయమునకు విరుద్ధమనుటకు సందియములేదు.

కీ॥ శే॥ సెట్లూరుగారు

మైసూరులో పేరెన్నికగన్న న్యాయవాదులును నాయకులు నగు యస్. యస్. సెట్లూరుగారు విగతజీవులయిరని వినుటకెంతయు చింతించెదము. వీరు కొంతకాలము మైసూరు చీఫ్‌కోర్టులో న్యాయాధిపతిగాగూడ పనిజేసిరి. వీరు చెన్నపురి హైకోర్టులోను, బొంబాయి హైకోర్టులోనుగూడ న్యాయవాదవృత్తి నవలంబించి, ప్రజాహితజీవితమునందు పాల్గొని యుండిరి. వీరికి కాంగ్రెసుపై భక్తి మెండు. లోకమాన్య తిలకువట్ల వీరి కత్యంతగౌరవ ముండెడిది. మైసూరు సంస్థానమునందు, వీరు కాంగ్రెసు ప్రచారమును సలుపుచు, స్వాతంత్ర్యభావమును వ్యాపింప జేయు చుండిరి. వీరి మరణము, మైసూరు రాష్ట్రమునకు తీరని నష్టము గలిగింపక మానదు. వీరి మరణమువలన గుందెడి కుటుంబమువారికిని, స్నేహితులకును, మాసానుభూతి నందజేయుచు, వీరి ఆత్మకు పరమేశ్వరుడు శాంతి నొసగుగాక యని కోరెదము.

సైమను కమిషను రిపోర్టు

సైమను కమిషను రిపోర్టు ఏప్రిలు నెలలోగాని ప్రచురింపబడదని, విదేశవార్తలు తెలిపియుండెను. రౌండుటేబిలు సమావేశము వెంటనే జరుగవలయునని కోరుచున్నవారి కీవార్త ఆశాభంగము కలిగింపకమానదు. సైమనుకమిషను రిపోర్టు ప్రచురింపబడిన పిమ్మటగాని, రౌండుటేబిలు సమావేశము గూడజాలదు. భారతశాసనసభ్యులును మహమ్మదీయ ప్రముఖులు నగు గజ్నవీగారును, డాక్టరు సుహ్రావర్దిగారును, సైమను రిపోర్టు ప్రచురింపబడిన వెంటనే రౌండుటేబిలు సమావేశమును కూర్పగూడదనియు, అక్టోబరు నెలకు పిమ్మట నిట్టి ప్రయత్నమును చేయవచ్చుననియు, గోరుచు ప్రకటించిరి. ప్రస్తుతస్థితి బట్టి చూచిన, క్రొత్త ఎన్నికలు జరుగునప్పటికి చాలకాలము పట్టునని తోపగలదు.

అసెంబ్లీబాంబు అభియోగము

ఆసఫ్ అలీగారి వాదన ముగియుట

లాహోరు, జన 10:—అసెంబ్లీ బాంబు అభియోగములో దత్తుగారి తరఫున వాదించుచున్న ఆసఫ్ అలీగారు తమ వాదనను నేటితో ముగించిరి. వారివాదనకు జవాబొసంగుటకై ప్రభుత్వన్యాయవాదిని న్యాయమూర్తులు కోరక, తమతీర్పును నిలిపి పెట్టిరి.

దత్తు నిరపరాధి

దత్తు నిరపరాధియని నిరూపించుటకు ఆసఫ్ అలీగారు ప్రయత్నించిరి. క్రిందికోర్టులో నొసంగిన వాఙ్మూలములో నిందితులు 'మేము' అను పదమును వాడియుండిరి కాని యాపదము దత్తునకుగాక, వారి కాపలాగానున్న యొకానొక సింహునకు వర్తించును. ఓబ్రయన్, పోభాసింగలసాక్ష్యము నమ్మదగి యుండలేదు. ఓబ్రయన్ దత్తు తెల్లనివాడనిమది యుండెను. అతడేమోసలంపు దత్తు బాంబు విసురుటను పోల్చి సింగు జూచియుండలేదు. పెనుతలంపులతో నిందితులు బాంబులను విసిరియుండిరని ప్రాసిక్యూషనువారు నిరూపింపలేకపోయిరి.

రాజకీయాభియోగములలో కఠినశిక్షలవలన లాభము లేదు

రాజకీయ యభియోగములలో కఠినమైనటువంటి శిక్ష విధింపబడుటవలన, అసలు శిక్షలు విధించుటలో గల యుద్దేశము నెరవేరజాలదు. ఈయభియోగములో నిందితులకు మిక్కిలి కఠినమైనశిక్ష విధింపబడుటవలన, వారియెడ నెల్లరకు సానుభూతి కలిగినది. వారిజయధ్వను లెల్లరిచే నుచ్చరింపబడుచున్నవి.

న్యాయమూర్తి ఫోర్డుగారు:—ఇటువంటి యభియోగములలో స్వల్పశిక్షవిధింపబడినచో తప్పభిప్రాయముల వలవరచుకొన్నవారలు తిరుగా నిటువంటి నేరముకు [illegible] ప్రయత్నింపవచ్చును. (అ. ప్రె.)

హేగుసప్తపరిహారసభలో వ్యవహారమంతయు సమముగ కుదిరెననియు నిందు సభసమావేశము గుననియు స్నోడనుగారు దెలిపిరి.

విదేశవార్తలు

లాహోరు కాంగ్రెస్

ఏ. జి. గార్డినరుగారి ప్రకటనము

లాహోరు కాంగ్రెసు గాంధిగారి ఆధిక్యమును నిస్సంశయముగ నిర్ధారించినది

(బీము సర్వీసు)

లండన్, జనవరి 11:—ఏ. జి. గార్డినరుగారు లాహోరు కాంగ్రెసు తీర్మానముల ప్రాముఖ్యమును గూర్చి డెయిలీ న్యూసు పత్రికలో చర్చించుచున్నారు. తత్సందర్భమున లాహోరుకాంగ్రెసులో గాంధిగారి అఖండవిజయము ప్రకటితమాయెను. భారతదేశసమస్యలో గాంధిగారి ఆధిక్యము నిస్సంశయముగ కాంగ్రెసు తీర్మానములు చాటుచున్నవి. గాంధిగారిమాట సాగుచున్న దనిరి.

భారతదేశోపద్రవము

లాయిడ్ జార్జిగారి లేఖ

(బీము సర్వీసు)

లండన్, జనవరి 11:—సోమవారమునాడు డెయిలీమెయిలుపత్రికలో 'భారతదేశోపద్రవ' మనుశీర్షికతో ఒకవ్యాసమును వ్రాసెదరట. పెన్న, బార్కెన్‌హెడ్, ఇర్విను ప్రభువుగార్ల బలహీనమగు విధానమే ఇండియాలో ఉపద్రవమును దెచ్చిపెట్టుచున్నదని తెలుపునట.

రస్సెలుగారు మొదట జెప్పినదే నిజము

భారతమితవాదుల ఆందోళనము

మార్నింగుపోస్టుపత్రిక రస్సెలుగారి కుక్కకూతతో పోల్చుట

(బీము సర్వీసు)

లండన్, జనవరి 11:—రస్సెలుగారు మొదట ఇచ్చిన ఉపన్యాసమే నిజమని మార్నింగుపోస్టు ఇంకను వాదించుచున్నది. తన హెచ్చరికలు కొందరిపట్ల అతిగానే అట్లు వక్కాణించు చున్నది. మద్రాసులో మితవాదులు ఎవరో కొందరు విలపించినందుకు నిందించుచున్నది. రస్సెలుగారి ఎక్కువ శ్రావణమువలన పెట్టిన కేకలకంటె మద్రాసులో కూడిన మితవాదులగోల ఎక్కువ హానికరముగా నున్న దనుచున్నది. రస్సెలుగారి యుపన్యాసమును ఖండించుకొని మితవాదులు ఉరచుటచే బ్రిటిష్‌ప్రభుత్వమువారు కలవరపడుచున్నారు. భారతదేశ సమస్యనుగూర్చి రస్సెలుగారు తనకుక్క కూతవలెనే విచారవిముక్తులైనను, ఆ విషయము కొందరు గవర్నరుల మంత్రుల అంగీకారము లేనిదే అట్టి యుపన్యాసమును గావింపరాదనుచున్నది.

నూతన భారతదేశ కార్యాలయము

పార్వశాస్త్రము తెరచుట

(రూటరు)

లండన్, జన 11:—రూపొందుచున్న లండనులో క్రొత్తగా నిర్మింపబడు భారతదేశకార్యాలయమును సార్వభౌముడు తెరచుటకు, వైద్యులసలహామీదట రాజాగారు తెరచుట లేదట. కాని ఎట్టియభ్యంతర ముండదనుకొనుచున్నారు.

భారతదేశీయమహాజనసభ

స్వాతంత్ర్య తీర్మానము

విండ్సర్ ప్రభువు నిర్భంధవిధానము నవలంబింపవలెననుట

(రూటరు)

లండన్, జనవరి 11:—వన్‌జేన్ షైమ్సు పత్రికలో భారతదేశీయ మహాసభా తీర్మానమునుగూర్చి 1919-1921 దుస్థితి మరల ఇండియాలో ఏర్పడకుండ తగుచర్యలను ప్రభుత్వమువారు దీసికొనవలెనని వ్రాయుచున్నారు. ఈ సందర్భమున గాంధిగారిని అరెస్టు చేసిన కిమ్మటి అసహాయోద్యమము ఇండియాలో అంతరించెనని తెలుపుచున్నాడు.

ప్రాపంచిక సైకిలు యాత్ర

(రూటరు)

లండన్, జనవరి 11:—1924 ఫిబ్రవరి 2 వ తేదీని ఢిల్లీ నుండి ప్రపంచమునంతను చుట్టివచ్చుటకు బయలుదేరిన పార్శీ వ్యక్తి దేవారును అను నాతడు పేరూనుండి సెప్టెంబరులో న్యూయార్కుకు వచ్చెనట. క్యాన్ ఫ్రాన్సిస్కో జపాను కు బయలుదేరెను. ఢిల్లీకి 18 నెలలలో పోగలరట.

లండను నూతన ఆఫ్ఘనుమంత్రి

షావాలీఖానుగారు

[వైర్లెస్]

రుగ్బీ, జనవరి 11:—నిన్న నాదిర్‌ఖానుగారి సోదరుడును నూతన లండను ఆఫ్ఘనుమంత్రియునగు షావాలీఖానుగారు లండనుకేగిరి. కాబూలుమంత్రిగ నియమింపబడిన మకోమకీగాలీయనను కలిసికొనెను. మరికొందరు స్నేహితులు గూడ కలిసికొనిరి.

నూతన ఆఫ్ఘనుప్రభుత్వము ఆఫ్ఘనిస్థాను ఇరుగుపొరుగు అగు రష్యాయూ బ్రిటిషుప్రభుత్వమువారితోను స్నేహమును అపేక్షించి మంచిసంబంధములను ఏర్పాటుచేసికొన గోరుచున్నామని ఆఫ్ఘను మంత్రి తెలిపెను.

ఈజిప్టు పార్లమెంటు ప్రారంభము

(వైర్లెస్)

రుగ్బీ, జన 11:—నేటియుదయమున ఈజిప్టు పార్లమెంటును రాజా తెరిచెను. రాజాగారి యుపన్యాసమును నహాస్ పాషాగారు చదివిరి. 'త్వరలోనే బ్రిటిషు ఒడంబడిక మూసలు పార్లమెంటు ఎదుట పెట్టబడును. మరల రాజ్యాంగ సంస్కరణములు జరుగును. వాటికలితమును గూడ తెలిపెదము. ఆ కిమ్మట పార్లమెంటు తన వ్యవస్థను తెలుపుట కవకాశముండును. అది స్నేహభావముతోనే సర్వులు జరుగును, అని ఆ యుపన్యాసమున తెలుపబడెను. ఆ ప్రకటనమును సభవారు ఆమోదించిరి.'

అంతర్జాతీయ తగవులు

శాంతిసాధనములచేతనే పరిష్కరించుకొనెదము

యుద్ధమును బహిష్కరించెదము

56 దేశముల ప్రకటనము

(వైర్లెస్)

రుగ్బీ, జనవరి 12:—హెండర్‌సన్‌గారి లేఖను బ్రిటిషుప్రభుత్వమువారు ఆమోదించుచు ఇట్లు తెలుపుచున్నారు. 56 దేశములు యుద్ధమును బహిష్కరించి అంతర్జాతీయ తగవులను పరిష్కరించుకొనెదమని ప్రకటించెను.

ప్యారిస్ ఒడంబడికయు జాతిసమితి ఒడంబడికయు పరస్పర సంబంధము గలవని గ్రహింపవలెనని. యుద్ధవారోలు మొదలు జలాంతర్గాములకు పరిమితికి బ్రిటిషుప్రభుత్వము వారు నిర్ణయించిరి. ఇన్నిటన్నటి వరకు ఇన్ని సంకేతముల ప్రకారము హెకరే యుండవలెనని నిర్ణయింపబడెను. అప్పుడే సందియములు తీరును. జపాను ప్రతినిధి రాంకెన్‌డొనాల్డుగార్లు మరల నావికపరిమిత సభలో రాబోవు విషయములను చర్చించిరి.

పారిశ్రామిక పరిస్థితులు

థామస్‌గారు

(వైర్లెస్)

రుగ్బీ, జనవరి 11:—వర్తకము చాలకాలము మందగించుటచే ఈ జనముల దబ్బు తగ్గినది. వారికి బయలుగూడ పూర్వమువలె పుట్టుటలేదు. ఇప్పుడున్నకో బ్యాంకర్లు వ్యాపారమునకు తోడ్పడెదమనుచున్నారు. అయితే వ్యాపారులుగూడ తమ క్రికరణశుద్ధని జూపవలెననుచున్నారు. వ్యక్తులు వ్యాపారము చేయదలచినను బ్యాంకులు సహాయమునర్చునట. ఈ విషయములో ఇంగ్లండుబ్యాంకువారు తెంతయు తోడ్పడి రనిరి.

సామర్థ్యమును కలుగజేయని విషయములలో ప్రభుత్వమువారు దబ్బును ఖర్చుపెట్టరు. స్వయంసహాయము లేనిదే ప్రభుత్వమువారు సహాయముచేయరు.

సామ్రాజ్యము అభివృద్ధిగావలసిన అవసరమున్నది.

బ్రిటిషు నౌకాశ్రయములు, ఇనుపదారులు రేవులు అభివృద్ధి చేయబడును. చవుకగ విద్యుచ్ఛక్తిని ప్రవేశపెట్టుటకు వీలగును. దానివలన లాభమున్నదని తోచినపుడు ప్రతివిషయమును అభివృద్ధిచేతురు సాధ్యమైనంతవరకు ప్రోత్సాహము నొసగెదము. ఎగుమతివర్తకమును గూర్చి ఆలోచింపవలసియున్నది. ఈ విషయమును ప్రభుత్వమునకు వదలిపెట్టినచో లాభము లేదు. ప్రభుత్వము చేయగలపని చాల స్వల్పము. పారిశ్రామికులే ఎక్కువగా తోడ్పడగలరు. వర్తకమునకు కాంటిపరిస్థితులను విదేశాంగ కార్యాలయమువారు ఏర్పాటు చేయునటుల జెప్పిజూచెదను. వారటులనే యొనర్పుల జూచెదను. సామ్రాజ్యాభివృద్ధికై పాటుపడుటకు అందరికిని హక్కుగలదు. అది ఒక్క తెగ ఒక్క పక్షమునకు చెందినది గాదు. ఈ సంగతిని ప్రభుత్వమువారు అంగీకరించిరి. వర్తకములోగూడ కొంతవరకు ప్రతినిధు లుండవలెను. కొలంబియా, పెరిషియా, స్విట్జర్లండు, బ్రెజిలు, అర్జంటయినలో వర్తకరాయబారములను మరల నియమింపబోవుచున్నారము. వీనిండులో క్రొత్త ఉద్యోగులను నియమించుచున్నారు. ఈజిప్టు, చీనా, కనడా, దక్షిణ ఆఫ్రికా, తూర్పు ఆఫ్రికా, న్యూజిలండులలో నున్న వర్తకరాయబారుల పరిస్థితులను మరింత యభివృద్ధిచేయుచున్నారము. దక్షిణ అమెరికాకుపోయిన ఆర్థికవిచారణ సంఘము జయప్రదమాయెను. కాన ఇంతదేశములకు గూడ అట్టిసంఘములను బంపెదమని థామసుగారు తెలిపిరి.

ఇరాకు దక్షిణసరిహద్దులలో అల్లరి

బ్రిటిషు విమానములు

(రూటరు)

లండన్, జన 10:—కొన్ని సంవత్సరములనుండి ఇరాకు సరిహద్దుపై దాడిచేయుచున్నట్టియు, విప్లవకారుడని పేరుగాంచినట్టియు పెయిసులుదావిషు అనువానిని బ్రిటిష్‌వైమానికులు సాయుధశకటములలో పోయి పట్టుకొనిరి. నిషు డీకదు పనిపోయునని తప్పుగా ప్రకటించిరి. ఇప్పుడితనిని జస్రాదగ్గర షెయిబా వైమానికశిబిరమున నిర్బంధములో నుంచిరి.

క్రూయిజరుసమస్య

బ్రిటిషు సామ్రాజ్యమునకు 70 క్రూయిజరులు కావలెనని ఇదివరలో తెలిపియుండిరి. కాని ఇప్పుడు రాజకీయసంబంధము బాగుండుటచేతను ప్యారిస్ ఒడంబడికచేతను 70 క్రూయిజరులు అవసరము లేదనియు 50 చాలుననియు తీర్మానించిరి. 1936 వరకు 50 క్రూయిజరులనే యుంచెదరు. ఇది ఇతరులు నియమించుకొను పరిమితినిబట్టి యుండునట.

టాల్కీసినిమాఫిల్ములను తయారుచేసి అమెరికాలోను, ఇతర ప్రపంచమునకును సప్లయిచేయుటకు ఇంగ్లీషు ఫిల్ముకంపెనీవారు (టాల్కీఫిల్ములను తయారుచేయు కంపెనీ) అమెరికనుకంపెనీతో ఒడంబడికను జేసికొనిరి. బ్రిటిషువ్యక్తులే ఫిల్ములను తయారుచేసెదరు. ఇంగ్లండులోనే జేసెదరు. అక్కరలని తోచినచో అమెరికనులతో కలసి తయారుచేయుటగూడ సంభవించును.

ఫ్రెంచి బ్రిటిషు ప్రభుత్వమువారు వైమానిక ప్రచారములో కలిసి పనిచేసెదరట.

భారతదేశ ఆర్థికాభివృద్ధి

సర్ బ్యాసిలుబ్లాకెటుగారు

(రూటరు)

లండన్, జన 10 — బ్రిటిషు భారతవర్తకులు ఎక్కువ సహాయముతో ప్రవర్తించవలెననియు ఇదివరకే ఇండియను కొట్టులందు బ్రిటిషువర్తకాధిక్యత తగ్గినది కాన వర్తకులు ఇండియాకేగి అచట భారతవర్తకులను కలిసి వర్తకపరిస్థితులను పరిశోధింపవలెనో, వస్తువులను ఇండియా ఐశ్వర్యముతో తులదూగుకొలది బ్రిటనుకే వర్తకరాజ్యమగును, రాచకీయ కూడ్యమగును, ఎంతయు లాభకరమనిరి సర్ బ్యాసిలు బ్లాకెటు గారు లండనులో భారత చిత్రకళా సంఘము ఎదుట దెలిపిరి బ్రిటిషు భారతవ్యాపారులును, యజమానులు పనివాండ్రను ఎక్కువ సహకారముతో మెలంగిన ఇండియాకే లాభమని కీర్తింపబడు ప్రభువసెన భారతదేశము సకలైశ్వర్య సంపదతో తులదూగుచుండవలెనని బ్యాసిలుగారితోబాటు కీర్తించు ప్రభువు ఆశీర్వదించెను

ఉత్తరస్పెయినులో శీతలము

ప్రథమము 15 వేల చీనా ప్రజలు చనిపోయియుందురట

(రూటరు)

లండన్, జనవరి 10 — ఏనాలో ఉత్తరస్పెయినులోను వాయువ్యపరగణాలయందుగను శీతవాతము ప్రచండముగ వీచుచున్నదట దానివలన అధమము 15000 మంది చీనావ్యక్తులైన చనిపోయియుందురని పెకింగు వార్తలు దెలుపుచున్నవి

స్కాట్లండి సేవియా, బ్రిటిషురేవులకు ఎగుమతియగు బొగ్గుకు పోటీలేకుండను ధరలు న్యాయముగ నుండునటులను పోలెండు బొగ్గుయజమానులును మరియు బొగ్గుగనుల వర్తకసంఘము వారును ఒడంబడికను చేసికొనిరి

లండనులో బీదలు నివసించు గూడెములను శుభ్రముచేసి ఆరోగ్యముగ నుంచుటకు 9000000 పౌనులను ఖర్చు పెట్టుటకు ఏర్పాటు చేసిరి ఈ విషయమై బిల్లుగూడ పార్లమెంటులో రానున్నది.

వైద్యమంతయు 2 అంగుళముల పెట్టెలో నిమిడియున్నది

జాంబక్ - బాధనుతొలగించి, విషపురుగులను నశింపజేసి, నూతనచర్మమును వృద్ధిచేయగలదు

మీరు యింటిలోనున్నను పనులలోనున్నను, వ్యాయామములయందుగాని లేక యుద్ధములయందున్నను అపాయము సంభవించును గాయములు, కాలినపుండ్లు మంట, వాపు మున్నగువాటిని జాంబక్ తక్షణమే కుదుర్చును

ఈ గొప్ప యౌషధము గాయములను మాన్పుటయేగాక, దీనిమంచి ప్రశాంత ప్రవరుని కట్టును జాంబక్‌నకు స్వభావసిద్ధముగా గొప్ప ఓషధీసంబంధమైన గుణము గలదు కాన సమస్త విషజంతువులను నశింపజేసి, రక్తనాళములలోనికి ప్రవేశింపకుండ చేయుగలదు ఇటుల జాంబక్ చెడురక్తమును చెరిపియుక, త్వరితముగ కుదిరి నూతనచర్మము వృద్ధిచెందును

రసాయన శాస్త్రానుసారముగ కొన్ని గొప్పవిలువగల ఓషధులందు మిళితము చేయబడి దివ్యగుణములు చేరలేని పూటివ్వాబడును. యిూశీతోష్ణ స్థితులను నిర్ణయముగ యెదుర్కొని, చర్మమును పరిశుభ్రపరచుటలో ప్రామాణికమైనది రెండంగుళముల పెట్టెలో "శస్త్ర వైద్యము" అనునామధేయము దీనికొసగియున్నది

ఏక్జిమా, బ్రణములు పెదవిపగుళ్లు, తామర, మంటలు, విషపుల్లనైన వ్రణములు, కాలినపుండ్లు, నొప్పులు, మూలవ్యాధి, వడదెబ్బ, చాలిగాల్లి, తరుగుటాట్టు మొదలైనవాన్నిటియందు జాంబక్ మాత్రమే 30 సంవత్సరములనుండి కుదుర్చుచున్నది అన్ని మందులషాపులలో దొరకును కాని మీరు యిందనుంచి కొనుటకు ధర ఒకరూపాయి, లేక పెద్దపెట్టె రు 2-4-0

JAMBUK,

ఏజంట్లు — దాదా అండు కో,

చైనాబజారురోడ్డు-మద్రాసు

స్థానిక వార్తలు

ఆసెంబ్లీ ఎన్నిక:— సర్ సి. పి. రామస్వామి అయ్యర్ గారు సామ్రాజ్య శాసనసభకు అభ్యర్థిగా తంజావూరు తిరుచునాపల్లి నియోజకవర్గము తరపున నిలిచెదరు. (ఆ. ప్రె.)

తపాలానోటీసు:— రేపు 14 వ తేదీ సంక్రాంతిపండుగ అగుటచే తపాలా ఆఫీసులకు సెలవుదినముగ పరిగణింపబడును. తపాలా ఆఫీసుల కార్యములు ఆదివారమునాడు జరుగునట్లు జరుగును.

మద్రాసు శాసన సభ ఎన్నిక:— మద్రాసు శాసనసభ ఎన్నికకు శ్రీ కరంతుగారు రాజీనామా నొసగుటచే ఖాళీ పడిన స్థానమునకు బి. శివరావుగారు ద. కనరా నియోజకవర్గము తరపున అభ్యర్థిగా నిలిచెదరు. (ఆ. ప్రె.)

ప్రథమ ఆంధ్రయోగవ్యాయామ మహాసభ:— శ్రీమత్ కువలయానందగారు "యోగమీమాంస" పత్రిక సంపాదకులు పై మహాసభకు అధ్యక్షత వహించుటకు దయతో అంగీకరించిరని ఆహ్వానసంఘ కార్యదర్శి యక్కంటిసింహాగారు తెలుపుచున్నారు.

మద్రాసు శాసనసభ ఎన్నిక:— శ్రీయుత సి. ఓబిరెడ్డిగారు మద్రాసు శాసనసభ సభ్యత్వమునకు రాజీనామా నొసగుటచే ఖాళీపడిన స్థానమునకు మరల ఎన్నికయందు శ్రీయుత టి. లక్ష్మారెడ్డిగారు బి. ఏ. అనంతపురం జిల్లాబోర్డు అధ్యక్షులు జిల్లానుండి అభ్యర్థిగా నిలుచునట్లు తెలియుచున్నది.

రాకపోకలు:— మద్రాసు గవర్నరు గారు మిలిటరీ సెక్రటరీ, ప్రైవేటు సెక్రటరీ గార్లతో నేటి ఉదయమున వేలూరునుండి మద్రాసుకు వచ్చిరి.

ఆ. కార్నను స్మిత్తుగారు మద్రాసు కార్పొరేషను కమిషనరు నేటి ఉదయమున ఊటకమండలమునుండి మద్రాసుకు వచ్చిరి

డి. బి. బొబ్బిలి మునిస్వామి నాయుడు, యం. యల్. సి., సి. గోపాల మీనన్ యం యల్. సి గార్లు నేటి ఉదయమున రాజమహేంద్రవరమునుండి మద్రాసుకు వచ్చిరి.

సర్ సి. పి. పాత్రోగారు నిన్న రాత్రి బొంబాయికి వెళ్లిరి.

సర్ షేక్ రేస్ బార్నరుగారు నేటి ఉదయమున మద్రాసుకు వచ్చిరి.

శ్రీ బి. శివరావు గారు బుధవారము 15 వ తేదీని రాత్రి మధురకు వెళ్లెదరు. తూత్తుకుడి, అంబా సముద్రము, కోయిల్పట్టి మొదలగు నగరములందు దూతనసుగా [illegible] స్థాపించుటకు వీరు ఆహ్వానింపబడి యున్నారు. రాబోవు సుద్దవారము రోజున వీరు మధురలో మధుర సేవ సంఘముయొక్క ప్రారంభోత్సవము సలిపెదరు.

పిన్నవి రామకృష్ణ దీక్షితులవారు

పిన్నవి, పల్నాడుతాలూకా

గంటూరుజిల్లా, పల్నాడు, వల్లెపల్లి, నరసరావుపేట, వినుకొండ తాలూకాలలో స్వధర్మాచరణమును బోధించి వేదపాఠశాలలు స్థాపించి వేదవిద్యను వృద్ధిచేయుచున్న శ్రీ దీక్షితులు అనారోగ్యముగా ఉండి శ్రౌతాగ్నులను ఆత్మారోపణ చేసి యత్యాశ్రమమును స్వీకరించియున్నారు. ఆహారము పుచ్చుకొనుటలేదు. తెలివిగా నున్నారు. వయస్సు సుమారు 80 సంవత్సరములు పైగా ఉండును. రోజులలో నున్నారు గనుక చూడదలచినవారు వెంటనే దర్శింపవలయును.

బాల్యవివాహ నిరోధచట్టము

మహారాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టబడును

బాల్యవివాహనిరోధచట్టము తిరువాన్కూరు సంస్థానము ప్రవేశపెట్టబడుటకు తిరువాన్కూరు శాసనసభలో శ్రీయుత . మీనను గారు . ఒక తీర్మానము ప్రతిపాదించెదమని ను గావించియున్నారు.

ఆంధ్రసభ్యుల రాజీనామాలు

శ్రీయుత చావలి రామ సోమయాజులుగారు
బి. ఏ., బి ఎల్., కాకినాడ

వీరు ఈ నెల 10 వ తేదిని శాసనసభ్యత్వమునకు రాజీనామా నిచ్చిరి

బారిష్టరు కె వి ఆర్. స్వామినాయుడు,
బిక్కిని వెంకటరత్నం చౌదరిగార్లు తూర్పుగోదావరి

రీ సెటిల్మెంటు కమిటీ నివేదిక యీనెల 15 వ తేదీకి సిద్ధముగును దానిమీద సంతకములు చేసిన వెంటనే వీరిద్దరును కూడ రాజీనామాలను పంపెదరని తెలియుచున్నది

సి ఓబిరెడ్డిగారు - అనంతపురం

వీరు యీ నెల 8 వ తేదీని శాసనసభ్యతకు రాజీనామాను పంపిరి

ఇతరసభ్యుల రాజీనామాలు

సి. దొరసామి అయ్యంగారు, చిత్తూరు

వీరు భారత శాసనసంఘసభ్యతకు రాజీనామాను పంపిరి

నందకిశోరదాసుగారు - బాలసోరు

ఉత్కళ రాష్ట్రీయ కాంగ్రెసు సంఘమువారి ప్రకటన ననుసరించి వీరు రాజీనామాను పంపిరి

వంగరాష్ట్ర శాసనసభ

లోకనాథ ముఖర్జీగారు స్టేటు కౌన్సిలు సభ్యతకు రాజీనామానిచ్చిరి. అనంతేంద్రనాథఘోష్, ప్రతూలుగంగూలీ, శరత్‌చంద్రబోసు గార్లు వంగరాష్ట్రశాసనసభ్యతకు రాజీనామా నిచ్చిరి ఈశాసనసభ సభ్యులలో 28 మంది రాజీనామాలనిచ్చిరి కుమార శంకరరాయిగారుగూడ స్టేటుకౌన్సిలు సభ్యతకు రాజీనామా నిచ్చిరి

బీహారు రాష్ట్రము

శర్వేశ్వరప్రసాద్ సింహాగారు ప్రాంతీయశాసనసంఘ సభ్యతకును రాయ్ బహదూర్ ... శ్రీ కృష్ణసింహాగార్లు బీహారు శాసనసభకును రాజీనామాలను పంపిరి

మధ్యరాష్ట్రములు

డాక్టరు ఖేరు, రావుబహదూరు కేల్కరుగార్లు మున్నగు 11 మంది యిదివరకే రాజీనామాల నొసగిరి వీరు 11 మందియును పైవిల్లో మరల నిలువబడలేదు. మధ్యరాష్ట్రములో ఇక వార్తనుబట్టి రాజీనామాల నివ్వవలసియున్నది

భారత కాంగ్రెసు సంఘమువారి ప్రకటన

"ఇంతవరకు భారత శాసనసభలకును రాష్ట్రీయ శాసనసభలకును 66 మంది రాజీనామాలను పంపిరి వంగరాష్ట్రమున 26 గురు రాజీనామాలను పంపిరి

భారతశాసనసభకు పండిత మోతీలాల్ నెహ్రూ, ఎస్ శ్రీనివాసయ్యంగారు, షెర్వానీ, టంగుటూరి ప్రకాశం, సి దొరసామయ్యంగారు, లాలా హంసరాజ్, రఫీ అహమదు కిద్వాయీ, శ్రీశచంద్రదత్త, వరహాగిరి జోగయ్య పంతులు, ద్వారకప్రసాద మిశ్ర ఆర్. కె షణ్ముఖం సెట్టిగార్లు రాజీనామాలనిచ్చిరి

స్టేటు కౌన్సిలుకు మహేంద్రప్రసాదు, వేమవరపు రామదాసు పంతులు, సేటు గోవిందదాసు డాక్టరు యు రామారావు, రామ ప్రసాద ముఖర్జీగార్లు రాజీనామాల నిచ్చిరని భారతకాంగ్రెసు సంఘమువారు ప్రకటించిరి (ఆ ప్రె)

ఐక్యరాష్ట్ర యూనియను కాంగ్రెసుకార్యసంఘ సమావేశము

సెక్టెంబ్యాదు, జనవరి 11:— అఖిలభారత ట్రేడు యూనియను కాంగ్రెసు కార్యనిర్వాహక సంఘ సమావేశము సెక్టెంబ్యాదులో జనవరి 19 వ తేదిని జరుగును. కాంగ్రెసునకు చేరియున్న సంఘములన్నియు ప్రతినిధులను ఈసమావేశమునకు పంపవలయునని కార్యదర్శిగారు ప్రకటించుచున్నారు.

నోటీసు

చిత్తూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 379 Of 29.

వాది:— బొలూరు నరశింహ్మలు శెట్టి.

ప్రతివాదులు:— మాల కృష్ణుడు వగైరా.

వాది ప్రతివాదులపై రిజిస్టరు అంషమాను పత్రం బాకివసూలు, 410-0-0 రూపాయలకు దావాచేసి వాయిదా 27-1-1930. కు వేసియున్నారు. సదరు వాయిదాకు ప్రతివాదులు హాజరుకాకపోయిన యెడల, ప్రతివాదులను యెక్స్ పార్టి చేసి, వాదికి డిక్రి ఇవ్వబడునను సంగతి, యిందువల్ల క్రింది రీతిగా తెలియచేయడ మయినది.

చిత్తూరు, 16-12-29. } సి. శ్రీనివాసయ్యా, వాదితరపు అడ్వకేట్.

రాజకీయ నిర్బంధితుల దురవస్థ

పండిత జవహర్లాల్ నెహ్రూగారి ప్రకటన

అలహాబాదు జనవరి 11 - కాంగ్రెస్ మహాసభాధ్యక్షులు యీ క్రింది ప్రకటనను గావించుచున్నారు.

కొలది మాసముల క్రింద లాహోరులోను ఇతరస్థలముల యందును రాజకీయనిర్బంధితులు చేసిన నిరశనవ్రతములవలన ప్రజలదృష్టి రాజకీయ నిర్బంధితులపై మరలినది. ప్రజలకు గలిగిన కోపమును శాంతపరచ వారి స్థితిగతులను విచారించుటకు ప్రభుత్వమువారు ఉపసంఘములను ఏర్పాటు గావించిరి రాజకీయ నిర్బంధితుల స్థితిగతులను బాగుపరిచెదమని ఆశీర్వచనముల నన్ను చెప్పిరి. ప్రభుత్వమువారు యేదో కొంత చర్య గైకొందురని ప్రజలు తలచుచుండిరి కాని ప్రభుత్వమువా రేమియు చేయరైరి. తామే యేర్పాటు గావించిన సంఘముల సిఫారసులనుగూడ పాటింపరైరి. నిరశనవ్రతము ప్రారంభించినందులకు లాహోరి ఖైదీలు శిక్షింపబడిరి సంయుక్తరాష్ట్ర ప్రభుత్వము వారిచే నేర్పరుపబడిన చెరసాల విచారణసంఘమువారు యీ ఖైదీలు ఇప్పటికన్న బాగుగా చూడబడవలెనని సలహా నిచ్చిరి కాని ప్రభుత్వమువారు లక్ష్యపెట్టలేదు.

సచీంద్రనాథ సన్యాల్ స్థితి

సచీంద్రనాథసన్యాలును విడిగానట్టిపెట్టి బేడీలు వేసిరని ఒక చెరసాలా పరిపాలనాధికారి చెప్పెను. ఆరు నెలల ఒంటరిగా నట్టిపెట్టుటచే వానికి మానసికరోగము పుట్టెను. ఆతనితూనిక 24 పౌనులు తగ్గెను. అందులో యీ 8 మాసములలో 6 పౌనులు తగ్గెను. సురేష్ చంద్రభట్టాచార్యగారికి క్షయవ్యాధి పుట్టెను వారు సుల్తాన్ పూరు చెరసాలలో నున్నారని తెలియును అతని తూనిక 30 పౌ. తగ్గినది. రామకృష్ణఖత్రీ, భూపేంద్రనాథ సన్యాల్, రాజ్ కుమార్ సింహా, రామనాథుగారు, చాల ఇబ్బందులు పెట్టబడిరి మనకు చెరసాలలోని సంగతులు పూర్తిగా తెలియుటలేదు. కాని తెలిసినసంగతులవలన ప్రభుత్వమువారు వారిని నానా యిబ్బందులుపెట్టి కసితీర్చుకొనుచున్నారని తెలియుచున్నది. (ఫ్రీ ప్రెస్)

బాపట్ల సబార్డినేటు జడ్జిగారి కోర్టులో

ఇన్‌సాల్వెన్సీ పిటిషన్ నెం 55/1929

పిటిషనర్ (ఋణస్థుడు) — బాపట్ల భగవంతరాయునుగారి కొమార్డు వెంకటరంగయ్యా, బ్రాహ్మణుడు, భూజీవనం, బాపట్ల.

ప్రతివాదులు (ఋణదాత) — బ్రహ్మాండం లక్ష్మీనారాయణ వగైరా

1920 సం॥ 5 వ ఆక్టులోని 14 (3) సెక్షను ప్రకారము పైన తెలుపబడిన పిటీషనుదారుని దివాలా ఇన్‌సాల్వెంటుగా తీర్మానించవలెనందులకై కోరుచు, యీ కోర్టువారికి దాఖలు చేసిన పిటిషను విచారణనిమిత్తమై 25-1-30 తేదీకి వాయిదా వేయబడినదని యిందుమూలముగ తెలియజేయడమైనది

సబ్ కోర్టు, బాపట్ల } వి యస్ వీరాస్వామిఅయ్యర్,
తేది 10-1-30. } ప్రిన్సిపల్ సబార్డినేటు జడ్జి

చిత్తూరు డి॥ ము॥ కోర్టు

O. S. 277 of 29 E P 813 of 24

Between :—

వాది:— తిరుమలశెట్టి

And

ప్రతివాదులు:— పడవేట్టాన్ వగైరా.

నోటీసు

వాది 1 to 10 ప్రతివాదులపై అడమానం డిక్రీ పొంది అమలు జరుపుటలో యేలం నోటీసుకుగాను 15-1-30 తేది వాయిదా వేసియున్నది ఈవాయిదాకు 3, 4, 5, 8, 9 ప్రతివాదులు హాజరు కాకపోయినయెడల 3, 4, 5, 6, 9 ప్రతివాదులను ఎక్స్‌పార్టిచేసి, యేలమునకు ఉత్తరవు చేయబడునను సంగతి, యిందువల్ల తెలియచేయడమయినది.

చిత్తూరు, 19-12-29. } సి. శ్రీనివాసయ్యా, వాదితరపు ప్లీడరు

గంజాం జిల్లా
ఆంధ్ర కాంగ్రెసు సంఘము

వార్షికసమావేశము

గంజాంజిల్లా ఆంధ్రకాంగ్రెసుసంఘముయొక్క వార్షిక మహాసభ మాసెల 19 వ తేది శనివారము సాయంకాలము, బరంపురంలోని ఆంధ్రభాషాభివర్ధనీ సమాజ మందిరములో జరుపబడుటకు నిశ్చయింపబడియున్నది. అత్యావశ్యకములైన విషయములెన్నో చర్చింపబడి తీర్మానింపవలసి యున్నవి. కాన యెన్నికైన ప్రతినిధులును, సభ్యులును, కాంగ్రెసు అభిమానులును ఎల్లరును యిదే నోటీసుగా భావించి తప్పక విచ్చేయ ప్రార్థితులు.

బరంపురం. 8—1—1930. } న్యాయపతి నారాయణమూర్తి, కార్యదర్శి.

విషయములు

1. నూతనాధ్యక్షుడు, కార్యదర్శులు, కార్యనిర్వాహకసభ్యులయెన్నిక.

2. బరంపురంలో కేంద్రకార్యాలయమును నెలకొల్పుట.

3. దేశమంతటను సహాయకార్యదర్శి నొకరిని, యొకరిద్దరు ప్రచారకులను నియమించుట.

4. సంపూర్ణస్వాతంత్ర్య దినమునకు జిల్లాలో జరుగవలసియున్న యేర్పాటులు, యితరకాంగ్రెసు ప్రచారము.

5. కాంగ్రెసునిధిని సేకరించుటకు ఉపసంఘమును యేర్పరచుట.

6. రాష్ట్రీయ కాంగ్రెసు సంఘమునకు ప్రతినిధుల నెన్నుకొనుట.

7. గంజాంజిల్లా సభలు జరుగవలసిన స్థలమును తేదీలను నిర్ణయించుట, ఇతర అవసరవిషయములు.

తెనాలి తాలూకా వ్యాయామములు- [illegible]

మకాం తెనాలి, జనవరి 9:——[illegible] జరుగ [illegible] పై వ్యాయామములు కొన్ని కారణాంతరములచే అప్పటికి ఆగిపోయినను 1930 సం॥ ఫిబ్రవరి 7, 8, 9 తేదీలలో చిలువూరులోనే జరుగనున్నవని తెలుపుటకు సంతోషించుచున్నాము. ఈసందర్భమునచే తాలూకా ప్రాథమిక పాఠశాలోపాధ్యాయ [illegible] సమావేశమును వస్తుప్రదర్శనము జరుగగలవు. ఈ సమావేశములకు శ్రీ డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసరుగారు కె. యస్. రెడ్డి (ఆక్టింగ్) గారును, డిస్ట్రిక్టుబోర్డు ప్రెసిడెంటుగారగు శ్రీ జా. కుప్పుస్వామి చౌదరిగారును [illegible] అంగీకరించిరి. అనేకు పాఠశాలలు [illegible] గరఖాస్తు [illegible] నిచ్చువరియెడల ఎక్కువయుత్సాహకరముగా [illegible] మన తాలూకాలో వస్తుప్రదర్శనము జరిగి 10 సంవత్సరములు దాటినది. కనుక ఉపాధ్యాయులకు ఇప్పుడు మంచి అవకాశము లభించినది [illegible] తోనే బాగుగా నుపన్యసించగల [illegible] బాలుకు, బాలికకు, బాగుగా నుపన్యాసము వ్రాయగల [illegible] బాలికకు, సర్టిఫికేట్లు, బహుమతులు నుండును. ఈ [illegible] [illegible] వచ్చినవారందరికి భోజన సదుపాయములు కలుగ చేయుచున్నది. పేస హిందూ హైయర్ ఎలిమెంటరీ పాఠశాల హెడ్మాస్టరు శ్రీ కాట్రగడ్డ వెంకట సుబ్బయ్యగారికి తాలూకా ఉపాధ్యాయులు కృతజ్ఞులైయుందురు. [illegible] పాఠశాలలలో నెగ్గినవారికి కమిటీవారు సర్టిఫికేట్లు [illegible] బహుమతులు యిత్తురు.

ఆ మూడురోజులు విద్యావంతులచే ఉపన్యాసము లీయబడును. ఉపాధ్యాయులు [illegible] పృథగా పాఠశాల ప్రతిపాఠశాలయు దరఖాస్తులు పెట్టవలెను [illegible] దరఖాస్తులు జనవరి 15 వ తేదీలోగా సుమ్మ [illegible], చిలువూరు, హెడ్మాస్టరుగారికి చేరవలెను.

(స్థానిక విలేఖరి)

మద్రాసు అండ్ సదరన్ మరాటా
రైల్వేకంపెనీ, లిమిటెడ్

(ఇంగ్లాండులో ఇన్‌కార్పొరేటు చేయబడినది)

నోటీసు

80 మైళ్లు పొడుగు గల్గిన గుంటూరు-మాచెర్ల రైల్వే సెక్షన్ పై, పనులు జరిగించుటకు కంట్రాక్టర్లకు సీల్డు చేసిన టెండర్లను, మద్రాసు పార్కు టౌనులో నుండు యమ్. అండ్. యస్. యమ్. రైల్వేకంపెనీ చీఫ్. ఇంజనీరుగారిచే 1930 సం॥ ఫిబ్రవరి 15 తేదీ మధ్యాహ్నము 12 గంటల వరకు పుచ్చుకొనబడును. కవరును సీలువేసి, వాటిపైన "గుంటూరు-మాచెర్ల రైలు పనులు జరిగించుటకు టెండరు" అని వ్రాసి యుంచవలెను. రు 2 లు చీఫ్ ఇంజనీరుగారి ఆఫీసులో చెల్లించిన నిర్ణయించిన టెండరుఫారము దొరకును. సదరు ఫారములపై వ్రాసిపంపిన టెండరుమాత్రమే స్వీకరించబడును. మిగతవాటి విషయమై ఆలోచించబడదు. ముందుగ పార్కుటౌన్, మద్రాసు నందుండు ఎమ్. అండ్ యస్. ఎమ్. రైల్వే కంపెనీవారి కాషియర్ అండ్ పేమాస్టరు గారివద్ద రు. 100 ధరావతు చెల్లించి సదరు సొమ్ము తమునకు చెల్లించిన రశీదును పొంది, దానిని టెండరుతో సహా పంపవలయును. ఈధరావతుసొమ్ము నగదుగాని, నోట్లుగాని పంపిన, చీఫ్ ఇంజనీరుగారు స్వీకరింపరు. ఈధరావతు సొమ్ము రు 100 లు అపజయ మొందినవారికే తిరిగి యివ్వబడును, కాని గెలుపొంది, కరారునామా వ్రాసి యివ్వనిపక్షమునను, ఫలితము ప్రకటించుటకు పూర్వమే మానుకొనదలచినను, సదరు ధరావతుసొమ్ము వాపసు యివ్వబడదు.

ఇదివరలో ఈకంపెనీతరఫున పనిచేయనట్టివారు, టెండరుతో సహా యిదివరలో పనికి [illegible] యోగ్యతాపత్రములను పంపవలయును. ఇవి మరల వాపసుచేయబడవు. తక్కువ మొత్తం టెండరునుగాని మరియేయితర టెండరునుగాని తీసికొనవలెనను పూచీ కంపెనీవారికి లేదు.

(సం) ఆర్. మార్ష్.

మద్రాసు, 9-1-1930

చీఫ్ ఇంజనీర్, ఎమ్. అండ్. ఎస్. ఎమ్.
రైల్వే కంపెనీ, లిమిటెడ్.

లాహోరు కుట్రకేసు

అప్రూవర్ మనమోహన బెనర్జీయొక్క కథనము

లాహోరు, జనవరి 11:—లాహోరు కుట్రకేసులో నేడు తిరుగా విచారణ ప్రారంభమయినపుడు, నిన్న సాక్ష్యమొసంగియుండిన సబ్-యిన్‌స్పెక్టరు కాశీరామ్ క్రాసుచేయబడెను.

1921 లోనే దౌర్జన్యపద్ధతులయెడ నమ్మిక

ఫలహారానంతరము నాలుగవ అప్రూవరగు మనమోహన బెనర్జీ పరీక్షింపబడుటకై గొనిరాబడెను. ఇతనివయస్సు 22. చాంపరాన్ జిల్లావాడు.

బెనర్జీ సాక్ష్యమొసంగుచు, వ్యవసాయవృత్తివలనను, కంట్రాక్టుపనులవలనను తాను జీవించుచుంటినని నుడివెను. ప్రభుత్వన్యాయవాది ప్రశ్నకు జవాబొసంగుచు, బాటియా గ్రామములో తన బాల్యదశయందు చదువుచుంటిననియు, తదుపరి బటేయా సంస్థానోన్నత విద్యాలయములో చదివితిననియు సాక్షి నుడివెను. ఉన్నత విద్యాలయములో, యీయభియోగములో నిందితుడును, తనకన్నా రెండువత్సరములు పెద్దయునగు కమలానాథ తివారీతో పరిచయము కలిగెను. బడికి సమీపముననే ఆయుధములను, మందుగుండు సామానులను విక్రయించుచుండిన ఫణీంద్రనాథఘోషుతో కూడా సాక్షికి పరిచయము కలిగెను. (ఈ తడిప్పుడు అప్రూవరు). అనతికాలములోనే వారిరువురికిని స్నేహముకూడా కలుగుట సంభవించినది. విప్లవ సాహిత్యమును ఘోషు సాక్షికి యొసంగుచుండెను. దౌర్జన్యయుతమగు విప్లవమువలన భారతదేశమును ప్రస్తుత దుస్స్థితినుండి సముద్ధరింపవలయునని సాక్షి 1921 సంవత్సరములోనే కృతనిశ్చయుడైయుండెను. 1922సంవత్సరములో ఘోషు, సాక్షియు గయాకాంగ్రెసునకు వెళ్లియుండిరి. దీని ఫలితముగా వారింకను దృఢనిశ్చయులైరి.

విప్లవపక్షములో చేరుటకు నిబంధనలు

పిమ్మట, విప్లవపక్షములో చేరుటకు గల నిబంధనలను ఘోషుసాక్షి కెరింగించెను. అవి యెవ్వియనః—
(1) తలిదండ్రులతోటియు, బంధువులతోటియు, స్నేహితులతోటియు గల సంబంధమును వదలుకొనవలయును. (2) ముందువెనుక చూడక పక్షమువారి యాజ్ఞలను నెరవేర్పవలయును. అంటువ్యాధులు తీవ్రముగా వ్యాపించియున్నపుడు ప్రజలకు తాము సేవజేసి, వారి ప్రేమకు పాత్రులగుచో, విప్లవబీజములనాటుటకు ముందువారికి వలనుపడునని సాక్షితో ఫణీంద్రుడు నుడివియుండెను. తాను విద్యార్థిగానున్నతరుణే, కేదార్ మణిశుక్లా యనెడి ఉపాధ్యాయుని తన పక్షమునందు చేర్చుకొనగలిగెను. మల్లానియా దోపిడి యభియోగములో శుక్లానిందితుడే. కాని యాతడు తప్పించుకొని తిరుగుచుండెను. బడిలో రెండే సంవత్సరములు చదివి, 1924 సంవత్సరములో దానినుండి వెడలితినని సాక్షి దెలిపెను.

సాక్ష్యములోని చివరభాగము వ్రాసికొనబడరాదని భగత్ సింగుగారు నుడివిరి. కాని యీ యాక్షేపణ త్రోసివేయబడెను.

పిమ్మట నేటి విచారణ ముగిసెను. (ఫ్రీ ప్రె.)

నిందితుల సహాయనిధి

రసీదులను ప్రభుత్వమువారు నిషేధించుట

పంజాబు ప్రభుత్వమువారు ఈక్రిందివాటిని నిషేధించుచు ఉత్తరువులను ప్రకటించిరి:—1. హిందుస్థాను సోషియలిస్టు రిపబ్లికను అసోసియేషనను వారిచే ఈ అసోసియేషను అధ్యక్షులగు కర్తరుసింగుగారి సంతకముతో ప్రకటింపబడిన కరపత్రము. ఈ కరపత్రము ఈ రివహోనునందలి రిపబ్లికను ప్రెసునందు ముద్రింపబడెను.

2. "విరోధితులగీతము" అను పేరుతో జనువాల కాంగ్రెసు సంఘపు కార్యదర్శియగు మనీలాల కామరుగారిచే ప్రకటింపబడిన కరపత్రము.

3. లాహోరు కుట్రకేసు నిందితుల సహాయనిధివారి రూపాయి రసీదులు. ఆ రసీదులు రంగుకాగితములపై ముద్రింపబడినవి. రసీదులపై జతీనుదాసు భగతుసింగు దత్తుగార్ల బొమ్మలు సంకెళ్లతో ముద్రింపబడినవి. క్రింద "స్వాతంత్ర్యము విప్లవము" అను మాటలు వ్రాయబడెను. మరియొక వైపున ముఖ్యములగు విప్లవకారుల పటములు ముద్రింపబడియున్నవి. ఈ రసీదులు లాహోరునందలి ఆవర్గాలి ముద్రాక్షరశాలయందు ముద్రింపబడినవి (అ ప్రె)

ఆగాఖానుగారిబహుమతిని పొందుటకు మనమోహన్ సింగుగారు క్రోయిడన్‌నుండి ఇండియాకు 11 తేదీని బయలుదేరి క్యాతెద్దగ్గర అతడు దిగవలసివచ్చెనట. ఆరుగురాటాలో చేతుపాకి ఒక్కటే అనిదగ్గరనున్న బరువుగల సామాను

మీరటు కుట్రకేసు

మేజిస్ట్రేటు 31 గురిని ఛార్జిచేసి సెషన్సుకు పంపుట

ధర్మవీరుసింగుని విడుదల

మీరటు, జనవరి 11:—ఈ ఉదయము 11 గంటలకు మీరటుకేసులో ముద్దాయీలు తమకు ఆచారముగు విప్లవవాక్యములను ఉద్ఘోషించుచు కోర్టులోనికి ప్రవేశించిరి. తరువాత 31 గురి ముద్దాయీలను ఛార్జిచేసి మేజిస్ట్రేటు వారిని సెషన్సు విచారణకు పంపెను. ఛార్జిచేసిన పత్రములో ఈ 31 రు భారతదేశములో జార్జిసార్వభౌముని ప్రభుత్వమును తొలగద్రోయుటకు కుట్రచేసిరి గనుక ఇండియన్ పీనలుకోడ్డు 121 ఏ సెక్షను క్రింద ఛార్జిచేయబడిరనియు, వారికేసు సెషన్సుకు పంపబడుచున్నదనియు మేజిస్ట్రేటు తెలిపెను. సెషన్సు కోర్టువారిచే యీ నేరముమీద వారు విచారింపబడుదురు.

సెషన్సుకు పంపు ఆర్డరు యింకను తయారు కాలేదనియు, సోమవారమునాడు కోర్టుకు తెచ్చెదననియు మేజిస్ట్రేటు తెలియజేసెను. ధర్మవీరసింగు ఛార్జిచేయబడలేదు. విప్లవకేకలతో నీతు తరువున ముద్దాయీలు స్వీకరించిరి. కేకలను వేయుటయందు నింబేకరుగారు నాయకుడుగా నుండుటచే వారిని మేజిస్ట్రేటు కోర్టునుండి పంపివేసెను. తరువాత ముద్దాయీలు కోర్టునుండి వెడలిపోయిరి. తరువాత వారిలో దాదాపు అందరును మరల కోర్టులోనికి వచ్చిరి.

తీర్పు చాల పెద్దదనియు, 300 తావులకంటె పెద్ద గ్రంథమనియు తెలియుచున్నది. భారతదేశములోనే గాక యితర దేశములందలి విఖ్యాతపురుషులు చాలమంది, 400 ప్రతివాది సాక్షులుగా పిలువబడేరని తెలియుచున్నది. ఒకరు చెప్పినట్లు జార్జిసార్వభౌముడు తప్ప తక్కినవారిలో ముఖ్యులు చాలమంది సాక్షులుగా పిలువబడిరి. (అ. ప్రెస్.)

ధర్మవీరుసింగుని విడుదల

మీరటు, జనవరి 11:— మీరటుకేసు ముద్దాయిలను ఛార్జిచేసి సెషన్సుకు పంపిన తరువాత కోర్టును సోమవారము వరకు ఆపుచేసి మేజిస్ట్రేటు యింటికి పోయెను. తరువాత ధర్మవీరుసింగును తనయింటికి పిలిపించి మేజిస్ట్రేటు విడుదల చేసెను.

కేసును మీరటునుండి యింకొక కోర్టుకు ట్రాన్సఫరు చేయుటకు అలహాబాదు కోర్టులో ముద్దాయిలపక్షమున త్వరలో దరఖాస్తు చేయబడునని, తెలియుచున్నది. హైకోర్టువారిచే యీదరఖాస్తు పరిష్కారము చేయబడిన తరువాతనే సెషన్సు కోర్టువారు విచారణ జరుపుదురు.

కుటుంబరక్షణము

తాము కుటుంబమును రక్షించువారు గనుక సెషన్సు విచారణకాలములో తమ కుటుంబములకు జీవనమునకై భృతి మంజూరు చేయవలసినదనియు, లేక పోయినచో తమ కుటుంబములు చాల కష్టపడవలసి వచ్చుననియు కిషోరీలాల్ ఘోష్, సిబినాథ్ బెనర్జీ, శాస్త్రీ, ఆల్వేగారులు సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమువారికి దరఖాస్తు పెట్టెదరని కూడ తెలియుచున్నది.

యస్. యస్. జోశీ, వాల్‌చందు హీరాచందు, సర్ పురుషోత్తమదాసు ఠాకూర్ దాస్, జిన్నా, నక్లత్‌వాలా, ఇంచికేపు ప్రభువు లండనులో రాయల్ డచ్చిషెల్ కంపెనీ అధ్యక్షుడగు సర్ హెన్రీడెటర్‌డింగ్‌గారు సాక్షులుగా కోరుకొనినారు.

సర్ గులామ్ హుస్సేన్, హిదయితుల్లా, టి. జి. రసల్ (రైల్వేబోర్డు) సర్ కాస్జీ జహాంగీర్ గార్లను శ్లేటర్‌గారు సాక్షులుగా వేసికొనినారు (ఫ్రీ ప్రెస్)

బెంగాలు కాంగ్రెసు ఎన్నికల తగాదా

పండిత మోతీలాలుగారు కలకత్తాలో విచారణ జరుపుట

కలకత్తా, జనవరి 11:—బెంగాలు కాంగ్రెసు ఎన్నికల తగాదావిషయమై విచారణ జరుప పండిత మోతీలాల నెహ్రూగారు నేటిదినము ఉదయము కలకత్తాకు వచ్చిరి. డాక్టరు బి. సి. రాయి, నళినరంజన సర్కారు, కిరణశంకరరాయి గార్లు స్టేషనువద్ద వీరికి స్వాగత మొసగిరి. వీరు డా. బి. సి. రాయిగారి ఇంటిలో బసచేయుచున్నారు.

మధ్యాహ్నము తగాదావిషయమై విచారణ ప్రారంభించిరి. సేనుగుప్త పక్షమువారి తరపున జె. సి. గుప్తగారును సుభాసుచంద్రబోసుగారి పక్షమున సుభాస్‌గారును అన్ని విషయములను పండిత మోతీలాలుగారికి చెప్పిరి. మూడుగంటలకాలము పండిత మోతీలాలుగారు విచారణ జరిపి రేపటిదినమునకు వాయిదా వేసెను. సాక్ష్యమిచ్చుటకై నిర్మలటు లేబరు నాయకులను కలకత్తాకు రమ్మని వీరు తంతివార్తలు పంపియున్నారు. తీర్పుచెప్పుటకు పూర్వము రాజీ కుదుర్చుటకు పండిత నెహ్రూగారు ప్రయత్నించెదరు (అ ప్రె)

కాంగ్రెసు ఆదేశమును శిరసావహింపుడు

"బొంబాయి క్రానికలు" పత్రిక యిట్లు వ్రాయుచున్నది.—ప్రస్తుతసమయమున, మేము నిరూపించిన కారణములబట్టి, శాసనసభలలో తామెంతో కార్యము నిర్వహించితిమని సగర్వముతో బలుకు కాంగ్రెసుసభ్యులకు మేమెక్కటే ప్రత్యుత్తరము నొసగెదము. తాము శాసనసభలయందు జూపు ఉత్సాహమునే నిర్మాణకార్యక్రమమునందు జూపుచో, తాము దేశమునకెంతో యెక్కువమేలొనర్పగలిగినవా రగుదురు. శాసనసభలయందు యేదో కొంతపనిచేయగల కాంగ్రెసుసభ్యులు కొందరు దేశములో నిర్మాణకార్యక్రమమువంటి మోటుపనికి తగినవారు కారని మేమెరుగుదుము. కాని, మొత్తముమీద ప్రస్తుత సమయమున, మన స్వాతంత్ర్యముకొరకు అంత్యపోరాటమును సలుపుటకు దేశముయొక్క యావచ్ఛక్తి వినియోగింపబడవలసిన యీతరుణములో కాంగ్రెసుశాసనసభలను బహిష్కరించుట సరిగా నేయున్నదని మా యభిప్రాయము. పండిత మోతీలాల నెహ్రూగారు నుడివినట్లుగా, శాసన సభాప్రవేశము మరియొక యితర దృఢమగు కార్యక్రమ మేదియును లేనిసమయములో స్వరాజ్యపార్టీచే పరీక్షింపబడెను. ఈ పరీక్ష ఆశించ్లవరకు ప్రయత్నింపబడి తుదకు వ్యర్థమయ్యెను. స్వరాజ్యపార్టీ మొట్టమొదట శాసనసభలలో ప్రవేశించినపుడు జూపి యూపిసట్టు దిట్టము, మిత్రులకును శత్రులకును గూడ నొకవిధముగ ఆశ్చర్యమును గలుగజేసెను. కాని ఆ కట్టుదిట్ట మిప్పుడు పోయినది. ప్రారంభములో, మనము యితర పార్టీలను మనవంకకు నడుపుచుంటిమి. కాని యిప్పుడు మనమే యితర పార్టీలచే నడుపబడుచున్నాము. ఇట్టి పరిస్థితులలో కాంగ్రెసు యితర పార్టీలను విడిచిపెట్టవలెను. అది తమ స్వంత మార్గమును త్రొక్కవచ్చును. కాని కాంగ్రెసు సభ్యులకు పండిత మోతీలాలుగారు చెప్పినట్లుగా ఏతర్కములకిది సమయముగాదు. పూర్తియగుకట్టుబాటు యిప్పుడ త్యావశ్యకము. కాంగ్రెసు యొక్క యుద్దేశము కొనసాగవలెనన్నచో కాంగ్రెసు సభ్యులందరును పండిత మోతీలాలుగారి విన్నపము నాలకించి గాంధిమహాత్ముని నాయకత్వమునకు లోబడి నిజమగు యోధులవలె తమ సేనానాయకుని యాజ్ఞలను పూర్తిగా శిరసావహింపవలెను.

బొంబాయి ఆంధ్రులు

శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులవారిని సన్మానించుట

బొంబాయి, జనవరి ౯:— లాహోరు కాంగ్రెసునుండి శ్రీ పంతులవారు నేడు బొంబాయి కరుదెంచిరి. వారిని బొంబాయి ఆంధ్రనిలయము (పేరల్) వారు ఆహ్వానించి ఒక సభ గావించిరి. సభకు పెక్కురాంధ్రులు విచ్చేసియుండిరి. కల్యాణి ఆంధ్రజనసంఘ సభ్యులగు శ్రీమాన్ వీణా సుదర్శనాచార్యులవారును, శ్రీ రాం లక్ష్మయ్య శ్రేష్ఠిగారును ఆకస్మికముగా సభ కరుదెంచియుండిరి. శ్రీ పంతులవారిని పుష్పమాలాలంకృతుల గావించి కరతాళధ్వనులతోడను జయజయ ధ్వానములతోడను సభికులు తమ ఆనందమును వెల్లడించిరి.

శ్రీ పంతులవారు తాము ఆంధ్రరాష్ట్రమునం దుండినను బొంబాయి వాస్తవ్యాంధ్రులుగనే తరచు తలచుచుండెదరనియు యిందులకు కారణము 30 సంవత్సరములకు పూర్వము వారిచ్చటి కరుదెంచి ప్రప్రథమమున ఆంధ్రభాషాభిమాన ప్రేరేపితమానసులై ఆంధ్రపత్రికను వారపత్రికగా బొంబాయియందు ప్రారంభించిరనియు ఇందుకీత్వా తామిచ్చట కొంతకాల ముండిరనియు అప్పుడు ఆంధ్రులు కేవలము కొలదిమందియే యుండిరనియు, అప్పటికిని యిప్పటికిని ఆంధ్రుల సంఖ్య యీ బొంబాయియం దెక్కువయై ఈ నగరమున నాలుగైదాంధ్ర సంస్థలు నెలకొల్పబడుట ముదావహమైన విషయమేయనియు ఇట్టి సంస్థాస్థాపనలవలన ఆంధ్రుల వ్యక్తిత్వమును, దేశభాషాభిమానమును దృఢపరచుచున్నను ఐకమత్యతను సూచింపదనియు ఇందులకై ఒక కేంద్రసంస్థను స్థాపించి తద్వారా ఆంధ్రుల ఐకమత్యతను దృఢీకరించి ఆంధ్రరాష్ట్రమునందును రాష్ట్రేతరములందును తమ ప్రత్యేకత్వమును స్థాపించుటకై ప్రయత్నించి కృతకృత్యులై ఆంధ్రదేశమునకును, ఆంధ్రవాఙ్మయ ప్రపంచమునకును పేరుప్రఖ్యాతులు తేగలుగుదురనియు యిందులకై ప్రతి యొకరుడును ముందంజవేసి ప్రయత్నించి కార్యసాఫల్యమును బొందవలయుననియు వచించిరి.

అనంతరము శ్రీ నిలయాధ్యక్షులగు శ్రీ ఉపద్రష్ట నారాయణరావుగారు పంతులవారి సుగుణములను సభికులకెరిగించుచూ విస్తారముగ నుపన్యసించి ఈనిలయ స్థాపనకై అత్యంతకృషి సలిపి ద్రవ్యము ప్రోగుచేసి తాము సహా ద్రవ్యమొసంగి ఎన్ని రోగాదులచే పాటుపడిన శ్రీ కాపర్తి శేషయ్య శ్రేష్ఠిగారు, లక్ష్మీనారాయణగారు తదితరులను సభికుల కెరిగించుచు యిట్టులనే ఆంధ్రులెల్లరును ఐకమత్యతతో స్వార్థపరత్వరాహిత్య బుద్ధితో పాటుపడి దేశాభ్యుదయమునకు కారణభూతులై శ్రీ పంతులవారు నేడొనరించిన మహాబోధానుసారము వర్తించి సఫలీకృతమనోరథు లగుదురుగాక యని నుడివిరి.

తదనంతరము ఆకస్మికముగ నరుదెంచిన శ్రీమాన్ వీణా సుదర్శనాచార్యులవారిచే అప్పటికప్పుడు తయారుచేయబడిన ఈ క్రింది స్వాగతపద్యద్వయము చదువబడెను. శ్రీమాన్ ఆచార్యులవారు హిందూదేశమునందు ప్రచారమునందున్న హిందీ, మహారాష్ట్రీ, గుజరాతీ, ఉరుదు, ఆంగ్ల భాషలలో మెండుగ దిన, ద్వైవార, వార, పక్ష, మాసపత్రిక లున్నవనియు ఇందు ప్రత్యేక రాష్ట్రప్రజలకన్న ఆంధ్రరాష్ట్రమునందలి జనసంఖ్య ఎన్నియోరెట్లు ఎక్కువ మన్నను ఆంధ్రమునందొక్కటియే దినపత్రికయుండుట కడుంగడు శోచనీయమనియు, ఈ ఏకపత్రికకు సహితము విరివిగ చందాదారులు లేకయుండుట మిక్కిలి ఖేదజనకమనియు ఇందులకై ప్రతి ఆంధ్రుడును తోడ్పడి పత్రికాప్రచారము మెండుగ గావించి తమ్మాలమున భాషాభివృద్ధి గావించ బూనవలయుననియు ఇందులకై శ్రీ పంతులవారు ఆంధ్రమునందు దిన, వారపత్రికలను, భారతియను మాసపత్రికను స్థాపించి చిరతరకీర్తి గాంచి ప్రతి ఆంధ్రునకును చిరస్మరణీయులై ఆదర్శపురుషులై యున్నారనియు వచించిరి.

అనంతరము మరొకసభ్యుడు శ్రీ పంతులవారి హితవును విని యుపన్యాంగీకరతాళధ్వను లాదరించి నిలయము దాటినతోడనే దానిని మరలక తదాచరణానిమగ్నమానసులై యిప్పటి కుతూహలమునే పంతులవారి ప్రబోధనాచరణయందు కనుపరచిన దేశభాషాసేవల నొనర్చి తమ జీవితమును సాఫల్య మొందజేసికొనెదరని నుడివిరి.

తదనంతరము శ్రీ డాక్టరు గంటి సత్యనారాయణ (కార్యదర్శి)గారు నిలయముతరపున పంతులవారికిని సభికులకును కృతజ్ఞతాపూర్వక వందనము లాచరించిరి. ఆపల శ్రీ పంతులవారు మానవజీవితము సాఫల్యము నొందజేసికొనుటకై ప్రతివ్యక్తియు ను గడంగవలయుననియు మానవజీవితపరిణామమందలి మార్పులను శాంతచిత్తముతో ననుభవించి సుహృద్భావము నలవడజేసికొని కేవలము ద్రవ్యమోహమును విడి చరించిన దేశసేవ, సంఘసేవ, భాషాసేవ నొనరింపగలుగుదురని హితము నుపదేశించిరి. నిలయమునకు తమ పత్రికలను పుస్తకములను విరాళ మొసంగిరి. కార్యదర్శి కృతజ్ఞతను సూచనానంతరము సభ ముగింపబడెను.

సభయందు చదువబడిన స్వాగతపద్యములు.

సీ॥ భాషాభివృద్ధికై బహుకష్టములకోంది
  పత్రికన్ స్థాపించి బరగినావు
ఆదిమాంధ్రుల పొందు అఖిలకష్టంబుల
  బాపంగదీక్షమై బరగినావు
దేశాభివృద్ధికై తీరనికృషిసల్పి
  విఖ్యాతయశముచే వెలసినావు
ఎన్నియోసంపద కలిమి కావ్యలనిచ్చి
  పోష్యులకై నీవు బూనినావు
తే॥ గీ॥ అరయ సీదలపాలిటి అమరతరువ
ఆంధ్రసతిగర్భసుక్తిముక్తాఫలంబ
కాశీనాథుని వద్వంశకంజహితుడ
అనఘ, సుహృదయ, నాగేశ్వరార్యసుమడ.
గీ॥ ఇట్టి మీరాక కెంతయు యిచటి ఆంధ్ర
ప్రజలు యుత్సాహభరితులై ప్రీతితోడ
స్వాగతంబిచ్చుచుండిరి వాసిగాను
సంతసము మీరకొనుడు సుస్వాగతంబు.

(ఒక ప్రేక్షకుడు.)

త్యాగరాజారాధన

పంచనదక్షేత్రంబని ప్రసిద్ధిచెందిన తిరువయ్యూరులో శ్రీ సద్గురు త్యాగబ్రహ్మస్వామివారి సమాధిస్థలమున కట్టింపబడిన యాలయమువద్దను జరిపింపబోవు మూడవ పుష్యబహుళపంచమి ఆరాధన కైంకర్యపత్రిక సంగీతవిద్యాభిమానముగల సమస్తాంధ్రదేశమహానీయులకును, జమీందారులకును, మద్రాసువాస్తవ్యులైన పుణ్యాత్ములకును, పూజ్యావతులకును వందనపూర్వకముగా విన్నవించుకొనుచున్న విజ్ఞాపన:—

"యస్యస్మృతిః కలిమలం హరతి ప్రజానాం
సందర్శనం తను తే హరిభక్తియోగమ్,
నిశ్రేయసాయ జయతే భువి యత్కటాక్షః
స త్యాగరాజగురురేవ సదా గతి ర్మే."

ఈ మహాత్ములు దేవాంశసంభూతులుగాను, భూలోకనారదులుగాను జన్మించి శ్రీ రామనామతారక వైభవమును సమస్తలోకమునకును అనేకాపూర్వరాగములలో కృతులరూపముగా నాదసుధారసముగా వర్షించి యందరకును భుక్తిముక్తులకు దారిచూపించి తాము ఉంఛవృత్తివలన జీవయాత్రగడపుచు పరమ వైరాగ్యశీలురై సన్యాసమును పరిగ్రహించి తంజావూరికి 7 మైళ్లదూరమునన్న పంచనదక్షేత్రంబను తిరువయ్యూరులో శ్రీ కావేరినదీతీరమున గడచిన పరాభవసంవత్సర పుష్య బహుళ పంచమినాడు సిద్ధిని పొందినారని యెల్లరెరిగినదే కదా. ఈ శుక్ల పౌష పంచమి (19 1–1930) నాడు మొదలుకొని సన్నిధిలోనే సాయంకాలములయందు అయిదు దినములు పుష్పాలంకార మహానివేదన దీపారాధనములును, భక్తులచే సంగీత సత్కాలక్షేపములును మహాజనుల సహాయ్యములవల్లన జరిపించుటవలన, పుణ్యాత్ములయిన మహనీయులు వారివారి శక్త్యనుసారము ద్రవ్యసహాయ్యము చేసి యీ కైంకర్యమును పూర్తిగా జరిపించియు; పై కైంకర్యమునకు శాశ్వతనిధి చేరుటకు సహాయ్యమొనరించుటయే కాక; పుణ్యాత్ములందరును దయభాగులై సద్గురుస్వామి సత్కృపానుగ్రహములను బొందవలెనని వందనపూర్వకముగా ప్రార్థించుచున్నదానను. జనవరి 15 తేదీలోగా ధనసహాయ్యము చేయువారు మద్రాసులోని నా విలాసమునకును, ఆపైని సంపువారు తిరువయ్యారు, తంజావూరు జిల్లా అనుచోటికిని సంప ప్రార్థించుచున్నదానను.

ఇట్లు త్యాగరాజ బ్రహ్మసేవకురాలు
బెంగుళూరి నాగరత్నము
7. శ్రీనివాసయ్యరు వీధి మద్రాసు.

అత్యవసర మార్పు

4–1–1930 తేదీ ఆంధ్రదినపత్రికయందు 14–15 పేజీలలో 28–12–29 న విజయనగరమునందు జరిగిన 7–వ ఆంధ్రరాష్ట్రీయ కళావంతుల సంఘసంస్కరణ మహాసభవిషయమును వ్రాయుచు మామూలుగానున్న పేరుమార్చి కళావంతులకు తెలగాలని పేరుపెట్టవలయునని శ్రీయుత భాస్కర్ల ఈశ్వరుడుగారు ఉపపాదించిన తీర్మానము ఓడిపోయియుండగా పొరపాటున సదరు తీర్మానమునకు అనుకూలు రెక్కువయగుటవల్ల సంసారులుగా మార్చుకొనవచ్చునని సభవారామోదించిరని పై 15–వ పేజీ మొట్టమొదట 8–వ తీర్మానముగా శ్రీయుత పట్నాం వెంకటరెడ్డిగారి శివయ్యశెట్టి (విజయనగరము) గారు ప్రకటన జేసియుండిరి.

సదరు తీర్మానము ఓడిపోయినదిగా భావించవలయుననియు పొరపాటున నట్లు ప్రకటనయైనదనియు 5–వ తేదీ ఆదివారమగుటవల్ల 6 వ తేదీ ఆంధ్రదినపత్రికలోనైనను 7, 8, 9 తేదీ పత్రికలలోనైనను శ్రీ శివయ్యశెట్టిగారు ప్రకటనజేతురని వేచియుండి విధిగా నాయా పత్రికలను చూచితిని. కాని, అట్లు జరుగలేదు. ఓడిపోయిన సదరు తీర్మానము మహాసభలో అంగీకరింపబడినట్లు బాధ్యతగల ఆంధ్రపత్రికలో ప్రకటనయైయుండుట సంస్కరణాదర్శములకు కళావంతులకుగూడ చాలనష్టము సంభవించునను భావములతో నీ ప్రకటన జేసియుంటిమేగాని వేరుగాదు.

పద్మిని నాటకము

గ్రంథకర్త శ్రీయుత పానుగంటి లక్ష్మీనరసింహారావు పంతులుగారు-పిఠాపురము

ఇది వీరిచే వ్రాయబడిన అలంకారములతో కల్పితనాటకము. ఇది వీరి వ్రాసిన 19-వ నాటకము. కథానాయిక పద్మిని సౌభాగ్య నగరపురాణి. ఈమెను కళింగరాజపుత్రుడు మనోహరుని కిచ్చి పెండ్లిచేయవలెనని తండ్రి నిశ్చయించెను గాని వివాహము కాకమునుపే అతడు మృతినొందెను. పద్మిని మనోహరుడు చెన్నడు. ... గోపాలవర్మ ... విజయ నారాయణవర్మకు ... కనిష్ఠ ... సామంతరాజులు ... విజయనారాయణవర్మకు ... తెలుగుకొనవలెనని ... పద్మిని ... నారాయణవర్మ ... పద్మిని తెలుపుటయే గాక విచిత్ర సంఘటనము ... పద్మిని ... నారాయణవర్మ ... వెల రూ 0-12-0 లు. ఆడ్రెసు, పానుగంటి నాగేశ్వరరావు (ఆడ్వొ), పిఠాపురము, తూర్పుగోదావరి.

సీతారామా ప్రెసు కాలెండరు నర్సాపురం పశ్చిమగోదావరి

ఇందు 1929 ... మొదలు డిశంబరు వరకును, కాలెండరును శుక్లసంవత్సర ... విదియ మొదలు ప్రమోదూత సంవత్సర ... 12 పెద్ద కాగితములు కలవు. ప్రతికాగితమును ... ఇంగ్లీషు తేది, తెలుగుతిథి, నక్షత్ర, వర్జ్యములు ... పద్ధతిగాని ... సీతారామ ప్రెసువారు ... తిథి, వార, నక్షత్ర, వర్జ్యములు తెలుగులోనే ... ఇంగ్లీషులోను తెలుగులోను ... పండుగలు పర్వములు ... కార్టులు కూడ తెలుపబడెను. దీనివెల రెండణాలు.

దుర్గా మెడికల్ హాల్

కస్తూరిపేట, బెజవాడ.

గనేరియా మిక్చ్చర్

గ్యారంటీగా 3 రోజులలో కుదురును.

(1) ... వెలరూ 1-8 ఈ 8-0-0.

మహాద్రాక్షారిష్టము

(2) ... వెల ... రూ 8-0-0.

పొడలకు తైలము 131

(3) ... డబ్బీ 1 కి రూ 1-0-0.

... ఇండియన్ ... 131

గృహలక్ష్మి

సంపాదకులు డాక్టరు కే. ఎన్. కేసరిగారు పోస్టుబాక్సు 752, ఎగ్మూరు-మదరాసు

1930 జనవరిలో రెండవ సంపుటము 11 వ సంచిక వెలువడినది. ఇందు 36 వ్యాసములును, ... చిత్రములు ... కలవు. ఇది 941 వ పేజీతో ప్రారంభింపబడి 2020 వ పేజీతో ముగింపబడెను. ... కథలు, ... వైద్యవిషయములు స్త్రీల విషయములు, పాటలు పద్యములు, ... సంవత్సరమునకు ... 4 రూపాయలు.

కథాకల్పవల్లి

గ్రంథకర్త శ్రీయుత కొప్పర్తి నారాయణమూర్తిగారు బి. ఏ. ఎల్. టి.

... రాజమహేంద్రవరము ... సరస్వతీ గ్రంథమాల ... గ్రంథముగా ప్రకటింపబడెను. ... కథలు ... 17 కథలుకలవు. ... మొత్తము 208 పేజీలు. దీనివెల ఒక రూపాయి. ...

మేనేజరు, సరస్వతీ గ్రంథమాల-రాజమహేంద్రవరము.

బ్రాహ్మణపత్రిక

పత్రికాధిపతి శ్రీయుత శిరోభూషణం వేంకట రంగాచార్యులుగారు 16, సన్నిధివీధి మాంబళం సైదాపేట పోస్టు

16-12-29 వ తేదిని 3 వ సంపుటము 9 వ సంచిక వెలువడినది. ఇందు 12 వ్యాసములు కలవు. ఇది 136 వ పేజీతో ప్రారంభింపబడి 146 వ పేజీతో ముగింపబడెను. ... సంవత్సరమునకు ... రూపాయలు.

మధ్వముని దాస

సంపాదకుడు ఎడిటరు.- టి. వి. కృష్ణస్వామి రావుగారు 10/3 ... బిల్డింగు, మాతుంగ, బొంబాయి


1930 జనవరిలో రెండవ సంపుటము 9 వ సంచిక వెలువడినది. ఇందు 17 వ్యాసములు కలవు. ఇది 161 వ పేజీతో ప్రారంభింపబడి 180 వ పేజీతో ముగింపబడెను. ... 1930 కాలెండరును ఒక ఛాయాచిత్రమును కలవు. సాలుకు 3 రూపాయలు.

ముఖ్య గమనింపు.

అనేకులు మా భారతి సంచికలను కూడ దినపత్రికతో బాటు హిగిన్‌బాతమ్సు స్టాలులందు విక్రయించుటకు యేర్పాటు చేయవలెనని కోరినందున, ఆప్రకారమే ఈ దిగువ తెలుపబడిన స్థలములందు ఈ నెలనుండి యేర్పాటు చేయబడినదని ఇందుమూలముగ తెలియజేయుచున్నాము.

సెంట్రల్ స్టేషన్	గుంతకల్
ఆర్కోణం	కాట్పాడి
బళ్లారి	రైచూరు
బెజవాడ	రాజమండ్రి.

మేనేజరు: భారతి, మదరాసు.



ఫోర్టు సెంటు జార్జి గెజట్టు

7—1—1930

పబ్లికుశాఖ

అక్బరాల్లు తయంబిస్సు కాంబెంగారు గవర్నరుగారి ఎగ్జిక్యూటివు కౌన్సిలు మెంబరుగా సర్. నార్మను ఎక్కర్లు మార్షుబాంక్సుగారి స్థానే నియమింపబడిరి.

ఖా॥ సర్. మహమ్మదు ఉస్మానుగారు గవర్నరుగారి ఎగ్జిక్యూటివు కౌన్సిలు వైసు ప్రెసిడెంటుగా నియమింపబడిరి.

రెవిన్యూబోర్డు ప్రథమసభ్యుడగు హెచ్. జి. స్టోక్సుగారు గవర్నమెంటు ప్రధానకార్యదర్శిగాను, రెండవ సభ్యుడగు ఏ. ఆర్. ఎల్. టాటుహ్యాంగారు ప్రథమసభ్యునిగాను, మూడవసభ్యుడగు హెచ్. ఏ. బి. వెర్నను గారు రెండవసభ్యునిగాను, నియమింపబడిరి.

టాటుహ్యాంగారు ఇండియా గవర్నమెంటు అధికారిగా తాత్కాలికముగా మూడేండ్లవరకు నియమింపబడుటచే, వీరిస్థానే వెర్ననుగారు తాత్కాలిక ప్రథమసభ్యునిగను, సి. డబ్లియు. ఇ. కాటనుగారు తాత్కాలిక రెండవసభ్యునిగాను, సి బి. కాటరిలుగారు తాత్కాలిక మూడవసభ్యునిగాను, నియమింపబడిరి.

ఏ. కే. కోంగ్ గారు స్థానిక స్వపరిపాలనాశాఖకు డిప్టీకార్యదర్శిగా నియమింపబడిరి.

మద్రాసు సర్వీసెసు కమీషనుకు సర్ నార్మను ఎడ్వర్డు మార్షుబాంక్సుగారు ఛైర్మెనుగాను, ఖాన్ బహద్దర్ మహమ్మదు బజ్లుల్లాసాహెబు, ఎం. రత్నస్వామిగార్లు, సభ్యులుగాను, నియమింపబడిరి.

మీరు అమీరుద్దీను సాహెబుగారు అనంతపురంజిల్లా సెషన్సుజడ్జిగాను, రా॥ సా॥ సి. వి. కృష్ణస్వామయ్యరుగారు తూర్పుగోదావరిజిల్లా సెషన్సు జడ్జిగాను, టి. వీరరాఘవనుగారు తూర్పుగోదావరిజిల్లా అసిస్టెంటు కలక్టరుగాను, నియమింపబడిరి.

ఆర్. కృష్ణారావుగారు బళ్ళారి సబ్ కోర్టుకు సబార్డినేటు జడ్జిగా నియమింపబడిరి.

రెవెన్యూశాఖ

వి. హెచ్. పార్వతుగారు కృష్ణాడివిజనుకు ఎక్సైజు అసిస్టెంటు కమీషనరుగాను, వి. కె. రామునిమీనను గారు ఎక్సైజు కమీషనరుకు సహాయకార్యదర్శిగాను, కృష్ణన్ సి. ఇ. మారిశటుగారు బళ్ళారి డివిజనుకు ఎక్సైజు అసిస్టెంటు కమీషనరుగాను, నియమింపబడిరి

విద్యాశాఖ

ఎం. సుందరనాథంగారు మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజి సీనియరు లెక్చరరు పదవినుండి ప్రొఫెసరుపదవికి నియమింపబడిరి

స్థానిక స్వపరిపాలనాశాఖ

టి. వి సూర్యనారాయణ పంతులుగారు పశ్చిమ గోదావరి జిల్లాబోర్డు యింజనీరుగా నియమింపబడిరి

కె. నారాయణయ్యరు గారు స్థానిక స్వపరిపాలనశాఖకు సూపర్నెంటు పదవినుండి సహాయ కార్యదర్శి పదవికి నియమింపబడిరి.

ఈ క్రిందివారు ఆయాస్థలములకు గౌరవమెడికలు ఆఫీసరులుగా నియమింపబడిరి.

వి గోపాలనుగారు గవర్నమెంటు హెడ్ క్వార్టర్సు ఆస్పత్రి నీలూరు

వి వి. నాగేశ్వరరావుగారు గవర్నమెంటు హెడ్ క్వార్టర్సు ఆస్పత్రి, మచిలీపట్నం

ఎం. శేషాచార్లుగారు గవర్నమెంటు హెడ్ క్వార్టర్సు ఆస్పత్రి, మచిలీపట్నం.

డా॥ ఎస్ ఆర్. భట్టుగారు మద్రాసు గవర్నమెంటు రాయపేట ఆస్పత్రికి గౌరవ డెంటల్ సర్జనుగా నియమింపబడిరి.

శ్రీమతి బాడి వెంకట సుబ్బమ్మగారు నెల్లూరు జిల్లాబోర్డు సభ్యురాలుగను, శ్రీమతి గ్రోసు ఆనందరావుగారు నెల్లూరు మునిసిపలు కౌన్సిలు సభ్యురాలుగాను, ప్రభుత్వమువారిచే నియమింపబడిరి.

మద్రాసు మెడికలు కాలేజిలో ఏ. అనంతనారాయణయ్యరు గారు ఎనాటమీ ఎసిస్టెంటు ప్రొఫెసరు గాను, టి. వి. మాల్యాగారు ఎనాటమీ సీనియరు డెమాన్‌స్ట్రేటరు గాను నియమింపబడిరి.

సి. ఏ. రామనాథం గారు నెల్లూరు జిల్లా మెడికలు ఆఫీసరుగా నియమింపబడిరి.

ఈ క్రింది వారు గుంటూరు జిల్లాబోర్డు సభ్యులుగా గుంటూరు తాలూకా బోర్డుచే ఎన్నుకొనబడిరి.

1. పాటిబండ్ల సీతారామయ్యచౌదరిగారు (గుంటూరు)
2. కొరుమంచి వెంకటకృష్ణయ్య చౌదరిగారు (కృష్ణపాలెం, మంగళగిరిపోష్టు.)
3. కూచిపూడి రాజయ్యచౌదరిగారు (చట్లూరు.)
4. కోగంటి కోటయ్యగారు (మంగళగిరి.)

కడపజిల్లాబోర్డుకు లక్కిరెడ్డి లక్ష్మిరెడ్డిగారు సభ్యునిగా జమ్మలమడుగు తాలూకాబోర్డుచే ఎన్నుకొనబడిరి.

విద్యాశాఖ

జనాబ్ మహమ్మదు అబ్దుల్ ఆజీజు సాహెబు గారు గుంటూరు గవర్నమెంటు ముస్లిం ట్రెయినింగు స్కూలుకు హెడ్‌మాస్టరుగాను, టి. హనుమంతరావుపంతులుగారు రాజమండ్రి గవర్నమెంటు ట్రెయినింగు కాలేజి మోడల్ స్కూలుకు హెడుమాస్టరుగాను, నియమింపబడిరి.

ఆర్ట్సుస్కూలు-మద్రాసు

పునర్నిర్మాణము-ప్రభుత్వ ప్రకటనము

ప్రభుత్వమువారిచే నియమింపబడిన యీ క్రింది సభ్యులుగల సంఘముచేసిన సిఫార్సులపై ప్రభుత్వమువారు తమ అభిప్రాయముల ప్రకటించిరి

ప్రభుత్వపు ప్రకటనము

1929 సం॥ మార్చి నెలలో ఆర్ట్సుస్కూలు పునర్నిర్మాణమునుగూర్చి విచారించుటకు సి డబ్ల్యు. ఇ. కౌటన్ గారిని అధ్యక్షులుగను, మెసర్సు, యస్. వి. రామస్వామి మొదలియార్, టి. బాలువాయుడు, కె. కె. శ్రీమతి మఅరికట్యాగర్, పరిశ్రమల డైరక్టరుగార్లు సభ్యులుగ గల యొకకమిటీని ప్రభుత్వమువారు నియమించియుండిరి. ఈ కమిటీవారు చిత్రకళాశాఖను, చేతిపనుల శాఖనుండి (క్రాఫ్టులు) విడదీయవలెనని పై కమిటీవారు సిఫార్సు చేసిరి. చిత్రకళకు ప్రత్యేకపు పాఠశాలలను పెట్టవలెననియు గూడ కోరిరి. పెయింటింగ్ తరగతిలేని ఆర్ట్సుస్కూలును పరిశ్రమలశాఖనుండి విద్యాశాఖకు వశపరుపవలయునని కోరిరి. ప్రభుత్వము దీనినంతయు ఆమోదింపజాలరు. ప్రత్యేకపాఠశాలకు తగిన ప్రోత్సాహము కలుగునని తలంచుటకు వీలులేకున్నది. ప్రభుత్వమువారు గూరము ఆలోచించినను ఆర్ట్సుపాఠశాలను విద్యాశాఖనుండి పరిశ్రమలశాఖకు బ్రాన్సుఫరు చేసియుండిరి. దరల దీనిని విద్యాశాఖాపరముచేయుటకు సరియగు కారణము కన్పింపదు. అందుచేత చిత్రకళను చేతిపనులను గూడ ఒక్కపాఠశాలలోనే నేర్పుచుండవలయునని ప్రభుత్వమువారు కోరుచున్నారు. అవధియముగూలనున ఆవసరమనితోచినపుడు చిత్రకళలకు ప్రత్యేక పాఠశాల నేర్పుగడు విషయము ఆలోచింపబడును. విచారణ సంఘమువారు చేసిన యీ క్రింది సూచనలను ప్రభుత్వమువారామోదించుచున్నారు.

1. (1) చేతిపనులశాఖ

పాఠశాలకు ప్రారంభించిన వారముదినములకు పిమ్మట విద్యార్థులను చేర్చుకొనవీలులేదు.

(2) విద్యార్థుల కనీసపు వయస్సు 10 నుండి 13 వరకు పెంపవలయును.

(3) ఇకముందు చేరువారు తెలుగు ఫారము ప్యాసయియుండవలెను. ఇది సాధ్యముకాదని తోచుచో సూపరింటెండెంటుగారి యిష్టముమీద తక్కువ విద్యార్హతకలవారినిగూడ చేర్చుకొనవచ్చును. 146

(4) విద్యార్థులు పాఠశాల సంవత్సరములో మూడుగ ప్రవేశపెట్టి వారి ఫలములను [illegible] వ్రాయవలెను.

2 చేతిపనుల శాఖమన్నక్రింద మూడు తరగతులలో 300 కన్న ఎక్కువ విద్యార్థులను చేర్చుకొనరాదు.

3 చేతిపనుల శాఖలో కళాశాలకు విద్యాక్రమమును ఏర్పరచరాదు.

4 భారతదేశపుకళల నమూనాలు నిక్షేపమును యిందు నేర్పవలెను.

5. డిజైన్ నేర్పుటకు ప్రత్యేకపు తరగతి ఏర్పాటు చేయవలయును

6. పాఠశాలకు గ్రంథాలయము యుండవలెను

7 ప్రతివిద్యార్థియొక్క అభివృద్ధిని రికార్డు చేయుచుండవలయును.

8 విక్రయమునకు తగు ప్రభుత్వము తయారుచేయబడుచున్న వస్తువులలో అధికభాగము సూపరింటెండెంటుగారు విక్రయింపవచ్చును. కొలదింటిని మాత్రము దాఖలా మందుకొనవచ్చును.

చిత్రకళల శాఖను

1. తాత్కాలికముగా రెండు తరగతులు ఉండును. ఒకటి చిత్రలేఖనమునకు, రెండవది బంకమట్టి బొమ్మలకును సంబంధించి యుండును. ఇవిగాక 15 గురు విద్యార్థులుగల అధ్వాన్స ప్రాయింగుక్లాసుకూడ యుండును. దీనియందు అనుభవముగల డ్రాయింగు ఉపాధ్యాయుడు చదువు చెప్పుచుండును.

2. ఈ శాఖ మహాశయ చేసిన ఏర్పాటు [illegible] సహించును.

3. విద్యార్థులకు పరీక్షలుండవు. కాని పాఠశాల విద్యలో పైకివచ్చినవారు ఇక్కడ నేర్పబడువిద్యను గ్రహింపగలుగుదురు. సంపూర్ణశిక్షణము 3 వత్సరములలో జరుపబడును విద్యార్థులకు విద్యార్థివేతనములు సామాన్యముగ విద్యయొనర్చు ఒకవేళ యీయబడినవారికి కూడ తి సంకేతన్న ఎక్కువకాలము నిలువడు. ఈసందర్భమున మాదిర్లు నిమిత్తము రూ 1000 వ్యయమును ప్రభుత్వమువారు మంజూరుచేయుటకు అంగీకరించిరి. ఇకను ఎక్కువసహాయముచేయుటకు ముందు ఆలోచింపబడును.

చేతిపనుల శాఖలో తప్పు తగ్గించుటకు పలువిధ కమిటీవారు భావించిరి. ఈ విషయమును విచారించి ప్రభుత్వమునకు తెలుపుటకు పరిశ్రమల డైరక్టరుగారు కోరబడిరి.

తివాచి నేతపనిశాఖను

1 ఈ శాఖను చెట్టినాయిలు ప్రతిష్ఠాపనకు మార్చవలెనను సూచనను కమిటీవారంగీకరింపలేదు. ఈ విషయమును విచారించి రిపోర్టుచేయుటకు పరిశ్రమలడైరక్టరుగారు కోరబడిరి.

వసతిగృహము

పాఠశాలకు విద్యార్థి వసతిగృహము ఏర్పాటు గూర్చి విచారించి సూచనను గావించుటకు డైరక్టరుగారు కోరబడిరి

అసిస్టెంటు సూపరింటెండెంటు

చిత్రకళాశాలయందును, చేతిపనులందును బాగుగ సారితేరిన భారతీయు నొకనిని అసిస్టెంటు సూపరింటెండెంటుగా నియమింపవలెనని కమిటీవారు చేసినసూచనను ప్రభుత్వమువారంగీకరించుచున్నారు. ఇందుకుగాను పరిశ్రమల డైరక్టరుగారు దరఖాస్తులను బడసి రాబోవుసంవత్సరమునుండియు యీపదవికి తగువారిని నియమించుటకు వలయుసూచనను గావింపవలయునని ప్రభుత్వమువారు కోరుచున్నారు.

యస్. వి. రామమూర్తి,
ప్రభుత్వకార్యదర్శి.

మదరాసు మార్కెట్ రిపోర్టు

(13-1-30)

సీమజవుళీ దినుసులు

చిన్నవి గజముల పీస్ ధరలు	రు.అ.పై

గాడీగుడ్డలు:—"తుంగిభద్రాన్ర్య" 22 × 22 (బి) రు 7-15-0 సాధారణరకము రు 7-5-0 "సింహము" 22 × 22 (బి) రు 7-11-0 సాధారణరకము రు 7-1-0 "ఇంజను" 22 + 22 (బి) రు 7-11-0 "సింహము పాము" 22 + 22 (బి) రు 7-10-0 సాధారణరకము రు 7-0-0 "ఆసిరాను" 22 + 22 (బి) రు 7-11-0

ధావళి —"తుంగిభ" 22 + 22 (బి) రు 9-0-0 సామాన్యరకము రు 7 15-0 "సింహము" 22 + 22 (బి) రు 8-7-0 సామాన్యరకము రు 7-10 0 "సింహము, పాము" 22 + 22 (బి) రు 8-7-0 సామాన్యరకము రు 7-9-0 "ఆసిరాను" 22 + 22 (బి) రు 8-6 0 సామాన్యరకము రు 7-8-0 "ఏనుగు" 22 + 22 (బి) రు 8-6-0 సామాన్యరకము రు 7-7-0

మల్లు —1708 (పెట్) రు 12-0-0 1508 రు 11-8 0 1408 రు 10 10-0 నెం 4 రు 6-7 0 నెం 5 రు 7-8-0 78078 రు 7-9-0 ... 78 రు 7-10-0

నూలు

40 కౌంటుల (పీసు 5 పౌ కట్టలు)—మార్కు రు 8-6-6 ... (...) ... రు 8-12-0 ... రు 6 ...-0 ... రు 8-5-6 ... రు 6 0 0 ... (ఎఱ్ఱ) రు 7-6-0 ... రు 8-6-0

40 ... (...) ... రు 10-7-0, ... రు

60 సీసు (5 పౌనుకట్టలు)— ... రు 14-4-0

... (ఎఱ్ఱ) " ... " ... రు 14-8-0

... రు 8 4 9 ... రు 7-11-0

...	రు 8 0 0
...	రు 7-12 0
...	రు 8 0-0
... "..."	రు 9-12-0
...	రు 9-18-0
... (...)	రు 246-0-0
... (...)	రు 242-0-0
...	రు 829-0-0
...	రు 830-0-0

... —

... ("...") రు 11-2-0

... " ... " రు ... " ... "రు 9 8 0

... ధర —

... "..." రు 24-1-0, డిసెంబరు రు 24-2-0 జనవరి రు 24-2-0 ఫిబ్రవరి 24-4 0

... నూనె

... 38

...

(...) రు 100

కమును చేసినతోలు రతి 1-8 ధరలు

ఆవుతోలు(8 టు 9) "..."	రు 0-14 6 టు 0-15 0
,, (...) ,,	రు 1-1 0 టు 1-1-6
,, (7-9) ...	రు 0-15 0 టు 1-0 6
,, (...)	రు 1-1 3 టు 1-1 9
,, 6½ టు 6¾ ...	రు 0-15-6 టు 1-0 6
,, (6¾టు7¼)...	రు 0 15 8 టు 1-0-6
,, (7 టు 7½) ...	రు 0-15-8 టు 0 15 6
...తోలు	రు 0-9 6 టు 0-10-8
...తోలు	రు 1-1 8 టు 1-1-9
...తోలు	రు 1 9 6 టు 1-11-6
...తోలు (కమును చేసినవి) "..."	రు 2-6-0 టు 2-8 6
,, ,, "..."	రు 2 4-0 టు 2-6-0
...తోలు ,, "..."	రు 2-11-0 టు 2-12-0
,, ,, "..."	రు 2-5-0 టు 2-6-0
,, ,, "..."	రు 2 0-0 టు 2-4-0

వెండి బంగారముల ధరలు

... 1 ... (...)	రు 18-6-6
బంగారము (...) తులం 1 ...	రు 21-10-0
,, (...) ,,	రు 21-7-0
వెండి ... 100 తులములు	రు 62-4 0



Printed and published by K. Nageswara Rao, Editor, Andhrapatrika Power Press, 6 & 7, Thambu Chetty Street Madras